18-10Pg1exHMNWJQEBPRCKLT.qxd:18-10Pg1exHMNWJQEBPRCKLT.qxd 18/10/24 11:45 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 260 పేజీలు: 08+4 వెల: 6.50



2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్ 2లో



## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ

### ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ

**చండీఘర్, అక్టోబరు 17:** హర్యానాలో నూతన సర్కారు ఏర్పాటయింది. గురువారం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనచేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకెళ్తుందని ఆయన చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో >>2



## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!

### సిఫార్సు చేసిన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సిజెగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ డివైచంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సిజెగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత సిజెఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలనకోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. సంప్రదాయం ప్రకారం సిజెఐ తన తర్వాత ఆ పద >>2

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

### పెట్టుబడులతో రావాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం చంద్రబాబు ఆహ్వానం

### దేశంలోనే అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం

### హర్యానా సిఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి



గురువారం హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్వర్గధామం అని,భవిష్యత్తు భారీపరిశ్రమల హబ్‌గా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోందని, ఇండస్ట్రీస్‌పెట్టడానికి ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తోందన్నారు.పెట్టుబడులకు ముందుకు రావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపును ఇచ్చారు. హరియాణా సిఎం నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ ఆయన స్వాగతించారు. ఎపి ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక అనుకూల రాష్ట్రమని చెప్పారు. కొత్త పాలసీ ఫ్రేమ్ వర్క్‌ను పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం అన్నారు.దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధికి ఎపి ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది.దేశంలో, ఎపిలో .పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి, వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిదన్నారు. ఎపిలో నూతన పెట్టుబడులు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకారం టాపప్ మెకానిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది.

తాము పాలసీ ప్రకటించిన వెంటనే కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వాణిజ్య ఉత్పత్తిలోకి వచ్చే తేదీని ప్రకటించిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో ఖాతా ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు చెల్లించే విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నామన్నారు.దీనివల్ల పారిశ్రామికవేత్తలకు జాప్యం లేకుండా ప్రోత్సాహకాలు అందుతాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలకంగా >>2



## ముందుకు వచ్చి ముంచెత్తిన సముద్రం

### 15 అడుగుల మేర ఎగసిపడిన రాకాసి అలలు

### రాయలసీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు

### తీరప్రాంత ఇళ్లలో చేరిన సముద్రపునీరు

**న్యూస్‌నెట్‌వర్క్ / అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూడు రోజుల పాటు తీవ్రప్రభావం చూపి ఎట్టకేలకు గురువారం తీరందాటింది. చెన్నయ్ - నెల్లూరు మధ్య తడ సమీపంలో సుమారు 22 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తుఫాను తీరం దాటింది. దీని ప్రభావం వల్ల రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో జనజీవనం స్థంభించింది. అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేని వాన తీర ప్రాంతాలను ముంచెత్తింది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. నెల్లూరు నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు ఉన్న తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగసిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో సుమారు కిలోమీటరు దూరం వరకు సముద్రం ముందుకు వచ్చింది. దీనితో సునామీ వచ్చిందన్న రీతిలో ప్రజలు భయాం >>2

# తీరం దాటిన తుఫాను


### రాయలసీమ, దక్షిణ కోస్తాలో ఇంకా భారీ వర్షాలకు అవకాశం

### జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు గురువారం ఉదయమే సమీక్షా సమావేశం జరిగింది. ప్రస్తుత వర్షం పరిస్దితిని సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల కలెక్టర్లు. అధికారులు వివరించారు. ఉమ్మడి నెల్లూరు,చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లా అధికారులు తెలిపారు.సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగులు పరిసితిపై అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, వీటి నిర్వహణ చర్యలను సిఎం చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు వివరించారు.ఈ రోజు కుడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరికలతో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు సూచనలు జారీ చేసారు.బంగాళా ఖాతంలో ఎర్పడిన తుఫాను ఈ రోజు నెల్లూరు జిల్లాలోని తడ వద్ద 22 కిలో మీటర్ల వేగంతో తీరం దాటింది. ఇది అల్పపీడనంగా మారి బలహీనపడుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది.ఈ అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. కృష్ణ పట్టణం, మచిలీపట్టణం ఓడరేవుల్లో ఒకటో నెంబరు హెచ్చరికలు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారీ వర్షాల ప్రభావం ఉన్న జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటనష్టం, ఆస్తినష్టం నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలన్నారు. భారీ వర్షాల వలన ఇబ్బందులు పడే బాధితులకు అన్ని సహాయక చర్యలు అందించాలన్నారు. రేషన్, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు,పాలపోడి ఇతరత్రా అందించాలన్నారు. విద్యుత్తు సరఫరా విషయంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో పక్క వాయిగుండం ఈ రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు తీరం దాటిందని విపత్తుల నిర్వహణ శాఖ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.చెన్నయికి దగ్గరగా పుదుచ్చేరి -నెల్లూరు మధ్య తీరం దాటిందన్నారు.ఇది క్రమంగా బలహీనపడునున్నదన్నారు. రాబోయే 12గంటల్లో రాయలసీమ,దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు పడతాయని వివరించారు.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు 2లో



## హమాస్ చీఫ్ యాహ్యాసిన్వర్ హతం!

### ధ్రువీకరిస్తున్న ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**జెరూసలెం, అక్టోబరు 17:** ఇజ్రాయెల్‌లో గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ దాడుల రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్‌ను అంతం చేసామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సిన్వర్ తమకు మోస్ట్‌వాంటెడ్ శత్రువు అని ప్రకటించిన ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిగిన దాడుల్లోనే యాహ్యాసిన్వర్ అంతమయ్యాడని ప్రకటించింది. ఈ దశలో ఉగ్రవాదుల ధృవీకరణ చేయడం కష్టమని కూడా ఇజ్రాయెల్ ఆర్మీవెల్లడించింది. ముగ్గురు హమాస్ ఉగ్రవాదులు చనిపోయిన భవనంలో >>2

## 7 జాతీయ రహదారుల పనులకు కేంద్రం అనుమతి

### ముద్దనూరు-బి.కొత్తపల్లి, పెందుర్తి-ఎస్.కోట, కొండమోడు- పేరేచర్ల, సంగమేశ్వర - నల్లకాలువ, వెలిగొండ-నంద్యాల, వేంపల్లి-చాగలమర్రి, ముద్దనూరు - హిందూపురం సెక్షన్‌లో విస్తరణ పనులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక జాతీయరహదారుల ఏర్పాటుకు కేంద్రం అనుమతి తెలిపింది. భారతమాల పరియోజన మొదటి దశ కింద రాష్ట్రానికి మంజూరైన 7 జాతీయ రహదారుల నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి కేంద్ర రహదారులు రవాణాశాఖ అనుమతినిచ్చింది, ఎన్‌హెచ్ 716 జిలో ముద్దనూరు నుంచి బి.కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కిలోమీటర్ల మార్గాన్ని రూ.1019.97 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 516 బిలో పెందుర్తి నుంచి ఎస్.కోట మార్గంలో ఉన్న 40.5 కిలోమీటర్ల రోడ్డును రూ.956.21 కోట్లతో 2,4 వరుసలుగా విస్తరిస్తారు. ఈ ఏడు ప్రాజెక్టుల్లో తొలి రెండు ప్రాజెక్టులకు ఇదివరకే టెండర్లు పిలవగా ఇద్దరు ఎల్-1గా నిలిచారు. దాంతో ఆ రెండు సంస్థలు కోట్ చేసిన మొత్తానికే తాజా ధరలను నిర్ణయించి అంచనాలను సవరించారు. కొండమోడు పేరేచెర్ల రహదారివిస్తరణలో భాగంగా దానికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాజెక్టులు గత ఏడాది మంజూరైనప్పటికీ వాటి టెండరింగ్ ప్రక్రియను ఇదివరకు స్తంభింపజేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఏకకాలంలో అన్నింటినీ ప్రారంభించడానికి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు రాష్ట్ర రహదారులు భవనాలశాఖ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. మొత్తం 384 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారుల నిర్మాణానికి తొలుత రూ.6646 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినప్పటికీ ప్రస్తుతం ఆ వ్యయాన్ని రూ. 6280 కోట్లకు తగ్గించింది.

ఈ ప్రాజెక్టుల్లో కొండమోడు - పేరేచర్ల సెక్షన్ విస్తరణ కూడా ఉంది. జాతీయ రహదారి నం.167 ఏజీలో 49.917 కిలోమీటర్ల మార్గాన్ని రూ.881.61కోట్లతో నాలుగు వరుసలుగా >>2





గురువారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ అభిదమ్మ దివసన్‌లో బుద్ధవిగ్రహంవద్ద ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

# యాహ్యాసిన్వర్ హతం!

>> మరింత ఎక్కువ మంది ఉన్నారని చెప్పలేమన్నారు. అయితే హమాస్‌నుంచి కూడా ఇజ్రాయెల్‌ప్రకటనపై తక్షణ స్పందన ఏదీ రాలేదు. పాలస్తీనా వాసులుకూడా హమాస్‌నుంచి వార్త వచ్చేంతవరకూ ఈ ఇజ్రాయెల్ పుకార్లను నమ్మలేమని చెపుతోంది. దక్షిణ గాజాస్ట్రిప్‌లోని రఫా నగరంలో జరిగిన క్షేత్రస్థాయి దాడుల్లో యాహ్యాసిన్వర్ హతమయ్యాడని ఇజ్రాయెల్ చెపుతోంది. ఇందుకు సంబంధించి డిఎన్‌ఎ పరీక్షలుకూడా చేసామని, సిన్వర్ డిఎన్‌ఎను ఆతడు ఇజ్రాయెల్ జైలులో ఉన్నప్పుడే సేకరించినట్లు నెతన్యాహు సర్కారుప్రకటించింది. ఇజ్రాయెల్ వాంటెడ్ జాబితాలో మొట్టమొదటి శతృవుపేరుగా యాహ్యాసిన్వర్‌పేరు ఉంది. ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గ్యాలంట్ సోషల్‌మీడియాలో కూడా ఇందుకు సంబంధించి ఆసక్తికర కోట్‌చేసారు. మీరు మీ శత్రువుల వేటలో ఉంటారు. మీ శత్రువులు మీరు విసిరిన కత్తితో మీముందు పడి ఉంటారు అని పోస్టుచేసారు. శత్రువులు ఎంతోకాలం నక్కి ఉండలేరని, వారిని నిర్మూలించేందుకు నీవు తప్పక కృషిచేస్తావు అని కొటేషన్‌లో ఉంది. ఈపోస్టుతోపాటు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, హమాస్ మిలిటరీ చీఫ్ మహెమద్ డెయిఫ్‌లతోపాటు ఒక ఖాళీ చిత్రాన్ని పోస్టుచేసారు. ఈ ముగ్గురినీ కూడా ఎరుపురంగు వలయంతో రక్షణమంత్రి పోస్టుచేసారు. ఈ ఆపరేషన్ జరిగినప్రాంతంలో ఇజ్రాయిల్ బందీలకు సంబంధించిన ఆనవాళ్లులేవు. కాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 40వేలకుపైగా పాలస్తీని యన్లుమరణించారు. అక్టోబరు ఏడునాటి దాడుల సూత్రధారి యాహ్యా సిన్వర్ అని తేలింది. దాడికి రెండేళ్లముందునుంచే ప్లాన్‌చేస్తున్నట్లు తేలింది. ఇజ్రాయెల్ హిట్ లిస్ట్‌లో సిన్వర్‌పేరు మొదటిదిగా వెల్లడించింది. ఇస్మాయిల్ హనియే హత్యా నంతరం ఆ స్థానంలోకి వచ్చిన సిన్వార్ నెలరోజు లకే హతమయినట్లు తెలుస్తోంది. గాజాలోని భూగర్భ సొరంగాల్లోనే తనభార్య పిల్లలతో ఎక్కువ ఉంటాడు. ఆతడికోసం బాడీగార్డులు ఉంటారు. ఇజ్రాయెల్ జైలులో సుమారు 22 ఏళ్లు గడిపిన సిన్వర్ 2011లో ఇజ్రాయెల్ సైనికులను కిడ్నాప్‌చేసిన సమయంలో హమాస్ ఇజ్రాయెల్ మార్పిడి ఒప్పందంలో గాజాలోకి వెళ్లాడు. గాజా యుద్ధం తీవ్రతరం కావడంతో సిన్వార్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాడటంమానేసాడు. కేవలం కొరియర్లద్వారానే సమాచారం తీసుకుంటున్నాడు. ఒకదశలో స్థావరాలు మార్చేందుకు బుర్ఖాలు ధరించి ఆడవేషధారణలో కూడా వస్తున్నట్లు ఇజ్రాయెల్ గుర్తించింది.

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

>> మారుతుంది అని అభిప్రాయపడ్డారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకాకం టాపప్ మెకా నిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది. పెట్టుబడులు పెట్టేందుకు నేను పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతున్నా.

ఎపిలో వ్యాపార అనుకూల ప్రభుత్వం, ప్రతిభా వంతులైన యువత, ఉత్తమ మౌలిక సదుపాయాలు పెట్టుబడులకు అనుకూలం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో చర్చించి కొత్త పాలసీలు తెచ్చింది. కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదంచేస్తాయి. రాష్ట్రంలో మీ వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని నేను వ్యక్తిగతంగా మీకు హామీ ఇస్తున్నాను. భారత దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి కూడా ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదు . రాష్ట్రంలో పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది. రాష్ట్ర సామర్థ్యం పెరుగుతుంది. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులు అమిత్‌షా,జెపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులతో ఒకే వరుసలో కూర్చున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయంశాలపై సిఎం చంద్రబాబుతో మాట్లాడినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో మీ పెట్టుబడుల కోసం మేం ఎదురుచూస్తున్నామంటూ ఇందుకు సంబంధించిన అంశాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగాను వివరించారు. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వచ్చిన చంద్రబాబుకు చండీగడ్ ఎయిర్‌పోర్టులోనే ప్రభుత్వం పక్షాన ఘన స్వాగతం లభించింది.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** డిఒపిటి ఆదేశాల మేరకు నలుగురు ఐఎఎస్ అధికారులు ఎపిలో రిపోర్టు చేశారు. సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ కలిశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి ఈ నలుగురు అధికారులూ రిలీవ్ అయ్యారు. ఇప్పుడు డిఒపిటి ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడంతో వీరు ఎపికి వచ్చి రిపోర్టు చేశారు.

వీరు ఎపిలో పోస్టింగ్‌ను తప్పించుకోవడానికి క్యాట్, న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోవడంతో ఇక్కడ సర్వీసుల్లో చేరారు.

# రాష్ట్రాల నడుమ వ్యాపార పరిధులు విస్తరించాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రాష్ట్రాల నడుమ వ్యాపార పరధులు విస్తరించడం వలన అత్యంత సులభతరంగా అభ్యున్నతిని సాధించవచ్చునని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన చండీగడ్‌లో జరిగిన ఎన్డీఏ ముఖ్యమంత్రుల కౌన్సిల్ సమావేశంలో ఆయన కీలకంగా మాట్లాడారు. రాష్ట్రాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళితే మంచి ప్రయోజనకర ఫలితాలు సాధించవచ్చునన్నారు.తమ రాష్ట్రం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎర్ర తివాచి పరిచి ఆహ్వానిస్తుందన్నారు. మాది పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం కొత్త పాలసీ ఫ్రేమ్ వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తిని కల్పించడం కోసం పారిశ్రామిక దిగ్గజాలతో తమ పాలసీ రూపొందించామని తెలిపారు. నూతన ఆలోచన విధానంతో ఇంటికో పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచనన్నారు. పూర్తి పారదర్శకత్తో తమ పాలసీలు ఉంటాయన్నారు.

మహారాష్ట్ర, . గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, . ఒడిశా. మణిపూర్, ఛతీస్‌గడ్ సీఎంలు, కేంద్రమంత్రులు జెపీ నడ్డా, అమిత్‌షా., రాజనాథ్‌సింగ్.ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేవంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధాని కీలకోపన్యాసం చేసారు.

# 2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నిఖిత పోర్వాల్ ఈ యేడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో నిఖిత విజయం సాధించారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేత నిఖిత పోర్వాల్‌కు కిరీటాన్ని అలంకరించారు. నిఖిత మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇక తాజాగా జరిగిన ఈవెంట్‌లో రేఖా పాండే, ఆయుశీ దోలకియా మొదటి, రెండవ రన్నరప్‌లుగా నిలిచారు. ఈ 60వ ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాలభామలు పోటీ పడ్డారు. తుదిపోరులో అదరగొట్టిన నిఖిత కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన నిఖిత పోర్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను. నా తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నేను సాధించాల్సింది ఇంకా చాలా ఉంది అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.



గురువారం పవన్ కల్యాణ్‌కు హర్యానా ప్రభుత్వం తరపున జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

# హర్యానా సిఎం ప్రమాణానికి డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హర్యానా ప్రభుత్వం అందజేసిన వేలాది సంవత్సరాల పురాతనమైన సింధు నాగరికతకు సంబంధించి ఆకృకుతుల, ఉమామహేశ్వర విగ్రహం, ఇతర ప్రాచీన జ్ఞాపికలను వారి సత్కారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వీకరించడం జరిగింది. పవన్ ఈ జ్ఞాపికలను స్వీకరిస్తూ హరియాణా ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలన్నారు.

**ఎంజీఆర్ నాకెప్పుడూ స్ఫూర్తి: పవన్ కల్యాణ్..** అన్నాడీఎంకే పార్టీకి ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఎంజీ రామచంద్రన్ ఈ పార్టీని స్థాపించి తమిళనాడులోని తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు.

## జస్టిస్ సంజీవ్ ఖన్నా!

>> విని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ పదవీకాలం ఈ యేడాది నవంబర్ 11తో ముగియనుంది.

ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సిజెఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

## నాయబ్‌సింగ్ సైనీ

>> ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. బిజెపి అనూహ్య గెలుపును నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి బిజెపి నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సిఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్‌సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన బిజెపి శాసనసభా పక్ష భేటీలో ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్‌విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

## కేంద్రం అనుమతి

>> విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 167కెలో సంగమేశ్వరం- నల్లకాలువ, వెలిగొండ - నంద్యాల మధ్య 62.571 కోట్ల మార్గాన్ని రూ.601 కోట్ల వ్యయంతో రెండు వరుసలుగా విస్తరిస్తారు. కొత్తగా జాతీయ రహదారిగా ప్రకటించిన ఎన్‌హెచ్ 167కెలో నంద్యాల-కర్నూలు/కడప బోర్డర్ సెక్షన్‌ను 62 కిలో మీటర్ల మేర ఆధునికీకరిస్తారు. ఇందుకోసం రూ.691 కోట్లు వెచ్చిస్తారు. ఎన్‌హెచ్ 440లో వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఉన్న 78.95 కిలోమీటర్ల రహదారిని రూ. 1321 కోట్లతో రెండు, నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 716 జి లోని ముద్దనూరు-హిందూపురం సెక్షన్‌లో 33.58 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 808 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 879328
2nd Prize Rs.7000/- 60043
3rd Prize Rs.3500/-
02683 02885 07484 15739 36364
48692 64023 68443 76131 77637
4th Prize Rs.200/-
1208 4182 4854 5898 6512
6776 7004 8356 8706 9778
5th Prize Rs.100/-
0493 0631 2194 3393 4563
6449 7590 7728 8323 9042
6th Prize Rs.50/-
0139 1284 3332 4941 6213 8051
0171 1398 3430 4954 6327 8264
0229 1458 3556 5070 6587 8297
0253 1561 3765 5181 6620 8548
0261 1735 3879 5191 6690 8659
0309 1750 3950 5197 6693 8680
0445 1872 3987 5354 6722 8728
0455 2002 4071 5414 6745 8957
0471 2160 4131 5476 6839 9267
0627 2409 4260 5482 6931 9289
0756 2677 4472 5584 7031 9553
0870 2756 4697 5955 7237 9589
0964 3008 4728 5984 7255 9640
1025 3035 4736 6046 7351 9659
1033 3089 4845 6107 7490 9973
1090 3154 4864 6134 7805
1111 3329 4897 6147 8033

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389242
2nd Prize Rs.7000/- 21343
3rd Prize Rs.3500/-
26395 27458 42656 47393 48863
56322 77935 81762 84877 89224
4th Prize Rs.200/-
0668 0973 1583 2806 3215
4483 6932 7837 8398 8848
5th Prize Rs.100/-
1398 1423 4120 5045 5966
6467 7599 8249 8251 9604
6th Prize Rs.50/-
0073 2117 3596 4961 6266 8244
0665 2127 3606 5021 6431 8270
0666 2176 3746 5069 6459 8326
0697 2252 3827 5106 6577 8641
0835 2278 3929 5150 6610 8751
0992 2575 3940 5154 6717 8902
1195 2674 3983 5213 6806 8965
1439 2762 4026 5285 6842 9056
1497 2823 4109 5544 6939 9259
1568 2906 4178 5728 7153 9569
1598 2907 4350 5729 7261 9586
1715 3268 4383 5813 7373 9659
1716 3319 4389 5904 7509 9808
1833 3372 4416 6016 7605 9896
1905 3491 4612 6103 7638 9942
1959 3560 4891 6251 7753
1992 3585 4901 6265 7909

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 447423
2nd Prize Rs.7000/- 94776
3rd Prize Rs.3500/-
10632 18305 28046 30125 33636
38389 47368 63215 78261 87234
4th Prize Rs.200/-
0041 0074 0531 1197 2024
2197 7326 7381 9109 9399
5th Prize Rs.100/-
0077 2149 2455 3622 4528
5424 7355 7953 8767 9644
6th Prize Rs.50/-
0474 2006 3856 5473 7106 8545
0520 2085 3861 5602 7270 8614
0621 2257 3879 5672 7271 8837
0717 2354 4248 5919 7313 8844
0876 2421 4288 6049 7382 8858
0929 2751 4418 6101 7480 8904
0998 2844 4587 6116 7527 9257
1248 2848 4617 6261 7624 9496
1433 2933 4623 6326 7741 9558
1501 3021 4733 6489 7783 9630
1563 3169 4804 6653 8232 9649
1580 3276 4838 6661 8391 9651
1772 3339 4877 6772 8439 9713
1824 3480 4928 6795 8496 9822
1845 3539 4990 6854 8519 9950
1859 3708 5279 7005 8528
1995 3718 5468 7066 8541

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 509061
2nd Prize Rs.7000/- 37829
3rd Prize Rs.3500/-
29467 32732 35750 50505 52607
54376 67379 74528 84748 95709
4th Prize Rs.200/-
0737 2124 2449 2996 3309
4348 5305 7091 8082 8399
5th Prize Rs.100/-
1273 4058 4872 5282 5559
7127 7369 7647 8501 9236
6th Prize Rs.50/-
0133 2901 4882 6366 7645 8867
0250 3088 4951 6501 7751 8949
0356 3141 4964 6667 7762 9012
0507 3283 4969 6919 7764 9074
0649 3336 5145 6955 7980 9234
0738 3345 5319 6995 8042 9252
0775 3448 5377 7005 8064 9343
1163 3497 5509 7056 8086 9469
1530 3504 5549 7071 8111 9547
1714 3701 5575 7293 8162 9718
1852 4186 5840 7373 8167 9861
1874 4243 5988 7408 8241 9883
2053 4602 6020 7452 8283 9905
2110 4636 6022 7460 8306 9908
2248 4697 6066 7491 8466 9992
2501 4725 6076 7533 8599
2876 4726 6190 7640 8781

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 865376
2nd Prize Rs.7000/- 36299
3rd Prize Rs.3500/-
00379 09294 09684 24563 56744
66994 70091 76331 86398 93080
4th Prize Rs.200/-
0296 0442 0470 0856 1536
4182 5635 6735 7119 9220
5th Prize Rs.100/-
2496 3231 6271 6423 8021
8326 8332 8953 9269 9473
6th Prize Rs.50/-
0082 1375 2760 5154 6356 8041
0090 1494 2798 5183 6506 8080
0258 1666 2902 5257 6703 8094
0354 1692 3025 5286 6711 8372
0381 1738 3047 5379 7068 8433
0384 1933 3306 5457 7310 8740
0420 2048 3359 5517 7430 8773
0530 2074 3545 5524 7435 9157
0543 2222 3737 5648 7515 9225
0621 2309 4361 5712 7666 9292
0660 2502 4452 5781 7730 9428
0736 2539 4467 5860 7750 9494
0829 2558 4635 5899 7754 9716
0894 2614 4646 5976 7861 9936
0951 2641 4888 6128 7951 9974
0976 2671 5008 6234 7986
1328 2700 5088 6324 8038

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 639537
2nd Prize Rs.7000/- 91855
3rd Prize Rs.3500/-
02969 35313 47256 57563 61480
69468 79806 80502 87701 93438
4th Prize Rs.200/-
2104 2192 2832 3274 3817
5474 5911 6110 7353 7396
5th Prize Rs.100/-
1246 2068 2216 2934 3122
3260 5689 6589 6802 6899
6th Prize Rs.50/-
0032 1588 3521 4788 5996 8235
0206 1784 3717 4818 6071 8603
0303 1956 3893 4861 6116 8631
0323 1962 3923 4863 6133 8648
0344 1982 3932 4959 6204 8744
0348 2064 4038 5009 6351 9077
0411 2318 4049 5217 6490 9102
0579 2784 4133 5270 6557 9179
0890 2883 4243 5351 6849 9354
0917 2895 4276 5369 6975 9535
1019 2915 4285 5489 7114 9571
1066 3190 4467 5508 7115 9729
1106 3202 4476 5767 7188 9857
1394 3276 4637 5768 7299 9930
1411 3413 4660 5869 7371 9979
1436 3455 4742 5930 7932
1457 3463 4770 5960 8023

## THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 126648
2nd Prize Rs.7000/- 83488
3rd Prize Rs.3500/-
08953 14367 19325 37576 43966
52383 78133 83915 94465 96433
4th Prize Rs.200/-
0772 1436 1611 2262 2802
5098 5158 6393 9597 9654
5th Prize Rs.100/-
1133 1634 1721 2367 4080
5275 5991 7703 8198 9565
6th Prize Rs.50/-
0109 1412 2729 4672 6958 8941
0231 1418 2876 4989 7083 8951
0307 1567 3089 5293 7242 8952
0390 1692 3092 5299 7496 9078
0500 1903 3125 5489 7724 9100
0533 1939 3227 5496 7759 9151
0605 1982 3509 5522 8005 9284
0622 2019 3628 5716 8023 9340
0720 2037 3738 5843 8329 9442
0783 2144 3951 5851 8356 9465
0961 2304 4038 5933 8446 9529
1031 2405 4106 6153 8599 9608
1066 2450 4107 6200 8617 9714
1138 2598 4204 6243 8637 9721
1202 2638 4403 6263 8652 9914
1287 2668 4655 6309 8729
1380 2692 4661 6550 8841

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 926305
2nd Prize Rs.7000/- 13913
3rd Prize Rs.3500/-
07862 09288 09949 12086 34916
50477 77220 81291 87812 99060
4th Prize Rs.200/-
1612 1978 2310 3077 3583
4934 6095 7404 7565 9823
5th Prize Rs.100/-
0119 0243 1425 2593 2854
4634 5081 5538 9785 9848
6th Prize Rs.50/-
0173 2158 3846 5142 6531 7995
0816 2206 3864 5188 6679 8019
0940 2214 4068 5259 6692 8073
1026 2416 4108 5362 6733 8187
1162 2430 4258 5388 6952 8688
1264 2498 4333 5393 6972 8725
1294 2953 4388 5397 6983 8945
1389 3039 4594 5711 7008 9038
1441 3065 4638 5751 7009 9040
1460 3233 4676 5852 7177 9043
1464 3249 4779 5946 7351 9054
1670 3398 4843 5987 7366 9382
1713 3420 4868 6091 7604 9400
1731 3510 4979 6203 7648 9587
1818 3577 5012 6216 7735 9948
1873 3596 5020 6237 7789
1980 3770 5075 6276 7991

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 173243
2nd Prize Rs.7000/- 95534
3rd Prize Rs.3500/-
16999 27191 27749 38343 49326
51130 62335 73681 84815 95293
4th Prize Rs.200/-
0477 0551 2613 3811 5357
7137 8195 8592 8995 9276
5th Prize Rs.100/-
0904 3781 4961 5147 6624
6721 6907 7171 8374 9349
6th Prize Rs.50/-
0145 1824 3942 6297 7232 8368
0318 1893 4465 6352 7268 8388
0474 2029 4550 6449 7270 8425
0487 2053 4570 6519 7290 9013
0594 2113 4684 6582 7541 9027
0763 2578 4765 6597 7640 9145
0771 2593 5317 6629 7695 9236
0826 2625 5358 6645 7703 9328
0970 2682 5497 6656 7779 9336
1135 2792 5613 6659 7820 9508
1233 3006 5761 6700 7971 9510
1280 3051 5792 6719 8102 9545
1305 3335 5873 6722 8114 9612
1411 3461 5977 6891 8146 9775
1417 3470 6020 6926 8147 9796
1714 3474 6030 6971 8238
1764 3616 6274 7200 8311

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 375259
2nd Prize Rs.7000/- 62037
3rd Prize Rs.3500/-
05520 13630 14679 19072 22254
28137 49160 55576 62913 82858
4th Prize Rs.200/-
0140 0259 1879 2328 6176
6473 7646 8084 8435 9163
5th Prize Rs.100/-
0387 1171 1851 1988 2234
3163 3667 6985 8442 8633
6th Prize Rs.50/-
0009 1805 3660 5436 7290 8400
0266 2026 3709 5450 7291 8595
0269 2079 3801 5492 7308 8684
0347 2212 3842 5496 7405 8754
0533 2232 3873 5523 7420 8783
0630 2392 4091 5738 7440 8886
1033 2433 4146 5858 7461 8987
1143 2580 4186 6043 7547 9052
1268 2793 4455 6057 7645 9274
1286 2834 4502 6196 7647 9450
1292 2837 4612 6249 7681 9642
1305 3002 4711 6349 7726 9806
1375 3371 4840 6534 8051 9907
1391 3401 4890 6566 8178 9938
1564 3434 4994 6588 8182 9960
1706 3529 5195 7192 8330
1802 3534 5433 7211 8347

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 768422
2nd Prize Rs.7000/- 00514
3rd Prize Rs.3500/-
17216 33048 37647 41738 43403
47318 48384 80290 90118 99102
4th Prize Rs.200/-
0488 1001 2401 3458 3965
4412 5564 8674 8714 9083
5th Prize Rs.100/-
0754 0763 1223 1589 1790
3550 3831 8429 8787 9116
6th Prize Rs.50/-
0159 1503 3062 4714 6613 8557
0273 1653 3263 4746 6718 8733
0325 1743 3358 4773 6918 8740
0328 1815 3360 5105 6999 8772
0573 1974 3608 5303 7075 9023
0688 1990 3819 5456 7282 9163
0690 2029 3828 5570 7417 9246
0870 2116 3938 5742 7446 9350
0929 2183 4035 5772 7489 9389
0974 2247 4060 5779 7700 9414
0975 2370 4107 5812 7740 9434
1073 2469 4268 5954 8265 9763
1100 2634 4313 5995 8283 9951
1105 2683 4411 6265 8405 9988
1201 2685 4449 6350 8414 9992
1347 2736 4551 6458 8471
1478 2992 4632 6548 8551

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 859321
2nd Prize Rs.7000/- 83785
3rd Prize Rs.3500/-
15122 15771 26396 37542 48600
48904 59745 61506 72241 72886
4th Prize Rs.200/-
2127 2463 3975 5484 6688
7484 7815 8339 8790 9001
5th Prize Rs.100/-
0830 1580 2059 3750 3775
3985 4664 6277 6285 6449
6th Prize Rs.50/-
0034 1881 3520 5107 7108 8400
0203 2103 3782 5123 7145 8405
0355 2193 3784 5379 7168 8679
0450 2325 3871 5477 7194 8873
0576 2397 3877 5597 7255 9071
0730 2441 3885 5707 7329 9156
0774 2481 3896 5750 7753 9176
0805 2593 3952 5917 7809 9178
0883 2707 4212 5970 7908 9444
0948 2905 4242 6040 8011 9535
1053 2907 4392 6094 8092 9578
1177 2968 4582 6119 8168 9611
1248 3072 4612 6139 8172 9703
1475 3100 4677 6169 8248 9786
1637 3309 4763 6264 8312 9875
1668 3387 4962 6350 8322
1820 3466 4995 7044 8369

# వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

## డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్లకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వేటగాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడు వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ డి.సిఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముంచెత్తిన సముద్రం

>> దోళనలకు గురయ్యారు. ఉప్పాడ, సూరాడపేట, మాయాపట్నం, జగ్గరాజుపేట, కోనపలపపేట గ్రామాల్లోకి సముద్రం ముంచుకుని వచ్చింది. వందలాది ఇళ్లలో సముద్రం నీరు చేరడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

అర్థరాత్రి నుంచి తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో సముద్రం కిలోమీటరు నుంచి అరకిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మలికిపురం, కేశవదాసుపాలెం, చింతలమమోరి, కేసనపల్లి, తూర్పుప్రాంతం, గొల్లపాలెం. పడమటిపాలెం ప్రాంతాల్లో సముద్రపునీరు మోకాలి లోతు ప్రవహించింది. పౌర్ణమి నాడు సహజంగానే సముద్రం కొంతముందుకువస్తుంది. అయితే దీనికి అల్పపీడనం తోడుకావడంతో సముద్రం మరింత అల్లకల్లోలంగా మారింది.

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో అల్పపీడన ప్రభావం ఎక్కువగా కనిపించింది. వెలిగండ్ల, చంద్రశేఖరపురం మండలాల్లో వేలాది ఎకరాల పంట దెబ్బతినింది. సముద్రపునీరు పంటపొలాల్లోకి దూసుకురావడంతో ఇసుక మేటలు వేశాయి. కడప జిల్లాలో కుందూనది గతంలో ఎన్నడూ లేనంతగా ఉధృతంగా ప్రవహించింది. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అనేక ప్రాంతాల్లోల ఇళ్లు శిధిలమయ్యాయి. కొన్ని చోట్ల మిద్దెలు కూలి ప్రజలు నిరాశ్రయులయ్యారు. కడప జిల్లాలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. తిరుపతి జిల్లా నాయుడుపేటలో వరినారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెన్నానదికి భారీగా వర్షం నీరు చేరడంతో పొంగి ప్రవహించింది. సిద్దవటం వద్ద పెన్నానదది ఉధృతంగా ప్రవహిస్తోంది. కావలి డివిజన్‌లో భారీవర్షాలు నమోదు అయ్యాయి. జలదంకిలో ఏకంగా 38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లాలోని ఆత్మకూరు. నెల్లూరు పట్టణంలో భారీ వర్షాలు కురిసాయి. ప్రకాశం జిల్లాలో బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం ఎడతెరిపిలేకుండా గురువారం మధ్యాహ్నం వరకు కురిసింది. కుండపోత వర్షంతో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల్లో కుండపోతగా వర్షం కురిసింది. స్థానికంగా పాఠశాలలను సెలవు ప్రకటించారు. జిల్లా రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టారు. అయిదు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్లు ఎప్పటి కప్పుడు సమీక్షించారు.

ముఖ్యంగా తీరప్రాంత గ్రామాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. ప్రకాశం జిల్లాలో సముద్రతీర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా ఆంక్షలు విధించారు. కాకినాడలో ఉప్పాడ, వాకలపూడి, వాకలతిప్ప, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతపురం జిల్లాలో ఎడతెరిపిలేకుండా పడిన వర్షాలకు ఉరవకొండ, వివపనకల్లు మండలాల్లో మిరప, కంది, జొన్న, వరి పంటలు దెబ్బతిన్నాయి. చిత్రావతి నది పరవళ్లు తొక్కుతూ ప్రవహించింది. నదీపరివాహక ప్రాంతాల ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు కావలసిన ఆహారపదార్థాలను, మంచినీటి అందించాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.16
అశ్విని మ.1.26
వర్జ్యం:ఉ.9.55-11.19 (2)రా.9.58-11.23
దు.ఉ.8.30-9.17, (2) మ.12.24-1.11
శుభసమయం:ఉ.9.00-9.30,సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**మిథునం:** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**కన్య :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**మకరం:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :**బంధువులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-10Pg3exHMNWJQEKRP.qxd:18-10Pg3exHMNWJQEKRP.qxd 18/10/24 11:13 PM Page 1



# ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరం : మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతి లోని సచివాలయం 5వ బ్లాక్ లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఈ ఎస్ఎల్బీసీ భేటీ కొనసాగింది ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, నాబార్డు అధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా సంఘాలకు సహా వివిధ వర్గాలకు బ్యాంకర్లు అందించాల్సిన రుణాలపై సమీక్షించారు. ఇక ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరమని మంత్రి చెప్పుకొచ్చారు. ముద్ర పిఎంజిపి వ్యవసాయం పారిశ్రామిక రుణాలపై ప్రధానంగా చర్చించారు. ఇక కౌలు రైతులకు రుణాల మంజూరులో కృషి చేయాలనే కోణంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రాయితీ రుణాల మంజూరుపై చర్చించారు. కౌలు రైతుల రుణాలపై ప్రత్యేకంగా డిస్కషన్ చేశారు. ఇక తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని అధికారులు చెప్పుకొచ్చారు. సిబిల్ స్కోరును ప్రత్యేకంగా చర్చించకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. వచ్చే 15 రోజుల్లో రుణాల మంజూరుపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎస్ఎల్బిసి లీడ్ బ్యాంక్ గా ఉన్న యూనియన్ బ్యాంక్ జీఎం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 228 వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి ఆర్థిక వ్యవస్థని నాశనం చేసిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో ఆగిపోయిన సంక్షేమం ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టడమే మా ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సుదీర్ఘమైన తీర ప్రాంతం కష్టపడి పని చేసే యువత ఏపీకి ఉన్న అదృష్టం ప్రధాని అత్యంత అద్భుతమైన స్కీంలు పెట్టి బ్యాంకులకు టార్గెట్లు ఇస్తున్నారు. బ్యాంకులు టార్గెట్లు పూర్తి చేకుండా ఇలా సమావేశాలు పెట్టుకోవడమే సరిపోతుంది. ఒక కో ఆర్డినేషన్ కమిటీ వేసి కనుక్కుంటున్నా ఇంకా ఏదీ ముందుకు వెళ్ళడం లేదని అచ్చెన్నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖా కార్యదర్శి నాగరాజు మద్దిరాల, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కన్వీనర్ సివియన్ భాస్కరరావు నబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ , జి ఎస్ రావత్, సిడ్బి సిఎండి మనోజ్ మిక్తల్, ఎస్ఎల్బిసి కోఆర్డినేటర్ రాజబాబు, చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత, పరిశ్రమల వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్, ఆర్థిక శాఖా కార్యదర్శి జానకి, అదనపు కార్యదర్శి నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరై చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరై తెలుసుకోవాలి. వేట గాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడ వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.

# తిరుమల సమాచారం

## హిమగిరులుగా ఏడుకొండలు

### - పొంగమంచులో వెంకన్న ఆలయం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలం లోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత మూడురోజులుగా కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు, జిఎన్సి టోల్గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి.దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి. ఒత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీ హిల్స్లో చలి కాలంలో మంచుతో కప్పేసినట్లు తిరుమలలో ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గరుడునిపై మలయప్పఅభయం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నిండుపున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి భక్తులకు గరుడునిపై కటాక్షించాడు. పౌర్ణమిఘడియలు సందర్భంగా రాత్రి 7గంటలకు వాహనమండపం వద్దగరుడునిపై కొలువుదీరిన స్వామివారికి ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం ఆలయ మాఢవీధుల్లో కదిలింది. ఈనెలలో బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని 8వతేదీ రాత్రి విశేష గరుడసేవ జరగ్గా మళ్ళీ గురువారం పున్నమివేళ ఈ వాహనంపై దేవదేవుడు భక్తులను అభయమిచ్చాడు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, విఎస్ఒలు ఎస్టీవిరామ్కుమార్, సురేంద్ర, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమలలో మల్టీలెవెల్ పార్కింగ్ పై దృష్టి

### - ట్యాక్సీలు, ప్రైవేటు వాహనాలు నిర్దిష్టమైన పార్కింగ్ ఏర్పాటు - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యతో బాటు వాహనాలు పెరిగిపోతున్నాయని, పార్కింగ్ సమస్య అదిగమించేందుకు మల్టీలెవల్పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. తిరుమలకు వచ్చే వివిధ వర్గాల భక్తులు, ప్రైవేటువాహనాలు, ట్యాక్సీలుకు సూచిక బోర్డులు ,నిర్ధిష్టమైన పార్కింగ్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులతోబాటు టిటిడి సిబ్బంది కూడా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సేవలందించాలని సూచించారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై గురూవారం సాయంత్రం టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, సిఐ హరిప్రసాద్, విజిలెన్స్ అధికారులతో కలసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రణాళికలు రూపొందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించే ట్యాక్సీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని, విధిగా నిబంధనలు పాటించేలా విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### - మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రరవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దత్తాత్రేయ ఆలయంలో నేడు బృందావనార్చన సేవ



**తిరుపతి,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల దత్తాత్రేయ స్వామి మందిరంలో నేడు శుక్రవారం ఉదయం 9.30గంటలకు బృందావనార్చనసేవ జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలంలోని మొగలిచెర్ల గ్రామంలో వెలసిన దత్తాత్రేయ స్వామి మందిరంలో జరిగే ఈ సేవలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# భారీ వర్షాలతో కూలిన గుడిసెలు: పారుతున్న కలుజులు

## శ్రీకాళహస్తిలో డివిజన్‌లో రోడ్లన్ని అస్తవ్యస్తం- పరిశీలించిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో ప్రజా జీవనం స్థంభించింది.గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలంలో విస్తృతంగా పర్యటించి జనజీవనంలో ఏర్పడ్డ అవాంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు.తొండమనాడు చెరువు కలుజు పారుతుండటంతో పరిస్థితిని పరిశీలించారు.ఏడు గ్రామాలకు ఈ చెరువు ద్వారా సాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఈ ప్రాంతంలో అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు 238 మి.మీల వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులోనే 152 మి.మీల వర్షపాతం నమోదైంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తిలో సాధారణ సగటు వర్షపాతం కన్నా 9 మి.మిలు అధికంగా నయోదైంది.అలాగే ఏర్పేడులో సాధారణ సగటు వర్షపాతం 212.4 మీ.మిలు కాగా 252 మి.మీలు, తొట్టంబేడు మండలంలో సాధారణ సగటు వర్షపాతం 223.9 మి.మీలు కాగా 208 మి.మీలు రేణిగుంట సాధారణ సగటు వర్షపాతం 167.3 మి.మీలు కాగా 183 మి.మీలు నమోదైంది. అంటే అక్టోబర్ సాధరణ సగటు వర్షపాతం కన్నా అధికంగా నమోదైంది. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అల్పపీడనంతో కురిసిన వర్షాల్లో ఒక్క రోజు ఏర్పేడు మండలంలో అత్యధికంగా 98 మి.మీలు వర్షపాతం నమోదైంది. మండలంలోని కందాడు పంచాయతీలోని చిన్నప్పగుంట గిరిజన కాలనీలో పర్యటించారు. ఇక్కడ కూలి గుడిసెలు, నేలకొరిగిన మట్టి ఇళ్ళను గమనించిన కలెక్టర్ వెంకటే శ్వరన్ చలించారు. ఈ గిరిజనులకు ఎందుకు ఇంకా పక్కా ఇళ్ళు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ కాలనీలో జి.గంగమ్మ, చంద్రమ్మ, ఎం.చెంచమ్మ, మట్టి మిద్దెలు కూలిపోవటాన్ని గుర్తించారు. అక్కడ గిరిజనుల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ పేదలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఇంకెంత కాలం మీరు ఇలా కూలిపోయే గుడిసెల్లో నివాసముంటారు?నేను మీకు ఎన్టిఆర్ హౌసింగ్ కింద ఇళ్ళు నిర్మించి ఇస్తాము.బాధితులు అందరూ చక్కగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గిరిజన కాలనీ వాసులు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జేజేఎం పథకంలో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు ప్రతిపాధనలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి రన్నింగ్ వాటర్ కావాలని కోరారు.గిరిజనుల కాలనీ వాసులకు ఇచ్చిన హామీని 'దీపావళి' శుభసమయంలో ప్రారంభించాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులకు సూచించారు.ఇక్కడ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు,పట్టాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం పాల్గొన్నారు.



గిరిజన కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్

## ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. ఈ విధానాన్ని అనుసరించి, ఆహార శుద్ధి రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా మూడు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. స్థానిక ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు ఉత్పత్తి–మార్కెట్ అనుసంధానంపై దృష్టి సారించే విధంగా సమగ్ర విధానాన్ని విడుదల చేసింది పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఆర్గానిక్ సర్టిఫికేషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ఉత్పత్తులకు విలువ జోడింపు శీతల గడ్డిం గులు, ల్యాబ్‌లకు ప్రోత్సాహకాలు అందించ నున్నట్లు పేర్కొంది. ఈ దిశగా రూ.250 కోట్ల కార్పస్ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.



## వైఎస్సార్సీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశం


**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ రాజ్యాంగం దుష్ట చర్యలను సహించమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు. కుట్రలు, కుయుక్తులతో తమను, పార్టీని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్ర స్థాయిలో మూల్యం చెల్లించాల్సిందేనన్నారు. తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పార్టీ నేతలతో సమావేశం అయ్యారు.ఆయఆపార్టీ జిల్లాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. పార్టీ నేతలు,కార్యకర్తలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎవ్వరు ఇందుకు భయపడవద్దని,తగిన రీతిలో బదులిద్దామన్నారు.మీకు అండగా నేను నిలుస్తానన్నారు. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తాను. చంద్రబాబు విష్ప్రచారాన్ని, ప్రభుత్వ దురాగతాలను గట్టిగానే తిప్పి కొడదామన్నారు.. ఈ సమావేశంలో పార్టీ పూర్తి స్థాయి కార్య వర్గాల ఏర్పాటు సహా పలు అంశాలపై చర్చించారు.. బూత్ లెవల్‌లో పార్టీ కేడార్‌ను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసు కోంటున్నట్లు తెలిపారు. త్వరలోనే నియోజక వర్గాల వారీచారు.. ఇక పార్టీ భవిష్యత్ కార్యాచరణపై వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తగిన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## శాంతించిన వరుణుడు - తిరుమలకు తప్పిన తుఫాన్ ముప్పు



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం మూడు రోజులు తిరుపతిజిల్లాతోబాటు తిరుమలను వణికించింది. బుధవారం సాయంత్రానికి తిరుపతి,తిరుమల, శ్రీకాళహస్తి, పుత్తూరు, చంద్రగిరి ప్రాంతాల్లో వాయుగుండం ప్రభావం తగ్గుముఖం పట్టింది, గురూవారం ఉదయం తడ సమీపంలో వాయుగుండం తీరం దాటినా శాంతించింది. దీంతో ఊహించినపరిస్థితులకంటే భిన్నంగా వరుణుడు కరుణించాడు. గురువారం ఉదయం 6గంటలకు సూర్యుడు కనిపించడంతో తిరుమల,తిరుపతివాసులు కొంత సంతోషం చెందారు. గత మూడురోజులు అల్పపీడనం ప్రభావంతో వరదలతో అతలాకుతలమైన జనజీవనం గురువారం ఉదయం నుండి కొంత మెల్లగా తేరుకుని పరిస్థితులు చక్కదిద్దుకున్నారు. మరీ తిరుమలను వణికించిన వరదలు గురువారం ఉదయానికి పూర్తిగా చినుకులేకుండా పోయింది. దీంతో తిరుమల ఘాట్‌రోడ్లు కూడా శుభ్రంగా మారాయి. వాహనాలు తిరుమలకు సాఫీగా సాగాయి. ఎక్కడా ఎటువంటి అంతరాయం కలగలేదు. శేషాచలం కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఘాట్ రోడ్లు ఉన్నాయి. మూడు రోజులు బలమైన వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం కూడా రెండోఘాట్‌లో పెద్దపెద్ద బండరాళ్లు జారిపడ్డాయి. వీటిని తొలగించినా భక్తుల్లో భయం తొలగలేదు. గురువారం ఉదయానికి వరదలు పూర్తిగా శాంతించడంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి అధికారులు మరింత దృష్టి సారించారు. తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలు పులు, పూర్తిగా కొండచరియలు జారిపడే అవకాశం ఉంది. గత మూడురోజులు తిరుమలలో 103మిల్లీమీటర్లు వర్షపాతంనమోదైంది. భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి బండరాళ్ళు పడేసూచనలు ఉన్నాయి. తిరుమలకు తుఫాన్‌ముప్పు తప్పింది.

## ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి :మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందిని ఆదేశించారు.ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతోపాటు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ 43వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు.తమ సమస్యలను ఏకరవు పెట్టారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలసి హత్య చేశారని,విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివిన తన దివ్యాంగ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని గుంటూరు శ్రీ నగర్‌కు చెందిన బొంతల శ్రీనివాసరావు కోరారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా మందడంకు చెందిన పిల్లాపాగ రోశమ్మ విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## సెక్రటేరియట్‌లో అందుబాటులో గుండెపోటు నివారణ ఇంజక్షన్లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం సివిల్ డిస్పెన్సరీలో గుండెపోటు నివారణ ఇంజక్షన్ టెనెక్టెప్లేస్ అందుబాటులో ఉందని, అత్యవసర సమయాల్లో ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.హదస్సా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10వ తేదీన అదనపు ఎస్పీ బి.సాంబయ్య తీవ్రమైన గెండెపటుతో తమ డిస్పెన్సరీకి రాగా వెంటనే ఆయనకు టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి, స్టెబిలైజ్ చేసి ప్రాణాలను కాపాడటం జరిగిందని ఆమె తెలిపారు. సెక్రటేరియట్ 108 వాహనంలో గుంటూరు గవర్నమెంట్ ఆసు పత్రికి తదుపరి వైద్యసేవలకై వెంటనే తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శులు హెల్త్ డైరెక్టర్లు ఉన్నారు.

## ఇసుక, లిక్కర్ జోలికొస్తే తీవ్ర పరిణామాలు!

### - ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్

**ఒంగోలు, ప్రభాతవార్త** ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఎమ్మెల్యేల వల్లే వస్తుంది. సంపాదన కోసం వారు నియోజకవర్గంలో ప్రతి దాంట్లో కమీషన్లు తీసుకోవడం ప్రతి పని తమ కనుసన్నల్లో జరగాలని కోరుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వస్తుంది. గత అనుభవాలతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఈ సారి రూట్ మార్చారు. ఎమ్మెల్యేలను మొదటి నుండి కట్టడి చేసి సరైన మార్గంలో వెళ్లేలా చేయాలనుకుంటున్నారు. అందుకే సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. తాజాగా బుధవారం కేబినెట్ భేటీలోనూ అదే చెప్పారు. ప్రత్యేకంగా టీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి అవే హెచ్చరికలు వినిపించబోతున్నారు. గత ప్రభుత్వం ఇసుక దోపిడికి పాల్పడిందని, టీడీపీ ఆరోపిస్తూ వచ్చింది. అందుకే తాము రాగానే ఉచిత ఇసుక పాలసీని ఇస్తామని హామీ ఇచ్చింది. అన్నట్లుగానే ఉచిత ఇసుక పాలసీ తెచ్చింది. కాని చాలా చోట్ల నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. దీనికి కారణం ఎమ్మెల్యేల జోక్యమేనని ఆరోపణలు వచ్చాయి. అంతే కాకుండా మంత్రి ఇలాకలో జరుగుమల్లి మండలం నుంచి ప్రతి రోజు రాత్రులు ఇతర జిల్లాలకు చెందిన 15 టిప్పర్లతో రోజంతా ఇతర జిల్లాలకు ఇసుక తరలిస్తున్నా దానిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారని అన్నారు. రాష్ట్రమంతటా అనేక ప్రాంతాల్లో ఇసుక మాఫియాలు అధికంగా ఉన్నాయి. తాజాగా లిక్కర్ పాలసీ విషయంలో కొంత మంది ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్నారని నివేదికలు చంద్రబాబుకి వచ్చాయి. సిండికేట్ అయ్యారని, లాటరీలో దుకాణాలు వచ్చిన వారిని బెదిరించారని చెప్పుకున్నారు. దీంతో చంద్రబాబు నేరుగా ఇంటిలిజెన్స్ నుంచి నివేదికలు తెప్పించుకుని ఇలాంటి పనులు చేస్తున్న వారికి హెచ్చరిక సంకేతాలు పంపించారు. ఎమ్మెల్యేలు ఇలా అక్రమ సంపాదనకు అలవాటు పడకుండా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మొదట్లోనే వారిని అడ్డుకుంటే సమస్య ఉండదని అను కుంటున్నారు. నిజానికి ఇసుక, లిక్కర్ అనేది ఎమ్మెల్యేలకు ప్రధాన ఆధాయ వనరుల్లో ఒకటిగా ఉండేది. గత ప్రభుత్వంలో ఇది కేవలం పై స్థాయిలో ఉన్న వారికి మాత్రమే ఆదాయ వనరులుగా మారిందని అందుకే వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీకి వ్యతిరేకంగా పని చేశారని చెబుతున్నారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో పాత విధానాలే తీసుకువచ్చినా నిజాయితీగా లిక్కర్ దుకాణాలను వేలం పాటలో దక్కించుకుంటే పర్వాలేదు. కానీ దందాలు చేయాలనుకుంటే మాత్రం సాధ్యం కాదని సంకేతాలు పంపుతున్నారు. ఇలా ఎమ్మెల్యేలు లిక్కర్, ఇసుకలో పదే పదే జోక్యం చేసుకుంటే ప్రజావ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది అందుకే వారిని కట్టడి చేస్తున్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

## విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్ విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఇవాళ విచారాణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాదికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. తమపై రెడ్‌బుక్ రాజకీయం చేయడం సాధ్యం కాదన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.

వార్త

దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూ కాదు. రెండూ ఫలితాలే. అవీ మన చర్యలననుసరించి మాత్రమే.

-ఆర్.జి.ఇంగర్సాల్

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వ విద్య!

రానురాను ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణలో విద్యాప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయి. విద్యనేకాదు విద్యార్థులతోసహాఏకంగా విద్యాసంస్థలను అమ్ముకొని వ్యాపారంచేసే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు కాంట్రాక్టర్లు వీరందరిని మించి రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగే సామర్థ్యంగల అధికారులున్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో విద్యను అందించే సామాజిక బాధ్యతగా భావించి నిర్వాహకులు ఆ బడులు నడిపేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. పాఠశాల విద్యతోనే చదువులకు స్వస్తి చెప్తున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉండొచ్చు. మొన్న కరోనా సమయంలో బడులు నెలల తరబడి మూతపడడంతో బడిబాట వదిలిపెట్టారు. ఇప్పుడు తిరిగి తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించినా కొనసాగలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నాణ్యత అయినచదువు లభ్యంకాదనే నమ్మకం రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రభుత్వ విద్యకు దూరమైపోతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలంగాణప్రభుత్వం కొత్తగా యంగ్‌ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల భవనాలకు మొన్నఆదివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ప్రతిపాఠశాలలో 2,500మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేవిధంగా తొలిదశలో ఇరవైఎనిమిది నియోజకవర్గాల్లోయంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ఒకేసారి శంకుస్థాపన చేయాలని నిర్ణయించినా కొన్ని అనివార్య కారణాల వల్ల ఇరవై భవనాలకు శంకుస్థాపన చేశారు. పేద, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ పాఠశాలల ద్వారా కృషిచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో జరిగిన బహిరంగసభలో ప్రకటించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గా లకు విస్తరించే ప్రతిపాదనలున్నాయి. ఈ పాఠశాలల్లో నైనా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందా?అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మౌలికవసతులు, అవసరం మేరకు సిబ్బంది చేకూర్చగలుగుతారా? అంతర్జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలు అందించేవిధంగా బోధకులకు శిక్షణ ఇప్పించగలుగుతారా? లాంటి ప్రశ్నలు ఎన్నో కిందిస్థాయిలోతర్జన భర్జనలు అవుతున్నాయి. వాస్తవంగా చూస్తే పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని రాజకీయ జోక్యంతోనే విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపేమొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు. గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వపాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. మొన్న శాసనసభ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యకు సంబంధించి విస్తుపోయేవిషయాలు వెలుగుచూశాయి. 2021-22లో విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిది వేల నూటఎనభై తొమ్మిది మందిఉండగా, ప్రైవేట్‌బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23నాటికిప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతగ్గి, ప్రైవేట్ స్కూళ్లలోపెరిగిపోయింది. సర్కారు బడుల్లోకంటే ప్రైవేట్ స్కూళ్లలో దాదాపు రెండు లక్షల మందికిపైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24నాటికి ప్రభుత్వ స్కూళ్లవారీసంఖ్య మరింత దిగజారింది. సర్కారు బడుల్లో ఇరవైఆరులక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్పైనాలుగు లక్షలకు పైగా ప్రవేశాలు చేరుకున్నాయి. అంటే ప్రస్తుతం దాదాపు ప్రభుత్వస్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ప్రవేశాలు పొందారు. ఇదేపరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? కారకులెవరు, కారణాలు ఏమిటి అనేది అటు పాలకులకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ తెలియందేమీకాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకుబాగానే ఉంటున్నాయి. ఆచరణకువచ్చేసరికి అసలు సమస్యలు బయటకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా విద్యా రంగంపై వేలాది కోట్లు వెచ్చిస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలనుభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే కొత్తకొత్త పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేయడం కాదు విద్యా ప్రమాణాలు పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## యుద్ధాలను పట్టించుకోని యుఎన్ఓ

భయంకరమైన మొదటి ప్రపంచ యుద్ధం ముగిసాక 1920లో యుద్ధ నివారణ నిమిత్తం నానాజాతి సమితి ఏర్పడింది. 1939లో రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. దీన్ని కట్టడి చేయడంలో విఫలమైన కారణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 1945లోపెద్ద దేశాల కలయికతో ఐక్యరాజ్యసమితి నిర్మితమయింది. కానీ యుద్ధోన్మాదులు యుద్ధాలను చేస్తూనేఉన్నారు. అపార ప్రాణ నష్టం, ఆస్తిపాస్తులుధ్వంసం జరుగుతూనేఉంది. కానీ ఐక్యరాజ్య సమితిలోనిసెక్యూరిటీ కౌన్సిల్ యుద్ధాలను నియంత్రించలేక తన చేతకానితనాన్ని నిరూపించుకుంటున్నది. మన దేశం మీద చైనా, పాకిస్థాన్‌లు అడపా దడపా యుద్ధాలను చేస్తూనే ఉన్నాయి. ఏ యుద్ధాలు జరిగినా యుఎన్ఓలో చలనం మాత్రం కనబడుట లేదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఓట్ల రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

సనాతన ధర్మం గురించి డిప్యూటీ సిఎంగారు న్యాయసమ్మతంగా పోరాడుతుంటే ఆయన ఏమిచేసినా ఏవో అర్థంపర్థం లేని వీడియోలు పెట్టి, చెత్త ఇన్‌స్టాగ్రామ్‌లు జోడించి కొంత మంది ప్రజ్ఞాపాటవాలు తమకే అన్న భావనతో ఆయనను అదే పనిగా దూషించడం చేస్తున్నఈ పెద్ద మనుషులకు, సెక్యూలరిజంఅంటే వారేస్వయంగా శాసనాలు రాసినట్టు ఫోజుకొట్టు ఈ మహానుభావులు మరీ హిందూదేవతల విగ్రహాల ధ్వంసాలు, వాటికి చేసే అవమానాల గురించి నోరు విప్పరే. తేలుకుట్టిన దొంగల్లగానోరు కుట్టేసుకున్నారేందుకు? కేవలంవిషయాలను రాజకీయంగా మలచి మతాలను మనుషులనువిడదీసి పైశాచిక ఆనందం పొందడం న్యాయమా?.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## రెగ్యులర్ వి.సిల నియామకం చేపట్టాలి

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ ఉపకులపతి పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. వివిధఐ.ఏ.ఎస్ అధికారులను ఇన్చార్జి వి.సిలుగా నియమించారు. వారు సక్రమంగా యూనివర్సిటీ వైపు రాకపోవడం సమస్యలు తెలుసుకోకపోవడం వల్ల యూనివర్సిటీలలో పాలన గాడి తప్పింది. రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు. తక్షణమే అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ విసిలను నియమించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రాజీనామా చేయండి

రాష్ట్రానికి బదలీ అయిన ఐ.ఎ.ఎస్ అధికారులు, రాష్ట్రంలో పనిచేయడానికి విముఖతతో డిఓపిటి ఆదేశాలపై క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడా చుక్కెదురవడంతో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా వీరి పిటిషన్‌ను తిరస్కరించినందున వీరు వెంటనే తమఉద్యోగాలకు రాజీనామా చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది. ఇష్టంలేని చోట పనిచేసినా, ప్రజలకు ఏమాత్రం సేవ చేయరు! నిజానికి ఇటీవలి కాలంలో ఈ ఐ.ఎ.ఎస్.లు ఏమాత్రం సేవా భావంతో పనిచేయడం లేదు. అధికారంలోఉన్నవారితో లాలూచీ అయిప్రజలను పిండుకు తింటున్నారు. వీరికి భారీవేతనాలు, సకల సదుపాయాలు కల్పించినా పనికిపోతురాజు, తిండికి తిమ్మరాజుల్లాతయారయ్యారు. అసలు కాలం చెల్లిన ఈఐఎఎస్ వ్యవస్థను రద్దు చేయాలి. జమిలి ఎన్నికల కంటే ఇది ముఖ్యమైన అంశం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అంతరిక్ష ప్రయోగాల్లో అద్భుతం

అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష రంగ సంస్థ స్పేస్ ఎక్స్ అద్భుతం సాధించింది. ఇందుకు దక్షిణ టెక్సాస్‌లోని స్టార్ బేస్ ప్రయోగ వేదిక సాక్ష్యంగా నిలిచింది. రాకెట్‌ను నింగిలోకి పంపాక బూస్టర్‌ను మళ్లీ వినియోగించేందుకు సాయపడే కొత్త రకం సాంకేతికతను స్పేస్ ఎక్స్ విజయవంతంగా పరీక్షించింది. రాకెట్‌లోని 71 మీటర్ల ఎత్తైన బూస్టర్ స్పేస్ క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపిన ఏడు నిమిషాల తర్వాత మళ్లీ లాంచ్‌ప్యాడ్‌కు వచ్చి చేరింది. భారీ ఫస్ట్ స్టేజీ బూస్టర్ తిరిగి లాంఛ్ ప్యాడ్‌కు తిరిగి రావడం ఇదే తొలిసారి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## సుప్రీం మొట్టికాయలు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతీ శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఢిల్లీకి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను దహనం చేయడమే. ఆయా ప్రభుత్వాలు తూతూ మంత్రంగా జరిమానాలతో సరిపెడుతూ పంట వ్యర్థాల నిర్వహణ సరిగ్గా పట్టించుకోవడం లేదు. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు ఆయా ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది. కాలుష్య రక్కసిపై పోరులో విజయం సాధించాలంటే పౌరసమాజం బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్ధిపేటజిల్లా

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యుపిఎస్‌తో లాభనష్టాలు ఇవే!

**పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని, యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది.**

**సి.వి.ప్రసాద్**

దేశంలో, రాష్ట్రంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు పరచాలంటూ 2004 సెప్టెంబర్ నుండి ఉద్యోగ వర్గాల్నీ డిమాండ్ చేస్తూనే ఉన్నవి. కాని వస్తూపోతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. కాని అసలుసమస్య 2019 నుండి ప్రారంభమైంది. ఓపిఎస్ ఇస్తామన్న వారి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభమైంది వారం రోజులే అయినా ఓపిఎస్ అమలుకు నోచుకోలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో రేకెత్తించిన ఉద్యమ జ్వాలలు ప్రభుత్వంతో చర్చల వైపు అడుగులు వేశాయి. దీంతో అసలు రంగు బయటకు వచ్చేసింది. సిపిఎస్ రద్దు చేసే ప్రసక్తే లేదని తేలిపోయింది. జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విధానం వెలుగులోకి వచ్చింది. జిపిఎస్‌ను గట్టిగా వ్యతిరేకించే ఉద్యమాలు ఏపీలో జరగకపోవటం వల్లే అసెంబ్లీ తీర్మానాలు, యాక్ట్‌లు, ఉత్తర్వులు వెలువడ్డాయి. 21 అక్టోబర్ 2023 నుండి ఉద్యోగులకు వర్తించేలా జీవో 54 విడుదలైంది. ఇంత జరుగుతూ ఉండగానే ప్రభుత్వం మారిపోయింది. సిపిఎస్ రద్దుపై ఆశలు చిగురించే విధంగా అడుగులు వేయాల్సిన కొత్త ప్రభుత్వం జిపిఎస్ అమలు తేదీని నోటిఫై చేస్తూ, పాత గెజిట్ విడుదల చేయటం వివాదాస్పదంగా మారింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ జిపిఎస్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించటంతో ఉద్యోగ సంఘాలు హర్షించాయి. దేశవ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పింఛను పథకంపై వెల్లువెత్తుతున్న నిరసనలను గుర్తించిన ఎన్‌డిఏ-2 ప్రభుత్వం ఎన్‌పిఎస్ సమీక్షించుటకై కేంద్ర ఆర్థిక కార్యదర్శి ఆధ్వర్యంలో గత ఏడాది కమిటీని వేయటం జరిగింది. సిపిఎస్ సమీక్ష కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపిఎస్)పై పలు సిఫారసులు చేసింది. వీటిని ఆమోదిస్తూ కేంద్ర క్యాబినెట్ 24 ఆగస్టు 2024 నిర్ణయం ప్రకటించింది. యుపిఎస్‌తో 25లక్షల మంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల అభీష్టం మేరకు 90లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు లబ్ధి పొందేటట్లు రూపొందించారు. వీటిలో మూడు అంశాలు ముఖ్యమైనవి. 25 ఏళ్ల సర్వీస్‌కు పూర్తి పెన్షన్, ఉద్యోగి (పింఛనుదారుడు) మరణించిన సందర్భంగా 60 శాతం కుటుంబ పింఛన్, పదేళ్ల సర్వీసు నుండి ఉద్యోగులకు కనీస పింఛను 10,000 కల్పిస్తామంటూ, ఇతర పింఛను ఆర్థిక లాభాలపై స్పష్టమైన వైఖరి వెల్లడించలేదు. 28 ఏళ్లకు పూర్తి పింఛను ఓపిఎస్‌లో వస్తే యుపిఎస్‌లో 25 ఏళ్లకే చెల్లిస్తారని పేర్కొన్నారు. ఇది ఓపిఎస్ కంటే యుపిఎస్‌లోనే మేలు కలిగిస్తున్నది. ఓపిఎస్‌లో చివరి మూల వేతనం ఆధారంగా పింఛను లెక్కిస్తారు. కాని యుపిఎస్‌లో 12 నెలల మూల వేతన సగటును పింఛనుగా నిర్ణయిస్తారని తెలపటం వల్ల కొంతమేర పింఛను తగ్గే అవకాశం ఉంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముగానే యుపిఎస్ కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేయటం జరిగింది. ఇది ఉద్యోగుల సర్వీస్ పెన్షన్ హక్కును పూర్తిగా కాలరాస్తుంది. వేతనంలో మూలవేతనం కరువు భత్యాల మొత్తంలో 10శాతం కొత్త పెన్షన్‌కు మినహాయింపులు కొనసాగిస్తూ దీనికి ప్రభుత్వం జమ చేసే అనుబంధం మొత్తాన్ని 14 నుంచి 18.5




శాతానికి పెంచారు. మొత్తం కాంట్రిబ్యూషన్ ఉద్యోగినచ్చిన పథకాలలో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవటం, పదవీ విరమణ నాడు దాచుకున్న మొత్తాలు, చెల్లింపులపై స్పష్టత లేకపోవటం యుపిఎస్ లోపం. యుపిఎస్‌లో హామీ ఇవ్వబడిన పెన్షన్, కుటుంబ పెన్షన్, కనీస పెన్షన్‌పై ఆల్‌ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా కరువు భత్యం చెల్లిస్తామన్నారు. కాని పిఆర్‌సిని అనువర్తింప చేస్తామని తెలపలేదు. దీంతో మూలపింఛను జీవితకాలంలో మార్పు ఉండదు. దీంతో జీవన భద్రతకు ఆటంకం కలగక తప్పదు. సూపర్ యాన్యుయేషన్ పదవీవిరమణ తేదీ నాటికి గ్రాట్యూటీతో పాటు (మూల వేతనం + కరువు భత్యం)లో 1/10 వంతు నెలవారీ పారితోషికం పూర్తి చేసిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు చెల్లిస్తామని, ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదనే యుపిఎస్ నియమం ఓపిఎస్‌లో మూలపింఛను తగ్గించే కమ్యుటేషన్ పెన్షన్ ఆర్థిక లాభాన్ని పోలిఉంది. దీంతో 40 శాతం పెన్షన్ తగ్గే ఓపిఎస్ కమ్యుటేషన్ నిబంధనకు ఉపశమనం కలిగించినట్లయింది. ఇక్కడ యుపిఎస్ నిబంధన ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నదని స్పష్టం అవుతున్నది. ఇక్కడ పింఛను ఆర్థిక లాభం తగ్గిందేగాని నెలవారీ పింఛనులో కోత పడలేదు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, డెత్ కంరిటైర్మెంట్ గ్రాట్యూటీ, సర్వీసుగ్రాట్యూటీ లెక్కింపు విధానంపై యుపి ఎస్‌లో స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ పింఛను ఉద్యోగి మరణానంతరం హామీ ఇవ్వబడిన పింఛన్‌లో 60 శాతం చెల్లిస్తామని యుపిఎస్ నిబంధన తెలియజేస్తున్నది. కాని సర్వీసులోఉండి ఉద్యోగి మరణించినప్పుడు చెల్లించే కుటుంబ పింఛనుపై స్పష్టత లేదు. యుపిఎస్‌లో ఓపిఎస్ పెన్షన్ తగ్గింపు లేకుండా చెల్లించే ఎన్‌హాన్స్‌డ్ ఫ్యామిలీ పెన్షన్‌కు తిలోదకాలు ఇవ్వటం జరిగింది. నార్మల్ కుటుంబ పింఛన్ మాత్రమే కొనసాగిస్తున్నట్లు యుపిఎస్‌లో స్పష్ట పరిచారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులకుజీవన భద్రత కొంతమేర తగ్గినట్లుఅయింది. ఏప్రిల్ 2025 నుండి యుపిఎస్ అమలుకు కేంద్రం ఆమోదిస్తూ రాష్ట్రాల్లో కూడా అమలుకు ఐచ్ఛికం చేసింది. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎటువంటి వేతన మినహాయింపులు లేకుండా ఓపిఎస్ విధానంతో భద్రతగల నెలవారీ పింఛను, గ్రాట్యూటీ కమ్యుటేషన్ మొదలగు పింఛన్ ఆర్థిక లాభాలు లభిస్తాయి. కాని నెలవారీ వేతన కత్తిరింపులతో యుపిఎస్‌లో అరకొర భద్రత లేనిపింఛను, కుటుంబ పింఛను, గ్రాట్యూటీ చెల్లిస్తారు. ఈ తేడాను ప్రభుత్వంవెచ్చించే 15.5శాతం మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ సమన్వయం చేస్తుందన్న ఆశ లేకుండా పోయింది. పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని, యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది. ●

# మేక్ ఇన్ ఇండియా ఉద్యోగ ఉత్పత్తి ఎంత?

**డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు**

రెండువేల పద్నాలుగు సెప్టెంబరు 25న ప్రారంభించిన మేకిన్ ఇన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగితను పెంచాలని అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలిరోజుల్లోనే నిర్ణయించారు. 2014 నుంచి 2023వరకు ఎఫ్‌డిఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఎఫ్‌డిఐ నిబంధనలను సులభతరం చేయడం వలన వ్యాపారాన్ని సులభంగా కొనసాగించడానికి వీలు కల్పించడం వలన ఈ ఎఫ్‌డిఐలు భారీగా పెరిగాయి. ఆటోమొబైల్ రంగంలో పురోగతి, ఫార్మాస్యూటికల్ రంగం గ్లోబల్ హబ్‌గామారడం, ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి, రక్షణ రంగంలో కూడా స్వాలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే జరిగింది. ఆర్థికాభివృద్ధిలో 10 సంవత్సరాల ఫలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టేకాలానికిఫలాలు అందుకునే కాలానికి మధ్యగల కాలం చాలా ఎక్కువనే చెప్పాలి. ఈపథకాన్ని ప్రారంభించిన పాలకులు పది సంవత్సరాల కాలం వారే అధికారంలో ఉండటం గమనార్హం. అభివృద్ధి స్థాయిని పెంచలేకపోవడానికి ఈ పథకం పురోగమనానికి అనేకరంగాల అల్పాభివృద్ధికి అవరోధాలున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధిలేకపోవడం మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఒకవైపు, మరోకవైపు స్వదేశీ విదేశీ పెట్టుబడులే మేక్ ఇన్ ఇండియా ముందుకు తీసుకొనిపోలేక పెట్టుబడిదారులకు ముందుగా దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడులు పెట్టలేరు. అటువంటప్పుడువీరిపై ఆధారపడ్డ మేక్ ఇన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. 2014లో జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 15నుండి 25శాతానికి పెంచాలని పారిశ్రామిక రంగంలో అదనంగా 100 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పించాలని 2014లో ఏర్పడిన కొత్తప్రభుత్వం నిర్ణయించింది. 2001-2012 మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తుల వాటా జిడిపిలో 8.1శాతం కాగా 2012-2023 మధ్యకాలం నాటికి 5.5శాతం పడిపోయింది. స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 2013-14లో 16.7శాతం కాగా 2023-24నాటికి 15.9 శాతానికి తగ్గిపోయింది. మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉద్యోగిత శాతం 2012లో 12.6శాతం కాగా 2023 నాటికి 11.4 శాతానికి తగ్గిపోయిందని ఎన్ఎస్ఎస్ఓ అధికారికంగా తెలియచేసింది. అత్యధికంగా ఉద్యోగితను ఉపాధిని కల్పించే అసంఘటిత రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుండగా 2022-23 నాటికి 30.6 మిలియన్లకు తగ్గిపోయింది. అనగా 8.2 మిలియన్ల మంది అసంఘటిత రంగంలో నిరుద్యోగులైనారు. ఫలితంగా 2018-19లోశ్రామిక జనాభాలో 42.5శాతం వ్యవసాయరంగంలో పనిచేస్తుండగా 2022-23 నాటికి 45.8 శాతానికి పెరిగిపోయింది. ఈ విధంగా మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగితను కల్పించే బదులుగా నిరుద్యోగిత పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలనునిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండు, పెట్టుబడులలో ఆర్థికవ్యవస్థలో తగ్గిపోయిప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది. ఫలితంగా 2024 ఆకలి సూచికలో 127దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది. కొనుగోలు శక్తి లేకప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 10 సం॥లైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశప్రజలకు నిరాశ మిగిలింది. ●

# భారత్‌పై అమెరికా ఎన్నికలు ప్రభావం చూపేనా?

**డా: చిట్యాల రవీందర్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఆధారపడి, భారత్‌తో అమెరికా సంబంధాలు ఎలా మారతాయో అనేది మనకు ముఖ్యం. బైడెన్ ప్రస్తుత అధ్యక్షుడు, కమలా హారిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పటి పరిస్థితి అలా వుండగా, 2020లో ఈ ఇద్దరు నాయకత్వంలో, అమెరికా-భారత్ సంబంధాలే కొద్దిగా సుస్థిరంగా ఉన్నాయి. ఈ కాంపైన్ గెలిస్తే, పలు మార్పులు, ముఖ్యంగా వలస వాదులు, వాణిజ్యం, సాంకేతిక సహకారం, పౌర హక్కుల పరిరక్షణలో చూపించే సానుకూల ధోరణి కనిపించవచ్చు. భారత వలసవాదులకు ముఖ్యంగా హెచ్-1బి వీసాల కోసం సౌకర్యాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. భారతీయ ఐటి వర్కర్లకు ఇది చాలా ఉపయోగకరం. ఆర్థిక సహకారం అంశం పరిశీలిస్తే భారత్, అమెరికా మధ్య వ్యాపార, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి. యూఎస్ టెక్నాలజీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావటానికి బైడెన్-హారిస్ పాలన మరింత ప్రోత్సాహకరంగా వుండవచ్చు. ఈ విషయంలో, భారత్‌కు పర్యావరణ అనుకూల సాంకేతికత, ఎనర్జీ ట్రాన్సిషన్‌కు మద్దతు లభించే అవకాశం ఉంది. ఇక మన దేశానికి ముఖ్యమైన భారతీయ అమెరికన్ వలసవాదుల విషయాన్ని చూస్తే, కమలా హారిస్ భారతీయ మూలాలు కలిగిన నేత కావటంతో, ఆమె వలస వాదుల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిఉంటారు. ఇక డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే ఆయన అధ్యక్షతన 2016 నుండి 2020వరకు ఉండిన విధానాలను కొనసాగించవచ్చు. అయితే, ఆయన విధానాలు పలు అంశాల్లో కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా వలస విధానాలు, చైనా పట్ల వ్యతిరేక విధానాలు గతంలో కొన్ని వున్నాయి. ట్రంప్, చైనా పట్ల కఠినంగా ఉన్నారు. ఇది భారత్‌కు లాభసాటిగా ఉంటుంది. చైనా-భారత్ విభేదాల సమయంలో ట్రంప్ భారతీయ సైనిక, వ్యాపార ప్రయోజనాలను కాపాడినట్లు ఉన్నారు. చైనా వ్యతిరేక విధానాలు భారత్‌కు సహాయపడే అవకాశం ఉంది. భారత్-అమెరికా రక్షణ ఒప్పందాలు గమనిస్తే, ట్రంప్ పాలనలో బలంగా పెరిగాయి. ఆయన గెలిస్తే, ఈ సహకారం కొనసాగవచ్చు. భారత్‌కు అమెరికా నుండి మరింత రక్షణ పరికరాలు దిగుమతి చేసుకోవచ్చు. వలస విధానాలు చూస్తే, ట్రంప్ వలసవిధానాలు కఠినంగాఉంటాయి. హెచ్-1బి వీసాలపై ఆయన నిర్దిష్ట చర్యలు తీసుకోవటం వల్ల భారతీయ ఐటి వర్కర్లకు ఇబ్బందులు రావచ్చు. అంతర్జాతీయ సహకారం పరంగా చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానానికి కట్టుబడి ఉంటారు. ఈ విధానం వల్ల భారత్, అమెరికా మధ్య వ్యాపార ఒప్పందాలు కష్టసాధ్యమవొచ్చు. కాని, అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మద్దతు ఉండే అవకాశం ఉంది. ఇందువల్ల, భారత్ కోసం సరైన నాయకత్వం ఎవరిదన్నది, ఆ దేశం తన ప్రాధాన్యాలను బట్టినిర్ణయించుకోవటం మంచిది. భారతదేశ విదేశాంగ విధానం పట్లహారిస్, ట్రంప్ విధానాలను పరిశీలిస్తే, ఒక్కో నేత ఒక్కో విధానాన్ని అవలంబిస్తారు. భారత్‌తో సంబంధాలు ఇలా ఉంటాయన్న దానిపై వారిదృక్పథం, గత అనుభవాలు, తాజా రాజకీయ పరిస్థితులను ఆధారంగా తీసుకోవాలి. కమలా హారిస్ బైడెన్ ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున, ఆమె విదేశాంగ విధా



నం బైడెన్ విధానాలనే కొనసాగించవచ్చు. 2020 నుండి బైడెన్ పాలనలో భారత్-అమెరికా సంబంధాలు సుస్థిరంగా ఉండటం గమనార్హం. పారదర్శకత, మౌలికత అంశం ముఖ్యమైనదే. హారిస్, మౌలిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు వంటి అంశాలపై దృష్టి సారించవచ్చు. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పౌరహక్కుల పరిరక్షణకు మద్దతు ఇవ్వవచ్చు. ఇది భారత్‌కు ఒక విధంగా అనుకూలంగా ఉంటే, మరోవైపు జాతీయ భద్రతా వ్యవహారాల్లో అంతరాయం కలిగించే అంశాలు బయటపడొచ్చు. పర్యావరణ విధానం పరిశీలిస్తే, హారిస్, బైడెన్ పర్యావరణ పరిరక్షణపై గట్టి నిర్ణయాలు తీసుకుంటారు. ఇది భారతదేశంలో పర్యావరణ సమస్యలపై మరింత సాంకేతిక, ఆర్థిక సహాయం లభించవచ్చు. చైనా వ్యతిరేకత అనేది ఇంకోఅంశం. బైడెన్-హారిస్ ప్రభుత్వానికి చైనా పట్ల మితవాదమైన ధోరణి ఉంటుంది. కాని పూర్తిగా సానుకూలంగా అనిపించదు. భారత్-చైనా సరిహద్దు సమస్యల్లో పరోక్ష మద్దతు ఇవ్వవచ్చు. కాని ట్రంప్ కంటే కఠినమైన చైనా వ్యతిరేక విధానం కనిపించక పోవచ్చు. ట్రంప్ విదేశాంగ విధానం ప్రత్యేకం. ట్రంప్ విదేశాంగ విధానం తన "అమెరికా ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి ఉంటుంది. ఆయన భారత్‌తో తన క్షేత్రస్థాయి రాజకీయాలను బలపరిచే ప్రయత్నం చేశారు. భారతదేశం పట్ల సహానుభూతితో వ్యవహరించారు. దీనివల్ల, భారత్‌కు రక్షణ సామగ్రి, సైనిక సహకారం పెరిగింది. ఆయన తిరిగి గెలిస్తే, భారత్‌కు మరిన్ని రక్షణ పరికరాలు, సైనిక సహకారం అందించవచ్చు. ఆర్థిక సంబంధాలు చూస్తే, ట్రంప్ వ్యాపార విధానాలు, ముఖ్యంగా టారిఫ్‌ల అమలు, వాణిజ్య సంబంధాలపై కఠినంగా ఉంటాయి. భారతదేశం ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, దిగుమతుల పరంగా ఎవరి గెలుపు మెరుగ్గా ఉంటుంది అనేప్రశ్న, అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలను ఎంతగా ప్రోత్సహిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. బైడెన్-హారిస్ గెలిస్తే, వాణిజ్య సంబంధాలు ఆలోచిస్తే, బైడెన్-హారిస్ పాలన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలపై మరింత స్వేచ్ఛను చూపించే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ ఎగుమతులు, అమెరికా మార్కెట్లోకి దిగుమతులు పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. సాంకేతిక సహకారం విషయం ఆలోచిస్తే, బైడెన-హారిస్ పాలన భారతదేశంలోని సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకరంగా ఉండవచ్చు. మళ్లీ ఈ విధానం భారతీయ కంపెనీలు అమెరికా టెక్నాలజీ మార్కెట్లో మరింత భాగస్వామ్యం పెంచుకోవటానికి, భారతదేశంలో మరింత సాంకేతిక వృద్ధికి దోహదపడుతుంది. వలస విధానం, హెచ్-1బి వీసాలపై సానుకూల విధానం భారత ఐటి రంగానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటివి భారతదేశానికి విదేశీ కరెన్సీ ప్రవాహాన్ని పెంచు తాయి. తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తాయి. పర్యావరణ ఆధారిత వ్యాపారాలు అనేవి, పర్యావరణ అనుకూల వ్యాపా రాలు, శుద్ధమైన ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా బైడెన్- హారిస్ పాలన ఆర్థిక విస్తరణకు మరింత అవకాశాలు ఇవ్వ వచ్చు. ముఖ్యంగా శుద్ధమైన ఇంధనరంగాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే, టారిఫ్‌లు, వాణిజ్య అనుమతులు స్థితి చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానం కింద, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాల్లో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఇది భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతులపై నెగెటివ్ ప్రభావం చూపవచ్చు. అయితే, ట్రంప్ చైనా పట్ల వ్యతిరేక విధానం కొనసాగితే, భారతదేశానికి ప్రత్యామ్నాయసరఫరాదారు అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్లో చైనాతో పోటీ చేసే ఉత్పత్తుల్లో, రక్షణ రంగంలో భారతదేశం అమెరికా నుండి పరికరాలు కొనుగోలు చేయటంవలన ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయి. ఇది భారతీయ వ్యాపారులకు, ఉత్పత్తులకు అమెరికాలో మరింత అవకాశాలను తెరిచి పెట్టవచ్చు. ●

09ATP27_09ATP27.qxd 17-10-2024 PM 10:55 Page 1





## తలకావేరి వద్ద తులా సంక్రమణంలో కావేరి తీర్థోద్భవం - పులకించిన భక్తులు



తలకావేరి వద్ద కావేరి తీర్థోద్భవం భక్తజన సందోహం.

మడికేరి (కొడగుజిల్లా ),అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

ప్రతిఏటా అక్టోబర్ 17న కొడగుజిల్లా భాగమండల తలకావేరి క్షేత్రంలో సంభవించే కావేరి తీర్థోద్భవం ఇవాళ ఉదయం తులాసంక్రమణం సమయంలో కావేరిజలాలు బ్రహ్మకుండం నుంచి పైకి విరజిమ్మి భక్తులను పరవశింపచేశాయి. కొడగుజిల్లా పాలిట కొడగు ప్రజల పాలిట ఆరాధ్యదైవంగా ఉన్న కావేరి మాత ఏటా ఇదేరోజున బ్రహ్మకుండంలో తీర్థోద్భవం రూపంలో విరజిమ్ముతూ కొడగు జిల్లా ప్రజల పూజలు అందుకుంటుంది. అనేక దశాబ్దాలుగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 17న ఈ ప్రకృతి విస్మయం ఇక్కడ సంభవిస్తోంది.ఈరోజు కావేరిజలాలు పైకిపొంగిన తరువాత భక్తులు ఈ జలాలను ఏడాదిపాటు భద్రపరచి ప్రతీ పండుగ సమయంలోనూ కావేరిమాత జలం ఉన్న కలశానికి కొడగు ప్రజలు పూజలు చేయటం ఆనవాయితీ.కొడగు జిల్లా నుంచి బయటకు వెళ్లి వివిధదేశాలు రాష్ట్రాల్లో నివాసం ఉన్న కొడగు ప్రజలు కావేరీమాత తీర్థోద్భవాన్ని పెద్ద పండుగలాగా ఆచరించి తమ సంప్రదాయాన్ని కొనసాగిస్తారు.ఇవాళ ఉదయం తలకావేరి వద్ద జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్,కొడగుజిల్లా ఇంఛార్జ్ మంత్రి బోసరాజు,దేవాదాయశాఖ మంత్రి రామలింగారెడ్డి కొడగు ఎంఎల్ఏ పొన్నణ్ణ తదితరులు పాల్గొన్నారు.భక్తుల కోసం భాగమండల నుంచి తలకావేరి వరకు ఉచితంగా ఆర్టీసి బస్సులు భక్తుల కోసం తిప్పారు.

## హావేరి పట్టణంలో భారీ వానలకు చరండిలో కొట్టుకుపోయి బాలుడి మృతి



చరండిలో కొట్టుకుపోయిన బాలుడి కోసం వెదుకుతున్న కుటుంబీకులు.

హావేరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

హావేరి పట్టణంలో బుధవారం రాత్రి కురిసిన భారీవానలకు ఒక ఇంటి ముందు ఆటలాడుతున్న బాలుడు చరండిలో పడిపోయి నీటిలోకొట్టుకు పోయి మృతిచెందాడు .పోలీసులు తెలిపినవివరాలమేరకు హావేరి పట్టణంలో ని శివాజీనగర మావోకాలనీలో దుర్ఘటన సంభవించింది. బాలుడు నివేదన్ గుడికెరి ప్రమాదంలో మృతి చెందాడు.నగర పాలికసంస్థ సిబ్బంది గురువారం బాలుడికోసం గాలించగా ఒక కాలువ అంచులో బాలుడి మృత దేహం లభించింది.

## చిక్కబళ్లాపుర జిల్లా చింతామణి తాలూకాలో రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చింతామణి (చిక్కబళ్లాపుర జిల్లా ),అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

చిక్కబళ్లాపుర జిల్లా చింతామణి తాలూకా దండుపాళ్య గేటు వద్ద గురువారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఒక లారీ మోటారుసైకిలును ఢీకొట్టడంతో బైక్ వెనుకసీటులో ప్రయాణిస్తున్న సౌభాగ్యమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.గాయపడిన భర్తను చింతామణి తాలూకా ఆసుపత్రిలోచికిత్స కోసం పోలీసులు చేర్పించారు.ఈమేరకు కేసునమోదు అయ్యింది.

## బిజెపి నాయకుడు యత్నాళ్ అరెస్టుకు నాన్‌బెయిల్ వారంట్ ను జారీచేసిన బెంగళూరు కోర్టు

బెంగళూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు సతీమణి టబు తమస్సుమ్ కులంగురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడు విజయపుర ఎంఎల్ఏ బసనగౌడ పాటిల్ యత్నాళ్ అరెస్టుకు బెంగళూరు సివిల్ న్యాయాలయం ఇవాళ నాన్‌బెయిలబుల్ వారంట్‌ను జారీ చేసింది.ఇంతకుముందు సదరు నాయకుడికి పలుసార్లు కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిన కూడా సదరు నాయకుడు పెడచెవిన పెట్టడంతో బెంగళూరు న్యాయాలయం యత్నాళ్ అరెస్టుకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది.

## బెంగళూరు నగరంలో కరెంటు స్తంభానికి ఢీకొన్న బైకు ఇద్దరు యువకులు మృతి

బెంగళూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగరంలో గురువారం వేకువజామున గొరగుంటపాళ్య హెబ్బాళ్ రోడ్డులో సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు సెల్ఫ్ యాక్సిడెంట్లో మృతి చెందారు.ఇవాళ వేకువజామున సంభవించిన ప్రమాదంలో సదరు యువకులు వేగంగా బైకుపైన వస్తూ అదుపుతప్పి కరెంటు స్తంభానికి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.హెబ్బాళ్ ట్రాఫిక్ పోలీసులు కేసు దాఖలు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మృతి చెందిన యువకులలో ఒకడి వద్ద నలుకు కత్తి వేలాడుతుండటంతో ఈ ఇద్దరు యువకులు బైకుపైన చోరీలు చేసే గ్యాంగుకు చెందిన వారుగా పోలీసులు అనుమానించారు.మరిన్నివివరాలు తెలియాల్సిఉంది.

## కర్ణాటక కోస్తా తీరంలో 19వరకు భారీ వానలు

- చేపలవేటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరికలు

ఉడుపి,అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటక కోస్తా తీరంలోని మంగళూరు ఉడుపి,ఉత్తరకన్నడ జిల్లాలో ఈనెల 19వరకు భారీ వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు గురువారం హెచ్చరికలు జారీ చేశారు.ఈ మూడుజిల్లాల్లో సముద్రంలో చేపలవేటకు వెళ్లవద్దంటూ జాలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో అనేక వేల జాలర్లు తమ పడవలను ఒడ్డుకు తీసుకువచ్చి జెట్టీల్లో నిలిపి ఉంచారు.

## రాయచూరు విశ్వవిద్యాలయానికి మహర్షి వాల్మీకి పేరిట నామకరణం

- సిఎం ప్రకటింపు



బెంగళూరులో జరిగిన వాల్మీకి మహర్షి జయంతి సభలో పాల్గొన్న సిఎం సిద్దరామయ్య.

బెంగళూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

రాయచూరు విశ్వవిద్యాలయం ఇకమీదట మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా నామకరణం చేస్తున్నట్లు సిఎం సిద్దరామయ్య ప్రకటించారు. ఆయన గురువారం వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. కర్ణాటకలో అన్ని ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు మహర్షి వాల్మీకి పాఠశాలలుగా నామకరణం చేస్తున్నట్లు సిద్దరామయ్య చెప్పారు. అభిజ్ఞాన శాకుంతలం రాసిన కాళిదాస కవి కురుబ సముదాయంకు చెందిన వ్యక్తి,మహాభారతం రాసిన వేదవ్యాసుడు బెస్త సముదాయానికి చెందిన వ్యక్తి.రామాయణం రాసిన మహర్షి వాల్మీకి బోయసముదాయానికి చెందినవారు.ఈ మహనీయులు అబ్బిన అక్షర జ్ఞానం వలన మహత్తరమైన రచనలు చేసి మహనీయులు అయ్యారని చెప్పారు.వెనుకబడిన దళిత సముదాయాలకు అక్షర జ్ఞానం కల్పిస్తే ఎలాంటి విజయాలు సాధిస్తారనేది ఈ మహనీయుల విషయంలో రుజువైంది.కర్ణాటక సర్కారు పేదల కోసం తన శక్తిని వినియోగిస్తుంది.పేదలకు అన్ని రకాలుగా అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తుందని చెప్పారు.కార్యక్రమంలో పలువురు మంత్రులు వాల్మీకి అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## చిక్కోడి జిల్లాను ఏర్పాటు చేయాలి

- ఎంఎల్ఎ గణేశ్ హుక్కెరి

చిక్కోడి (బెళగావి జిల్లా ),అక్టోబర్ 17,ప్రభాతవార్త ప్రతినిధి

పరిపాలన సౌలభ్యం కోసం బెళగావి జిల్లాను విభజించి కొత్తగా చిక్కోడి జిల్లాను ఏర్పాటుచేయాలని గురువారం చిక్కోడికు చెందిన పలు ప్రజాసంఘాలు, శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు.ఈమేరకు చిక్కోడి ఎంఎల్ఎ గణేశ్ హుక్కెరి ఇవాళ మీడియాతో మాట్లాడుతూ మాకు కొత్త జిల్లాను ఏర్పాటుచేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు.ప్రతీ పనికి దూరంగా ఉన్న బెళగావిపైన ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.ముఖ్యమంత్రికి ఈ ప్రాంతం ప్రజలు పలుసార్లు మనవి చేశామని ఇవాళ మరోసారి సిఎం చిక్కోడి జిల్లా ఏర్పాటు గురించి ఒక ప్రకటన చేయాలని కోరారు.

## చాబాలలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

-చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసిన సర్పంచ్



వాల్మీకి విగ్రహానికి పూలమావేసి పూజలు నిర్వహించిన సర్పంచ్ మల్లెల జగదీష్ తదితరులు

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి సర్పంచ్ మల్లెల జగదీష్, ధర్మపురి సర్పంచ్ బిందెల సోమశేఖర్‌రెడ్డి సిబ్బంది పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, చంద్రకళ, వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ కళ్యాణి, ఆరోగ్య కార్యకర్త ఇందిరమ్మ, మహిళా పోలీస్ అరుణ, స్థానికులు రామాంజినేయులు, జైరాముడు తదితరులు పాల్గొన్నారు.

## 21న ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సమావేశం

- పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం ఈనెల 21న సోమవారం ఉదయం 11 గంటలకు సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పంచాయతీ సమావేశానికి పాలకవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

## రీ సర్వేపై అవగాహన కల్పించాలి

-సంయుక్తకలెక్టర్ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 17, ప్రభాతవార్త



జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

జిల్లాలో భూముల రీ సర్వే అయిన గ్రామాలలో శుక్రవారం నుండి గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ నుండి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాలో గ్రామ సభలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఇదివరకే జిల్లాలో వివిధ మండలాలల్లో 161 గ్రామాల యందు భూముల రీ సర్వే జరిగినందున ప్రణాళికబద్ధంగా షెడ్యుల్‌ను ఆయాగ్రామాల్లో ప్రజలకు తెలియజేసే విధంగా టాంటాం వేయించాలని ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది సర్వేయర్లు సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, ఈనెల 18 నుండి నవంబర్ 04వ తేది వరకు సభలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గ్రామ సభల్లో అన్నిరకాల భూ సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించాలని, అలాగే రీ సర్వేతో నష్టపోయిన రైతులు ఫిర్యాదు చేస్తే క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి తదుపరి చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. భూముల కొలతలు,1బిసమస్యలు, తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి శాంతిబాయి, ఆర్‌డిఓలు,మండల తహశీల్దార్లు, సర్వేయర్లు, విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## వసంతపురం, చింతలపల్లి గ్రామ పంచాయితీల్లో పల్లె పండుగ వారోత్సవాలు

ధర్మవరం రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యాలు




మండల పరిధిలోని వసంతపురం చింతల పల్లి గ్రామ పంచాయితీలో గురువారం స్థానిక గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి మండల ప్రజా పరిషత్ అధికారి సాయిమనోహర్ ఆధ్వర్యంలో పల్లె పండుగ గ్రామ పంచాయితీ అట్టహ్యాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ సాయి మనోహర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేయడంతోపాటు, మౌలిక వసతులు కల్పించి, వ్యక్తిగత ఆస్తులు ఏర్పాటు చేయుట వలన ఆర్థిక అభివృద్ధి చేయడం, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు. ఉపాధిహామీ ద్వారా చాలా రకాల పనులు ఉన్నాయని వాటన్నింటినీ మండలంలోని గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పండ్ల తోటల పెంపకం, వ్యక్తిగత సోకుపిట్లు, కమ్యూనిటీ సోకుపిట్లు, మట్టి, సిమెంట్‌రోడ్లు, పంట కాలువలు పునరుద్దరణ, పశువుల షెడ్లు, మల్బరీ షెడ్లు నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాల్లో వాన నీటి సంరక్షణ పనులు లాంటివి విరివిగా చేపడుతామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో భాగంగా వసంతపురంలో ఏర్పాటు చేసిన రూఫ్ టాప్ హార్వెస్టింగ్ పనిని జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ అనిల్‌కుమార్‌రెడ్డి, టిఎ భారతి, ఎఫ్ఏ కిష్టయ్య, పురుషోత్తం నాయకులు, శంకరయ్య, గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ఆదర్శాలను అందరూ అలవర్చు కోవాలి

- పావగడ మున్సిపల్ ఛైర్మన్ రాజేష్

పావగడ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



వాల్మీకి మహర్షి జయంతోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రాజేష్

విశ్వకవి వాల్మీకి మహర్షి ఆదర్శాలను అందరూ అలవర్చుకుని పాటించి ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉత్తమ వ్యక్తిత్వాన్ని అందరూ అలవర్చు కోవాలని పావగడ మున్సిపల్ ఛైర్మన్ పిహెచ్ రాజేష్ తెలిపారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి జయంతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో అందరూ విద్యావంతులు కావాలని అప్పుడే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఇటువంటి మహనీయుల జయంతోత్సవాలను జరుపుకోవడంతోపాటు వారి ఆదర్శాలను కూడా అలవర్చు కోవాలని మరొకసారి గుర్తు చేశారు. పాలేగార్ లోకేష్ మాట్లాడుతూ.. భారత దేశ:లో శ్రీరాముని, హనుమంతుని దేవస్థానాలు ఎక్కడ నిర్మిస్తారో అక్కడ వాల్మీకి మహర్షి దేవస్థానాన్ని కూడా నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరదరాజులు, ఈఓ జానకీరామ్, జడ్పి ఏఈఈ సురేష్, ఎస్సై గురునాథ్, తాలూకాలోని వివిధ శాఖల అధికారులతోపాటు డాక్టర్ ఓంకారనాయక, ఆనందనాయక, చిత్తగానహళ్లి చంద్రు పాల్గొన్నారు.

## ప్రపంచానికి నైతిక విలువలు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి

- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు, అక్టోబర్ 17,ప్రభాతవార్త



మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

ప్రపంచ మానవాళికి నైతిక విలువలు అంటే ఏమిటో తెలియజెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిపే ర్కొన్నారు. గురువారం మండలకేంద్రమైన కొత్తచెరువులోని బుక్కపట్నం రహదారిలో గల వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్లెకు వాల్మీకి సంఘం నాయకులు బాణాసంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆశ్వియుజ పౌర్ణమినిపురస్కరించుకొని వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నారికేళంసమర్పించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం పల్లె మాట్లాడుతూ, వాల్మీకి జయంతినిరాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని యువనేత నారాలోకేష్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు ఈ రోజు రాష్ట్ర పండుగగా వాల్మీకిజయంతిని నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. కుటుంబం ఎలా ఉండాలో రామాయణం ద్వారా వాల్మీకి మహర్షి చాటిచెప్పారని,ఆయన ఏ కులానికో, మతానికి చెందిన వారు కాదని,అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో కట్టెల డిపో భాస్కర్, బండ్లపల్లి రాజు, వాల్మీకి శీన, కన్వీనర్లు ఓలిపి రామకృష్ణ, గార చలపతి, వడ్ల చంద్ర, జయచంద్ర, వాల్మీకి పెద్దన్న, మాజీ సర్పంచ్‌లు శివప్రసాద్, మాణిక్యం బాబా, మాజీజడ్పిటిసి లక్ష్మినారాయణ, కాంట్రాక్టర్ బారాపురం లక్ష్మినారాయణ, రఘుపతి, వడ్లచంద్ర, డీలర్‌కేశప్ప, వాల్మీకి నాయకులు, తెదేపా జనసేన, బిజెపినాయకులు పాల్గొన్నారు.

### మండల వ్యాప్తంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

కొత్తచెరువు మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో వాల్మీకి జయంతి ఉత్సవాలను ప్రజలు ఘనంగానిర్వహించుకున్నారు. ముఖ్యంగాకొడపగానిపల్లి, పోతులకుంట, బైరాపురం క్రాస్, ఇరగంపల్లి, మైలసముద్రం, కె.లోచర్ల తదితర గ్రామాలలో వాల్మీకుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

## అనారోగ్యంతో ఎలక్కుంట్ల మాజీ సర్పంచు మృతి

కనగానపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మృతదేహానికి నివాళులు అర్పించిన పరిటాల శ్రీరామ్

మండల పరిధిలోని ఎలక్కుంట్ల పంచాయితీ మాజీ సర్పంచు లక్ష్మినారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ పరిటాల శ్రీరామ్ మృతుని స్వగ్రామమైన నెమలివరం గ్రామానికి గురువారం వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి మీ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. శ్రీరామ్ వెంట టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ బిల్లే ఈశ్వరయ్య, మాజీ సర్పంచు గరుగు పరమేశప్ప, టిడిపి నాయకులు నెట్టం వెంకటేషులు, రాజకృష్ణయాదవ్, తూముచెర్ల హరి, బిల్లే దామోదర్, లెక్కల ముత్యాలప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## త్రాగునీటి పైప్‌లైన్ లీకేజీ కాకుండా చూడండి

- జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:



జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

జిల్లాలో ఎక్కడా కూడా త్రాగునీటి పైప్‌లైన్ లీకేజీ కాకుండా చూడాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నందు కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టం జరిగి ఉంటే నివేదికలు సిద్ధం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, శానిటేషన్, సీజన్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, తదితర అంశాలపై కలెక్టర్ దిశ నిర్దేశ్యం చేశారు. ప్రజలకు అతిసార బారిన పడకుండా విస్తృతంగా అవగాహనకల్పించాలని, అందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. డయేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులు, పంచాయతీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా విభాగాల అధికారులు గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు వైద్య సేవలపై రోజూ నివేదిక అందజేయాలని ఆదేశించారు. త్రాగునీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యతపై నివేదిక అందజేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యతపై నివేదికలు అందజేయాలని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి పైపులు లీకేజీనిముందుగా గుర్తించి తగు మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. అమరాపురం, ధర్మవరం, ఆముదాలకుంట, పెనుకొండ, చెరువులోఓ నీటి సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో ఎన్.ఎస్.గేట్, పుట్టపర్తి, ధర్మవరం, వెల్దుర్తి, మడకశిర, అగళి మండలాల ప్రధాన కేంద్రాలలో కల్వర్టుల పనులు పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. హౌసింగ్,వ్యవసాయ అనుబంధ రంగాల అధికారుల పర్యవేక్షణలో ఆస్తి నష్టంపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలన్నారు. డిపిఓ ఆధ్వర్యంలో శానిటేషన్‌పై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, 104,102,108 వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. డిసిహెచ్ఓ ఆధ్వర్యంలో 10 పడకలు ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎప్పకప్పుడు సంబంధిత ఆర్‌డిఓలు భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా, నదీ పరివాహక ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓలు ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, జిల్లా వైద్యాశాఖ అధికారి, డిసిహెచ్ఓ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, డిఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు మార్గదర్శి వాల్మీకి మహర్షి

- జిల్లాసంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 17, ప్రభాతవార్త



మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

నేటి తరానికే కాకుండా, భావితరాలకు మహర్షివాల్మీకి జీవితం మార్గదర్శక మని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పుట్టపర్తి పట్టణంలోని సాయి అరామం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పుట్టపర్తి ఆర్‌డిఓ సువర్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నిర్మల జ్యోతి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, మాజీ మున్సిపల్‌ఛైర్మన్, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు పి.సి.గంగన్న, సీనియర్ జర్నలిస్టు పుల్లయ్య, వాల్మీకి సంఘం నాయకులు సుబ్బరాయుడు, బోయరామాంజినేయులు, కవి ఉద్దండం చంద్రశేఖర్, గంగిరెడ్డిపల్లి గంగాద్రి, సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక, మానవీయ విలువలు,జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. రామాయణ కావ్యం ఆదర్శనీయమని, సమాజంలో ప్రతి ఒక్కరికీ పారాయణ గ్రంథమన్నారు. సుమారు 24 వేల శ్లోకాలు రచించడం అనితర సాధ్యమని,సమాజ శ్రేయస్సుకు, సమ సమాజ స్థాపనకు మహర్షి వాల్మీకి చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదన్నారు. ఆర్‌డిఓ సువర్ణ మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి ఆలోచన విధానం ఎంతో గొప్పదని, పాడింత్యం వల్లనే ఆ నాడు సామాన్యుడైన రత్నాకరుడు వాల్మీకి మహర్షిగా కీర్తించబడ్డారన్నారు. అనంతరం పలువురు వక్తలు వాల్మీకి మహర్షి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల విద్యార్థినీ అంబిక వాల్మీకి మహర్షి జీవిత చరిత్రపై ఉపన్యశించారు. అలాగే విద్యార్థులు షాఫియా, సంపూర్ణ చేసిన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు అలరింపజేశాయి. డైట్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి కుమార్ రాజ్ మహర్షి వాల్మీకి వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా సంయుక్తకలెక్టర్ అభినందించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

బుక్కపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



రథోత్సవంలో పాల్గొన్న వాల్మీకి సంఘం నాయకులు

మండల కేంద్రమైన బుక్కపట్నంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని వాల్మీకి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం, రథోత్సవకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని కొత్తకోట, అగ్రహారం, సిద్ధరాంపురం, కృష్ణాపురం, తదితర గ్రామాలలో వాల్మీకి విగ్రహాలకుప్రత్యేక పూజలునిర్వహజంచి జయంతివేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, వాల్మీకి సంఘం నాయకులతో పాటు టిడిపి, జనసేన, బిజెపి కూటమినాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామాయణం ద్వారా ధర్మాన్ని చాటిచెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి -ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

రామాయణ ఇతిహాస గ్రంథం ద్వారా ధర్మాన్ని చాటిచెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంనందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, భారత దేశం గొప్పతనాన్ని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తులను మనం సదా స్మరించుకోవాలన్నారు. వాల్మీకి మహర్షి జయంతి జరుపుకోవడం ఎంతో గొప్పదని, ఆయనజీవితం, రచనలు, కావ్యాలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి విజయ్‌కుమార్, ఎఓ సుజాత, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐ ఇందిర, సిసి రాఘవేంద్ర, ఆర్‌ఐలు వలి, చంద్రశేఖర్, డిపిఓ, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 17-10-2024 PM 10:20 Page 1



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

అగళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి

రామాయణాన్ని రచించిన వాల్మీకి జయంతి వేడుకలను అగళి మండలంలో వాల్మీకి సోదరులతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఘనంగా జరుపుకున్నారు. అగళి కెజిఏ గుప్తా కళాశాలలో కార్యదర్శి శ్రీనివాస్‌తోపాటు ప్రిన్సిపాల్ రఘురామ్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. అదే విధంగా తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సుబ్బారావు ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. అదే విధంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైతం వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ ఎంపిపి నరసింహప్ప తదితరులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వాల్మీకి సోదరులు ఏర్పాటు చేసిన చిన్నపాటి విందులో నాయకులు పాల్గొన్నారు. వాల్మీకి ఒకప్పుడు చోరీలకు పాల్పడుతూ సంఘంలో పేరు ప్రఖ్యాతలు లేని వ్యక్తిగా ఉ న్నారు. అతని ముందు పేరు రత్నాకర్. వాల్మీకి రామరామ అంటూ చివరికి వాల్మీకి రామాయణాన్ని రచించి సమాజానికి ఆదర్శ ప్రాయుడుగా నిలిచారు. అతని అడుగు జాడల్లో నడవాల్సిన అవసరం ఉందని, జడ్పిటిసి ఉమేష్ అన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ధర్మవరం రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ నగర్‌లో గల ప్రధాన శాఖ గ్రంథాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో పాఠకులు, సిబ్బంది నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి వాల్మీకి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వాల్మీకి సంస్కృతి భాష మొదట కవి అని, కోలారు నగరంలో వాల్మీకి జయంతి తొలి జీవితం వాల్మీకి ఒక హైవే డెకిట్ అని నమ్ముతారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా హిందూ సమాజం గొప్పరుషికవి అని రామాయణాన్ని రచించిన మహర్షి అని, ఈరోజుకుకూడా మనంగొప్పగా చెప్పుకుంటున్నామని తెలిపారు. ఈరోజును ప్రగత్‌దివాసుగా కూడాపాటించడం జరుగుతుందని తెలిపారు. వాల్మీకిఅడుగుజాడల్లో అందరూనడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివమ్మ, సత్యనారాయణ, రమణనాయక్ పాఠకులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరంకు రాక

ధర్మవరం రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ధర్మవరం శాసనసభ్యులు రాష్ట్ర వైద్య, విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేటి నుంచి రెండు రోజులపాటు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**మంత్రి పర్యటన వివరాలు ఇలా..** మంత్రి పర్యటనలో భాగంగా 18న నియోజకవర్గంలోని ముదిగుబ్బలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ, గ్రామ సభల్లో మంత్రి పాల్గొన్నారు. తాడిమర్రి మండలం ఏకపాదం పల్లి పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో పాల్గొననున్నారు. ఇదే రోజే బత్తలపిల మండలం మల్యవంతం గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభించనున్నారు. గ్రామంలో నిర్వహించే పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. 19వ ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లు ప్రారంభిస్తారు. ఇదే రోజే గ్రామంలో సిసి రోడ్లు, భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభిచనున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శ

రామగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


మృత దేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మండలంలోని ఆర్.కొత్తపల్లి గ్రామానికి చెందిన రామగిరి క్లస్టర్ ఇన్‌చార్జ్ టిడిపి నాయకుడు శివకుమార్ తల్లి నారాయణమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామానికి వెళ్లి నారాయణమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పరమేశ్వరను పరామర్శించారు. ఆమె వెంట టిడిపి నాయకులు పరందామ యాదవ్, పేపర్ శీన, మనోహర్, నగేష్‌లు ఉన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రామగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


రామగిరిలో జ్యోతులు, బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

మండలంలో పలు గ్రామాలలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో వాల్మీకి సోదరులు, మహిళలు వాల్మీకి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతులు, భోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి ఆదర్శంగా తీసుకుని మనమందరం ముందుకు సాగాలని వాల్మీకి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. వాల్మీకి మహర్షి అందరి వాడని ఆయన రామాయణాన్ని రచించి భక్తులలో దేవుడయ్యారన్నారు. శ్రీహరిపురంలో కుంటిమద్ది, పోలేపల్లి, రామగిరి, పేరూరు తదితర గ్రామాలలో వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

## రహదారులను పరిశీలించిన ఆర్ అండ్ బి డిఈ

గుడిబండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త


కల్వర్టును పరిశీలిస్తున్న ఆర్ అండ్ బి డీఈ జగదీష్ గుప్తా

మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులలో తెగిపోయిన కల్వర్టులను రహదారులను ఆర్ అండ్ బి డీఈ జగదీష్ గుప్తా తమ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొంకల్లు క్రాస్ నుండి ఇటికేపల్లి గ్రామం వదరకు అలాగే జమ్మలబండ నుంచి రొళ్ల వెళ్లే రహదారులను పరిశీలించి తెగిపోయిన కల్వర్టులను పరిశీలించారు. వీరి వెంట కాంట్రాక్టర్ జయప్ప, ఆర్ అండ్ బి ఏఈ నరసింహమూర్తి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉషాశ్రీ చరణ్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి

పెనుకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:


వాల్మీకి నివాళులర్పిస్తున్న పట్టణ కన్వీనర్ నరసింహులు, వైసీపీ నాయకులు

పట్టణంలో గురువారం మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని బోయగిరిలో నెలకొన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో పార్టీ పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సమాజానికి అవసరమయ్యే రామాయణ గ్రంథాన్ని అందించడం మన దేశ ప్రజల అదృష్టంగా బావించాలన్నారు. రామాయణంలోని నీతులను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సత్తార్‌వలీ, సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సునీల్‌కుమార్, కౌన్సిలర్లు సద్దాం, శేషాద్రి, నాయకులు బోయ బాబు, గణేష్, క్రిష్టప్ప, శ్రీరాములు, యాసిన్, కిరణ్, జయశంకర్‌రెడ్డి, కొండల రాయుడు, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణ, వెంకటేష్, బోయ రాములు పాల్గొన్నారు.

## సి.సి రోడ్డుకు భూమి పూజ

మడకశిర అక్టోబర్ 17 ప్రభాతవార్త;


సిసి రోడ్డుకు భూమి పూజ చేస్తున్న తేదేపా నాయకులు

మడకశిర శాసన సభ్యులు ఎం.ఎస్. రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాలమేరకు గురువారం మడకశిర మండలం యు.రంగాపురం, గొండువుల, కదిరేపల్లిలలో పల్లె పండుగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పల్లె పండుగ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప సిసి రోడ్లకు భూమి చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ కరియప్ప, మాజీ సర్పంచ్ నారాయణ, ఏపిఓ శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్నుల సేకరణ పెంచండి

**- సిబ్బందికి సూచించిన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్**


మాట్లాడుతున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

ధర్మవరం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ధర్మవరం మున్సిపాలిటీలో పన్నుల సేకరణ వేగవంతం చేయడంతోపాటు ఆస్తి పన్ను ఆదాయాన్ని పెంచాలని ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ సిబ్బందికి సూచించారు. గురువారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, ఆర్ఐలు,సచివాలయాల అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీలతో ఆస్తి పన్ను, నీటి పన్ను సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రధానంగా పట్టణంలో ఇటీవల కాలంలో తక్కువ అంచనా వేసిన ఆస్తులను గుర్తించేందుకు సర్వేనిర్వహజంచాలని దాంతోపాటు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆస్తిపన్ను పెంచే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సిబ్బందికి సూచించారు. మున్సిపాలిటీ ఆదాయ లీకేజీని నిరోధించేందుకు పన్నులు విధించాలని అంతేకాకుండా పన్ను సేకరణ సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు. ఆన్‌లైన్ పన్ను సేకరణను సరళతరం చేయడంలో సిబ్బంది శ్రద్ధ చూపాలని తెలిపారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడంతో మున్సిపాలిటీ ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించడంలో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలం చెల్లిన బ్యాళ్లు సరఫరా..

మడకశిర టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రంలో కాలంచెల్లిన కందిబ్యాళ్లను లబ్దిదారులకు పంపిణీ చేసిన దృశ్యం

రొళ్ల మండల పరిధిలోని ఆవినకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం కాలం చెల్లిన బ్యాళ్లు సరఫరా చేస్తుండగా గుర్తించిన స్థానిక తేదేపా, కూటమి నాయకులు వెంటనే ఐసిడిఎస్ సూపర్‌వైజర్, రెవెన్యూ అధికారులకు సమాచారాన్ని అందించి నిలుపుదల చేశారు. గత సంవత్సరం డిసెంబర్ నెలకు చెందిన కందిపప్పు డీలర్ దయానంద రేషన్ షాపు ద్వారా అంగన్వాడీ కార్యకర్తకు అందించారు. చిన్నానరులకు, బాలింతలకు, గర్భవతులకు రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా అందిస్తున్న కందిపప్పు డిసెంబర్ 2023 తేది నాటికి సరఫరాచేయాల్సిన కందిపప్పును గురువారం చిన్నారులకు, బాలింతలకు, గర్భవతులకు సరఫరా చేస్తుండగా గుర్తించిన స్థానిక నాయకులు వెంటనే అధికారులకు సమాచారం అందించడంతో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రెవెన్యూ సిబ్బంది వచ్చి నాసిరకంగా సరఫరా చేసిన కందిపప్పు నిలిపివేస్తూ ఉన్నతాధికారులకు నివేదికను పంపారు. ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి బాధితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మంజునాథరావు, విఆర్ఓ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సన్నమ్మ, తేదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి, మాజీ ఎంపిపి కిష్టప్ప, నాయకులు దాసప్ప, హనుమంతనాయక్, మారన్న, బద్రినాయక్, క్లస్టర్ ఇన్‌చార్జ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి అందరికీ ఆదర్శ ప్రాయుడు

**- మండల టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య**

కనగానపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వాల్మీకి మహర్షి లోకానికి ఆదర్శ ప్రాయుడని టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ యాతం పోతులయ్య మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి రామాయణం రచించి గొప్ప కవిగా పేరు పొందారని అలాంటి వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో వాల్మీకి బోయ కులస్తులు ఆయన అడుగుజాడల్లో నడిచి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనిల్‌కుమార్, టిడిపి నాయకులు సుధాకర్‌నాయుడు, పాతపాళ్యం రాజా కృష్ణ యాదవ్, టిడిపి నాయకులు, వాల్మీకి బోయ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ధర్మవరం, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ప్రాంతంలో ఏర్పాటుచేసిన వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సంఘం నాయకులు బోయ రవిచంద్ర, సాకే మద్దిలేటి, టిడిపి సీనియర్ నాయకుడు దాడితోట కిష్టప్ప( బొట్టు కిష్టప్ప) నాగులయ్య, సాయి మాట్లాడుతూ.. వాల్మీకుల ఆరాధ్య దైవం వాల్మీకి మహర్షి అని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరునడవాలని తెలిపారు. వాల్మీకివిగ్రహానికి పూజలు నిర్వహించి, వాల్మీకి నాయకులందరూ పూలమాలలతో వాల్మీకికి నివాళులుఅర్పించారు. ధర్మవరం వైపు సత్యం వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి హహర్షి లక్ష్యమని తెలిపారు. మానవుడి జీవితాన్ని ఆదర్శవంతంగా చేసే కుటుంబ రాజకీయ ధర్మాలను ఎన్నింటినో రామాయణంలో పొందుపరచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టు కృష్ణ, జింకల రాజన్న,చిన్న వీరప్ప, మహేష్, రమేష్ లింగప్ప, చీమల రామాంజి, చీమల సూరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సహకార సంఘాల రికార్డుల కంప్యూటరీకరణ..!

**- నెలాఖరులోగా పూర్తి చేయడానికి కొనసాగుతున్న కసరత్తు**
**- కంప్యూటరీకరణకు డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్‌ఓల నియామకం**
**- వాణిజ్య బ్యాంకుల తరహాలో లావాదేవీలకు సన్నాహాలు**

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త


రికార్డులను కంప్యూటరీకరణ చేస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో (పీఏసీఎస్) రికార్డుల కంప్యూటరీకరణ శరవేగంగా కొనసాగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మొదలైన కంప్యూటరీకరణ ప్రక్రియ ఈనెలాఖరులోగా పూర్తి చేయడానికి ముమ్మర కసరత్తు కొనసాగుతోంది. 1964లో సహకార వ్యవస్థ అందుబాటులోకి వచ్చినా 1987 ఏప్రిల్ 1 నుంచి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పడ్డాయి. అయితే నాటి నుండి నేటి వరకు సహకార సంఘాల్లో రికార్డుల నిర్వహణ రాతమూలకంగానే (మ్యానువల్‌గా) జరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం పీఏసీఎస్‌లను కంప్యూటరీకరించి వాణిజ్య బ్యాంకుల తరహాలో రైతులకు సేవలు అందించాలని నిర్ణయించింది. దీంతో దాదాపు 9 నెలలుగా రికార్డుల కంప్యూటరీకరణ కొనసాగుతోంది. అయితే ఇటీవలి కేంద్ర ప్రభుత్వం ఈనెలాఖరులోగా రికార్డుల కంప్యూటరీకరణ పూర్తి కావాలని గడువు విధించిన క్రమంలో ప్రక్రియ వేగం పుంజుకుంది. ఉరవకొండ మండలంలో ఉరవకొండ పీఏసీఎస్‌తోపాటు మండల పరిధిలోని ఆమిద్యాలలో మరొక పీఏసీఎస్ పనిచేస్తోంది. కంప్యూటరీకరణ కోసం ఇటీవల ఒక పీఏసీఎస్‌కు ఇద్దరేసి చొప్పున డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలను అధికారులు నియమించారు. ఉరవకొండ పీఏసీఎస్ పరిధిలో ఉరవకొండ, లత్తవరం, లత్తవరం తండా, షేక్షానుపల్లి, షేక్షానుపల్లి తండా, వెలిగొండ, నింబగల్లు, కోనాపురం, రాచర్ల, రాచర్ల తండా గ్రామాలు ఉండగా 7,470 మంది సభ్యులు ఉన్నారు. ఆమిద్యాల పీఏసీఎస్ పరిధిలో చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, మోపిడి, ఆమిద్యాల, రాకెట్ల, పి.కౌకుంట్ల, సి.కౌకుంట్ల, వై.రాంపురం, మైలారంపల్లి, రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసాపురం, మూలగిరిపల్లి గ్రామాలు ఉండగా 9,460 మంది సభ్యులు ఉన్నారు. కంప్యూటరీకరణలో భాగంగా ప్రతి సభ్యుడి వివరాలను కేవైసీ చేసి లావాదేవీలను ఆన్‌లైన్ చేస్తున్నారు. పీఏసీఎస్‌లో కంప్యూటరీకరణ పూర్తి అయితే పారదర్శకంగా రుణాల లావాదేవీలు జరగనున్నాయి.

## గవిమఠానికి సహాయ కమీషనర్‌ను నియమించరా..?!

**-సాధారణ బదిలీల్లో చిత్తూరు జిల్లా ఏసీగా బదిలీ అయిన కె.చిట్టెమ్మ**
**-ఇంచార్జ్ ఏసీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా ఏసీ**

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త


గవిమఠంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యాలయంలో ఖాళీగావున్న సహాయ కమీషనర్ కుర్చీ

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లోనే ప్రసిద్ధి గాంచిన ఉరవకొండ గవిమఠ సంస్థానంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యాలయంకు సహాయ కమీషనర్‌ను నియమించకపోవడం విమర్శలు వినిపిస్తున్నాయి. వేల ఎకరాల భూములు, వందలకోట్ల రూపాయల ఆస్థులు కల్గిన గవిమఠ సంస్థానానికి సమర్థులైన సహాయ కమీషనర్, మేనేజర్‌ను నియమించకుండా జిల్లా సహాయ కమీషనర్ ఆదికేశవనాయుడుకే అదనపు బాధ్యతలు అప్పగించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మఠం సహాయ కమీషనర్‌గా ఉన్న కె.చిట్టెమ్మ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో చిత్తూరు జిల్లా సహాయ కమీషనర్‌గా బదిలీ అయ్యారు. అయితే ఆమె స్థానంలో ఎవరినీ నియమించకుండా జిల్లా ఏసీకే దేవాదాయశాఖ ఉన్నతాధికారులు అవనపు బాధ్యతలు అప్పగించారు. కె.చిట్టెమ్మ 2022 జనవరి 22న ఇక్కడ సహాయ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగానే విధులు నిర్వహించినా ఇక్కడ పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించకపోవడంతో విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే అనారోగ్య సమస్యలతో ఆమె వరుసగా దాదాపు 4 నెలలపాటు సెలవులో ఉండగా సాధారణ బదిలీల్లో చిత్తూరు ఏసీగా బదిలీ అయ్యారు. ఇక్కడ రెగ్యూలర్ సహాయ కమీషనర్‌ను నియమించకపోవడంతో పాలనా పరమైన ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది. దేవాదాయశాఖ ఉన్నతాధికారులు సమర్థులైన అధికారులను ఇక్కడ సహాయ కమీషనర్‌గా నియమించాలని మఠం భక్తులు కోరుతున్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి విగ్రహం ఊరేగింపులో పాల్గొన్న వాల్మీకులు

నియోజకవర్గ కేంద్రమెన ఉరవకొండ పట్టణంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా జరిగింది. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బోయ వాల్మీకులు స్థానిక చెరువుకట్ట సుంకలమ్మ గుడి వద్ద నుండి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని కొలువుదీర్చి పూజలు నిర్వహించిన అనంతరం డప్పు వాయిద్యాల నడుమ, బాణాసంచా పేల్చుతూ దారిపొడవునా కేరింతలు కొడుతూ క్లాక్‌టవర్ కూడలి మీదుగా వాల్మీకి కళ్యాణ మండలం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలోని వాల్మీకి ఆలయంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రామాయనాన్ని 24,000 శ్లోకాలు, ఏడు ఖండాలతో రచించారన్నారు. ఆది కవిగా గౌరవింపబడిన మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, బి.సి.మారెన్న, హనుమంతు, లాయర్ శీనప్ప, లాయర్ చిన్నరాయుడు, బి.సి.మారెన్న, ఇంద్రావతి సురేంద్ర, ఆమిద్యాల ఆనంద్, ఇంద్రావతి సుధాకర్, రాజగోపాల్ ఇంద్రావతి ఓబులేసు, చీకలగుర్కి ఉమాపతి, శివప్రసాద్, గురికాల బాలాజీ, ఓబుల్‌రెడ్డి, ఉండబండ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

గుంతకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి

పట్టణంలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. టిడిపి, వైకాపా, బిజెపి నాయకులు పాతగుంతకల్లులోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి మాజీ ఎమ్మెల్యేలు వెంకటరామిరెడ్డి, జితేంద్రగౌడ్, టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, బండారు ఆనంద్, బిఎస్ కృష్ణారెడ్డి, పత్తి హిమబిందు, గుమ్మనూరు వెంకటేష్, బిజెపి నాయకులు వడ్డే రమేష్, కొలిమి రామాంజినేయులు, జనసేన నాయకులు వాసగిరి మణికంఠ, తదితరులు పాల్గొని వాల్మీకి మహర్షి బోధనలను కొనియాడారు.

## నేటి సబ్సిడీ పప్పుశనగ విత్తనాలు పంపిణీ

గుంతకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రబీ సీజన్‌కు సంబంధించి సబ్సిడీ పప్పుశనగ విత్తనాలను శుక్రవారం నుండి పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారిని స్వాతి గురువారం తెలిపారు. గుంతకల్లు రైతులకు సంబంధించి స్థానిక మార్కెట్‌యార్డు, దోనిముక్కల రైతులకు అక్కడి రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్వింటా పప్పుశనగ విత్తనాలు 9400 రూపాయలు కాగా 25 శాతం సబ్సిడీతో ప్రభుత్వం 7050 రూపాయలకు అందిస్తుందన్నారు. అర ఎకరం వున్న వారికి ఒక బ్యాగు, ఎకరం వున్న వారికి రెండు బ్యాగులు, 1 నుండి 1.5 ఎకరాలు వున్న వారికి 3 బ్యాగులు, 2 ఎకరాలు వున్న వారికి 4 బ్యాగులు, 3 ఎకరాలు వున్న వారికి 6 బ్యాగులు, 4 ఎకరాలు వున్న వారికి 8 బ్యాగులు, 5 ఎకరాలు వున్న వారికి 10 బ్యాగులు అందించడం జరుగుతుందన్నారు. విత్తనాలకు వచ్చే రైతులు పట్టాదారుపాసుపుస్తకం, ఆధార్‌జెరాక్స్, మొబైల్‌ఫోన్ తీసుకరావాలని ఆమె సూచించారు.

## 650 మంది కార్మికులకు రావాల్సిన బోనస్‌కై సిఐటియు ఆందోళన


కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

గోరంట్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గోరంట్ల మండలం బూదిలి వద్ద వున్న సాడిల్స్ సీట్ కవర్ ఫ్యాక్టరీలో దాదాపుగా 650 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి బోనస్ ఇవ్వలేదని వారు సిఐటియు నాయకులకు చెప్పడంతో ఫ్యాక్టరీ వద్దకు సిఐటియు మండల కన్వీనర్ కమల్‌బాష కార్మికులతో కలిసి ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేయడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. గోరంట్ల పోలీసుస్టేషన్‌కు సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల కన్వీనర్ కమల్‌బాష, ఫ్యాక్టరీ యజమాన్యం సిఐ శేఖర్ కార్మిక సమస్యలను వివరించడం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఫ్యాక్టరీలో కారిమకుల పరిస్థితి దారుణంగా వుందని కనీసం భోజనం నాణ్యత కూడా లేకుండా కార్మికులు తింటున్నారని గతంలో భోజనం సరిగా లేదని కార్మికులు ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేయడం జరిగిందని ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతో ఈ పరిస్థితి నెలకొందని అదేవిధంగా స్థానికంగా వున్న కార్మికులకు అతి తక్కువ 9 వేల నుండి 11 వేల వేతనం ఇవ్వడం జరుగుతోందని బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులకు 14 వేల రూపాయలు వేతనం ఇస్తూ స్థానికంగా వున్న కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యం ఒటి కార్మికులకు ఇష్టం లేకుండా ఒటి బలవంతంగా చేయిస్తున్నారన్నారు. ఈ సమస్యలను కూడా సిఐ శేఖర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఫ్యాక్టరీ యజమానికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో పులేరులో సిమెంట్ రోడ్లకు పండుగ

**-అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపిడిఓ నరేంద్రకుమార్**

గోరంట్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త


పల్లె పండుగ కార్యక్రమంలో ఎంపిడిఓ

మండలంలోని గ్రామ పంచాయతీ గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా పంచాయతీ వారోత్సవాలను గురువారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులేరు పంచాయతీ పరిధిలోని ఎస్‌సి కాలనీలో 200 మీటర్ల సిమెండ్ రోడ్డుకు, మరెడ్డిపల్లి గ్రామంలో 100మీటర్ల సిమెంట్‌రోడ్డుకు ఎంపిడిఓ నరేంద్రకుమార్ భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 14 నుండి 20వతేదీ వరకు జరుగు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల ఉపాధి హామీ ఏపిఓ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మస్తాన్, పులేరు పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా వాల్మీకి జయంతి

గుత్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కర్నూల్‌రోడ్డులో వున్న ఆయన విగ్రహానికి టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొండపాడులో వాల్మీకి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా పూలమాల వేసి నివాళులు అర్పించారు. జనసేన కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి బోధనలు సమాజ శ్రేయస్సుకు ఉపకరిస్తాయని వక్తలు పేర్కొన్నారు.

# పండ్లతోటలను పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్

గోరంట్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పండ్లతోటలను పరిశీలిస్తున్న పిడి

గోరంట్ల మండలం కొండావురం పంచాయతీ పరిధిలోని రాగివేకలపల్లి గ్రామంలో గురువారం గ్రామ ఆదర్శ రైతు గంగాధర్‌రెడ్డికి చెందిన చీనీ, దానిమ్మ తోటలను ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు గంగాధర్‌రెడ్డితో పంట దిగుబడికి తీసుకుంటున్న సస్యరక్షణ విధానం, మొక్కల పెంపకానికి తీసుకుంటున్న జాగ్రత్తలు, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతుకు వివరించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణలో శ్రీకృష్ణదేవరాయల పాత్ర అమోఘం

**- శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి వేడుకల్లో చరిత్రకారుడు మైనాస్వామి**

గోరంట్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త



జయంతి వేడుకల్లో చరిత్రకారుడు

సనాతన ధర్మ వ్యాప్తి కోసం విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు విశేషంగా కృషి చేశారని చరిత్రకారుడు మైనాస్వామి అన్నారు. శ్రీకృష్ణదేవరాయల 495వ వర్ధంతి సందర్భంగా గోరంట్లలోని మాధవరాయల ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజయనగర సామ్రాజ్యమంతటా ఆలయాలను నిర్మించడం, విస్తరించడం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ కోసం విజయనగర ప్రభువు ఎంతో పాటుపడ్డారన్నారు. సనాతన ధర్మ సంప్రదాయాలు ఆరించడం ద్వారా ప్రజలు గొప్ప జీవితాలను గడిపారన్నారు. రాయల అనుసరించిన ధర్మతత్వం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయనా్రను. శాసనాల గురించి అందులో అంశాల గురించి సభికులకు తెలియచేశారు. మాధవరాయలు గుడి మహామండపంలో రాయలవారి శాసనాలను చదివి వినిపించారు. శాసనంలో శ్రీకృష్ణదేరాయలు కుమారుడు తిరుమలదేవరాయలు రాజ్యం చేయుచుండగా అని వుండడాన్ని తెలుసుకుని ఆహుతుల ఆశ్యర్యానికి లోనయ్యారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విజయనగర సామ్రాజ్యంలో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లినట్లు చరిత్రకారుడు తెలిపారు. ఉదయగిరి, రాయచూర్ యుద్ధాలు మినహా శ్రీకృష్ణదేవరాయలు పెద్దగా యుద్ధాలకు ఆస్కారం ఇవ్వలేదని ఆయన సైన్యాన్ని రక్షణ పద్ధతులను చూసి శత్రురాజులు యుద్ధాలను విరమించుకున్నారని రాయలుకు సామంతులైన సంఘటనలు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మయ్యగారిపల్లి మాజీ వార్డు మెంబర్ సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యయులు జగదీశ్వర్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, గొల్ల రామప్ప, తాటిమేకలపల్లి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం ఎందరికో ఆదర్శనీయం

**- వేడులకు హాజరైన మంత్రి భర్త వెంకటేశ్వరరావు, సిఐ శేఖర్**



జయంతి వేడుకల్లో వాల్మీకులు

గోరంట్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త

వాల్మీకి జయంతిని అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో గోరంట్ల మండల కేంద్రంలో గురువారం ఘనంగా జయంతి వేడుకలను వాల్మీకి సంఘం నాయకులు పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల బస్టాండ్ వద్ద వాల్మీకి విగ్రహం వద్ద జరిగిన వేడుకలకు మంత్రి భర్త, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరావు, గోరంట్ల సిఐ శేఖర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకి జీవితం ఎందరికో ఆదర్శమన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా పండుగ వాతావరణం కనిపించేలా మామిడితోరణాలు, కొబ్బరిపట్టలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, బాలకృష్ణచౌదరి, నిడిమామిడప్ప, ఉత్తమరెడ్డి, వడిగేపల్లి సర్పంచు నరసింహమూర్తి, వాల్మీకి సంఘం నాయకులు పులేరు నరేష్, బెల్లాలచెరువు చంద్ర, అన్నపూర్ణ ఆదినారాయణ, సుబ్బరాయుడు, ఫాస్ట్‌ఫుడ్ సోమశేఖర్, జీనవాండపల్లి నరేంద్ర, లక్ష్మినారాయణ, కురుమల జయరాం, మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పి.కొట్టాలపల్లిలో కార్డెన్‌సెర్చ్



తనిఖీలు చేస్తున్న దృశ్యం

విడపనకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు మండలంలోని పి.కొట్టాలపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. విడపనకల్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్, సిబ్బంది తనిఖీలు చేశారు. పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్‌మాంగర్స్, రౌడీషీటర్లు, ఇతర రాష్ట్రాల మద్యం, నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లు, పశువుల పాకలు, గడ్డివాముల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను పరిశీలించారు. అగాగే గ్రామంలోని ద్విచక్రవాహనాలు, ఆటోల రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారొద్దని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని సూచించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. సమస్యలు సృష్టించినా ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# పల్లె పండుగ నిధులతో వ్యవసాయ భావులకు రహదారులు

తాడిమర్రి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పల్లె పండుగ కార్యక్రమంలోభాగంగా గురువారం మండల పరిధిలోని చిల్లవారిపల్లి, దాడితోట గ్రామాల్లో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు జరిగాయి. చిల్లవారిపల్లిలో ఎండిఓ రంగారావు ఆధ్వర్యంలో పండ్లతోటల పెంపకానికి వారి తోటకు వెళ్లడానికి రైతులు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే సిసి రోడ్లు, బిటి రోడ్లను మెయిన్ బజార్‌రోడ్లకు అనుసంధానించారు. గోకులం కార్యక్రమంలో భాగంగా పశువులకు షెడ్లను నిర్మించుకోవడానికి నీటిని నిల్వ ఉంచడానికి నీటి కుంటలు నీటిని తరలించడానికి పంట కాలువలకు పూడిక తీత పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పత్తి శివారెడ్డి, వెంకట లక్ష్మి, ఈఓఆర్డి విజయశేఖర్‌నాయుడు, ఏపిఓ సంజీవరెడ్డి, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు. అనేక సంవత్సరాలుగా తోటలకు వెళ్లడానికి రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది పడేవారమని, పల్లె పండుగ ద్వారా రోడ్ల నిర్మాణం చేపట్టడంతో బావుల వద్దకు వెళ్లే రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# సిసి రోడ్లకు భూమిపూజ

విడపనకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



భూమిపూజ చేస్తున్న దృశ్యం

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిసి రోడ్ల నిర్మాణానికి 11.45 లక్షలు, డ్రైనేజి కాలువలకు 21 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ షకీలాబేగం, ఎఒ భాస్కర్‌బాబు, ఉపాధిహామీ ఏపిఒ సంజీవ్‌కుమార్, సర్పంచు చంద్రశేఖర్, టిడిపి నాయకులు సినిమా రామాంజినేయులు, హనుమంతు, డబ్బా రామాంజినేయులు, విద్యా కమిటీ చైర్మన్ బండి శీనా, పంచాయతీ సెక్రటరీ మహబూబ్‌బాష, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

విడపనకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



జూదరులను చూపుతున్న దృశ్యంన

మండలంలోని గడేకల్లు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5 మందిని విడపనకల్లు పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ ఖాజాహుస్సేన్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 10 వేల రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# పల్లె పండుగ కార్యక్రమం



భూమి పూజ నిర్వహిస్తున్న మండల అధికారులు, నాయకులు

బెలుగుప్ప, అక్టోబర్ 17 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో నర్సాపురం, ఎలవలంక తాండ, రమణేపల్లి గ్రామాల్లో మండల పరిషత్ అధికారి టి.లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం కన్వీనర్ ప్రసాద్, మురళీ, పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఒ సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. నర్సాపురం గ్రామానికి 19 లక్షలు సిసి రోడ్లు, ఎలవలంక తాండాకి 4 లక్షలు, రమణేపల్లి సిసి రోడ్లకు 13 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, నర్సాపురం గ్రామంలో ప్రభుత్వ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఇంజినీర్ పరుశురామ్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ



మందు తాపుతున్న పశువైద్య అధికారి రమేష్

బెలుగుప్ప, అక్టోబర్ 17 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ 4,896 జీవాలకు మందును తాపించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం మండల కన్వీనర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఈ నట్టల నివారణ మందు తాగడం వల్ల గొర్రెలకు, మేకలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలకు పాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని కాపర్లకు తెలియజేశారు. ప్రతి ఒక్క కాపరి ఈ నట్టల నివారణ మందును తాపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్‌పిని కలసిన ఆర్‌ఎస్ఐ

పుట్టపర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జిల్లా ఎస్‌పికి పూలమొక్కను అందిస్తున్న ఆర్ఎస్ఐ వీరన్న

జిల్లా పోలీస్ కార్యాలయం నందు గురువారంనూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ఎస్ఐ వీరన్న ఎస్పి ఛాంబర్‌నందు జిల్లా ఎస్పి వి.రత్నను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పికి పూలమొక్కను అందించిన తనను తాను పరిచయంచేసుకున్నారు. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నుండి శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆయన బదిలీపై వచ్చారు.

# ఆవులన్న కోఆపరేటివ్ సొసైటీని పరిశీలించిన కళ్యాణదుర్గం ఆర్డిఓ



అధికారితో మాట్లాడుతున్న ఆర్డిఓ వినూత్న

బెలుగుప్ప, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలో ఆవులన్న కోఆపరేటివ్ సొసైటీని కళ్యాణదుర్గం ఆర్డిఓ వినూత్న (ఐఎఎస్) సొసైటీలో ఉండే ఓటరు లిస్టును ఆన్‌లైన్ చేశారా లేదా అని అధికారులను అడిగారు. ఆన్‌లైన్ చేయలేదని వారు సమాధానంచెబుతూ వెంటనే ఓటర్లు 6,530 ఓటర్లను ఆన్‌లైన్ చేసి ఓటరు లిస్టును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. లేనిచో నీమీద చర్యలు చేపడుతామని తెలిపారు. అందులోభాగంగా సర్పంచు రామ్మోహన్‌చౌదరి, గ్రామంలో వర్షపు నీటిని తరలించడానికి రోడ్లన్ని జలమయం అయ్యాయని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు షర్మిల, పంచాయితీ కార్యదర్శి శమంతకమణి, కోఆపరేటివ్ సొసైటీ సిఇఓ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జానకీరామయ్య 21 వ వర్ధంతి

**- హజరైన మాజిమంత్రి పల్లె రఘునాధ్‌రెడ్డి**



నివాళులర్పిసున్న మాజిమంత్రి పల్లె రఘునాధ్‌రెడ్డి.

పుట్టపర్తి (కల్చరల్) 17 ప్రభాతవార్త

సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ తండ్రి కీ శే జానకీరామయ్య 21 వర్ధంతి వేడుకలకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి హాజరయ్యారు. పుట్టపర్తి నగరపంచాయతిలోని గణేష్ సర్కిల్ సమీపంలో ఉన్న జానకీరామయ్య ఘాట్‌కు గురువారం విచ్చేసిన మాజిమంత్రి డాక్టర్ పల్లె రఘునాధ్ రెడ్డికి సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. అక్కడికి విచ్చేసిన మాజిమంత్రి జానకిరామయ్య ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. సత్యసాయి జిల్లా సాధనకు ఆర్ జానకిరామయ్య ఎనలేని కృషి చేశారిని గుర్తు చేశారు. పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ నగర పంచాయతీ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లా ఉద్యమానికి తొలి అడుగు జానకీరామయ్యదే



జానకీరామయ్య ఘాట్‌లో నివాళులర్పిస్తున్న ఆర్జే రత్నాకర్.

పట్టపర్తి రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సోదరుడు, ఆర్ జాకనీరామయ్య 21 వ వర్ధంతి స్థానిక గణేష్ సర్కిల్ లోని జానకీరామయ్య ఘాట్ లో ఆర్జే రత్నాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



మున్సిపల్ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న రత్నాకర్.

జానకీరామయ్య సమాధిని రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి మాజిమంత్రి పల్లెతో పాటు పట్టణంలోని ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ 80వ దశకంలోనే జానకీరామయ్య స్వామి వారు చేసిన సేవలకు గాను శ్రీ సత్యసాయి బాబా పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన విషయం గుర్తు చేశాడు. స్థానికులకు బాబా వారికి మధ్య వారధిగా పనిచేసి నాటి కాలంలోనే అనేక సమాజా సమస్యలను పరిష్కరించి ఎంతో మందికి ఉపాధి, కల్పించి ఉచిత వివాహాలను సైతం నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మున్సిపల్ కార్మికులు 120 మందికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మెన్ తిప్పన్న, కమీషనర్ ప్రహ్లాద, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోటా సత్యం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, మాజి పుడా చైర్మెన్ కడియాల సుధాకర్‌నాయుడు, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు భూమిపూజ



సీసీరోడ్డుకు భూమిపూజ నిర్వహిస్తున్న నాగల్లి రాజు

డి.హీరేహాళ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో తెదేపా జిల్లా ఉపాధ్య క్షుడు నాగల్లి రాజు సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. గురువారం ఆయన తెదేపా నాయకులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ రామకృష్ణ, సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన సీసీ రోడ్డు నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బీరగొండ తిప్పేస్వామి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# వర్షం వస్తే కారుతున్న గవిమఠం సహాయ కమీషనర్ కార్యాలయం..!

**- సహాయ కమీషనర్ గది మొదలు, సిబ్బంది గది సైతం కారుతున్న దైన్యం - విధి నిర్వహణకు అధికారులు, సిబ్బందికి తప్పని ఇబ్బందలు**

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



సహాయ కమీషనర్ గదిలో నేలపై నీరు కనిపిస్తున్న దృశ్యం

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా కర్నాటక ప్రాంతంలో 770 శాఖా మఠాలు, వేల ఎకరాల భూములు, వందల కోట్ల రూపాయలు ఆస్థులు కల్గిన ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్/మేనేజర్ కార్యాలయం వర్షం వస్తే కారుతోంది. సహాయ కమీషనర్ కార్యాలయం రాతి స్తంభాలు, రాతి బండల పైకప్పుతో నిర్మించబడిన గదుల్లో నిర్వహిస్తుండగా సంవత్సరాలు గడిచిపోతున్నా కనీస మరమ్మతులకు నోచుకోకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా సహాయ కమీషనర్ గది మొదలు, సిబ్బంది గదుల వరకు ప్రతి గదిలోనూ పైకప్పు నుండి వర్షపునీరు కారి విధి నిర్వహణకు అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఏడాది దాదాపు 80 లక్షల రూపాయల వరకు కేవలం మఠం స్థలాల లీజు దారుల నుండి బాడుగలు వసూళు అవుతుండగా ఇతరత్రా భూములు, ఆస్తుల నుండి దాదాపు కోటి రూపాయల వరకు ఆదాయం మఠానికి వస్తోంది. అయితే మఠం ప్రాంగణంలోని సహాయ కమీషనర్ కార్యాలయం, ఇతరత్రా గదులకు సంవత్సరాలు గడిచిపోతున్నా మరమ్మతులు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. మోన్నటి వరకు పనిచేసిన సహాయ కమీషనర్ మఠానికి ఆదాయం పంచి ఉన్నతాధికారుల వద్ద పేరు తెచ్చుకోవాలని మాత్రమే పాకులాడుతూ మఠం అభివృద్ధి, మౌళిక వసతుల మెరుగునకు చర్యలు చేపట్టలేదని చెప్పాలి. ఇప్పటికైనా దేవాదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి మఠంలోని భవనాలకు మరమ్మతులు, వసతుల మెరుగునకు వెంటనే చర్యలు చేపట్టాల్సి ఉంది.



సిబ్బంది గదిలో చెక్క దూలాల నుండి వర్షపునీరు కారుతున్న దృశ్యం

# మహర్షి వాల్మీకి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



వాల్మీకి విగ్రహానికి పూజలు చేస్తున్న ఎంపీపీ ఎం.నరసింహులు

పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మండపం ఆవరణంలోగల మహర్షి వాల్మీకి ఆలయంలో గురువారం వాల్మీకి జయంతిను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు కొనసాగాయి. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎం.నరసింహులు ముఖ్య అతిధిగా హాజరై వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి స్ఫూర్తి ప్రధాతని ఆయన జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

# నింబగల్లు గ్రామంలో అట్టహాసంగా 'పల్లె పండుగ'

**-రూ.16 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ**

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



సీసీ రోడ్డు నిర్మాణానికి జరిగిన భూమిపూజ కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో గురువారం పల్లె పండుగ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధులు 16 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజలకు మౌళిక వసుతుల మెరుగునకు చర్యలు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిల్ప, టీడీపీ నాయకులు కొంకా సిద్దప్ప, జెట్టి అన్వేష్, కోకా భగవాన్, నేలపాటి నూతన్, ప్రహ్లాద, గోపాల్, ఏకాంబరనాథ్, గోవిందు, కలవకూరి వెంకటేష్, జెట్టి సూరిబాబు, కొంకా హనుమంతు, నేలపాటి అంజి, ఏలూరు పర్వతప్ప, కావలి తిమ్మరాజు, ఉండబండ సురేష్, పుల్లన్న, రామలింగ, కొంకా రవికుమార్, మీనుగ సురేష్‌బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడివానతో ప్రజలకు తప్పని ఇబ్బందులు..!

**- మట్టి రోడ్లలో వర్షపునీరు నిలబడి రాకపోకలకు ఇబ్బందులు**

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



వర్షం కురుస్తున్నప్పటి దృశ్యం

వాయుగుండం ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న జడివానతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నఫలంగా వర్షం కురవడం, ఆగిపోవడం ఆపై కొద్దిసేపటి తరువాత చిరుజల్లులు కురుస్తూనే ఉండటంతో రోజూవారి కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతోంది. వర్షాల కారణంగా పట్టణ, గ్రామీణప్రాంతాల్లోని మట్టిరోడ్లలోని గుంతల్లోవర్షపునీరు నిలబడిపోయి రాకపోకలకు ఇబ్బందులు పడకతప్పడం లేదు. రోడ్లపై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో పట్టణంలో దాదాపు అరగంటపాటు ఒక మోస్తారు వర్షంకురవగా ఆపైఅప్పుడప్పుడూ చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. అయితే వాతావరణశాఖ చెప్పినట్లు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉరవకొండ ప్రాంతంలో ఎక్కడా కురవకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



పీఏసీఎస్ సమీపంలో పాత బళ్లారి రోడ్డులో వర్షపునీరు నిలిచి అధ్వాన్నంగా మారిన దృశ్యం

# ఆటల్లో బెస్ట్, ఛాన్స్‌లో వరస్ట్

## స్టార్ ప్లేయర్లకు బ్యాడ్ లక్

## ప్రపంచ కప్ ఆడేందుకు నో ఛాన్స్







ఆట

**ఢిల్లీ:** ప్రతీ క్రికెటర్ తన దేశం తరపున ప్రపంచ కప్ ఆడాలని, ట్రోఫీ గెలుచుకోవడం ద్వారా ఎప్పటికీ గుర్తుండిపోవాలని కలలు కంటుంటారు. కానీ చాలా మంది క్రికెటర్లు బాగా ఆడి మంచి పేరు తెచ్చుకుని స్టార్ ప్లేయర్లుగా ఎదిగినా, వారు ప్రపంచ కప్‌లో ఆడని దురదృష్టవంతులూ ఉంటారు. అటువంటి వారిలో క్రికెట్ చరిత్రలో అత్యంత్య స్టైలిష్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన భారత్ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరు. లక్ష్మణ్ 16 సంవత్సరాల్లో భారత్ దేశం కోసం 134 టెస్టులు ఆడాడు. ఈ క్రమంలో ఎన్నో భారీ ఇన్నింగ్స్‌లూ ఆడాడు. లక్ష్మణ్ టెస్టుల్లో అద్భుతంగా పేరు గడించాడు. కానీ అతని వన్ డే ఇంటర్నేషనల్ కెరీర్ ఎప్పుడూ ముందుకు సాగ లేదు. లక్ష్మణ్ 2003 ప్రపంచ కప్‌లో భారత్ తరపున ఆడేందుకు మంచిఅవకాశం ఉంచి.కానీ ఈ హైదరాబాద్‌ని సెలక్టర్లు పట్టించుకోలేదు. అప్పటి భారత్ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదుపరి లక్ష్మణ్‌ను టీమిండియాలోకి చేర్చుకోపోవడాన్ని తప్పుగా అంగీకరించాడు. ఇక చాలా మంది అభిమానులు ఆస్ట్రేలియా ఆటగాడు జస్టిన్ లాంగర్‌ను టెస్టు క్రికెట్‌లో గొప్ప ఓపెనరల్‌గా భావిస్తారు. జస్టిన్ లాంగర్, మాథ్యూ హెడెన్ అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీలలో ఒకడిగా పేరుగడించారు. కానీ వన్ డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో గిల్‌క్రిస్ట్, హెడెన్ ఇన్నింగ్స్‌లను ఓపెనింగ్ చేసేవారు. టెస్టుల్లో లాంగర్ గణాంకాలు బాగా ఆకట్టుకోగా, వన్డే ఫార్మాట్‌లో అతని రికార్డులు చాలా పేలవంగా ఉన్నాయి. లాంగర్ ఎనిమిది వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి వచ్చింది. అలాగే ఆస్ట్రేలియా తరపున ప్రపంచ కప్ ఆడే ఛాన్స్ అతనికి రాలేదు. ఇక ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్లలో అలిస్టర్ కుక్ ఒకడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ టెస్ట్ క్రికెట్‌లలో 12 వేల కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో అతను సచిన్ టెండూల్కర్ అత్యధిక టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినట్లు అనిపించింది. అయితే వన్డే మ్యాచ్‌ల్లో అలిస్టర్ కుక్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత ఆండ్రూ స్ట్రాస్ రాజీనామా చేయడంతో అలిస్టర్ కుక్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీని చేపట్టాడు అయితే 2015 ప్రపంచ కప్ ముందు, అతను ఇంగ్లాండ్ వన్డే జట్టు కెప్టెన్సీని వదులు కోవాల్సివచ్చింది. అతను రంగలు జెర్సీ క్రికెట్‌కుదూరంగా ఉన్నాడు. అలిస్టర్‌కుక్‌కూడా ప్రపంచ కప్ ఆడలేకపోయాడు. మరో ఆస్ట్రేలియా ఆటగాడు స్టువర్ట్ మెక్‌గల్ తనను తాను చరిత్రలో దురదృష్టకర క్రికెటర్లలో ఒకరిగా పరిగణించవచ్చే. షేన్ వార్న్ హయంలో66 ఈ లెగ్ స్పిన్నర్ అదృష్టం వెలగ లేదు. ఆస్ట్రేలియా తరపున మెక్‌గిల్ 44 టెస్టులు, 3 వన్డేలుఆడాడు.. ఈ ఆటగాడికి కూడా ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం రాలేదు. ఆస్ట్రేలియాలో ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా ఉన్న ఇతడిరి వరల్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ రాలేదు. కాగా భారత్‌కు చెందిన ఎరపల్లి ప్రసన్న అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆఫ్ స్పిన్నర్లలో ఒకడిగి పేరుగడించాడు కానీ అతనికి దేశం తరపున ప్రపంచ కప్ అవకాశం రాలేదు. భారత్ తరుఫున ప్రసన్న 49 టెస్టు మ్యాచ్‌ల్లో 189 వికెట్లు పడగొట్టాడు. అయితే భారత్ సెలక్టర్లు అతనిని వన్డే వరల్డ్ కప్‌లో ఇండియా తరపున ఆడే జట్టులో అతనికి అవకాశం ఇవ్వకుండా పక్కనపెట్టారు.

# డెన్మార్క్ ఓపెన్‌లో త్రిసా, గాయత్రి జోడీ ఓటమి



**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750 టోర్నమెం ట్‌లో భారత్‌కు రెండో రోజూ నిరాశాజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో భారత్ క్రీడాకారులు త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో మలేషయాకు చెందిన పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ ద్వయం సుమిత్-సిక్కిరెడ్డి 22-20, 19-21, 22-24తో కెనాడాకు చెందిన కెవిన్ లీ-ఎలియాన ఝంగ్ చేతిలో పరాజయం చెందింది.

# షూటింగ్‌లో అఖిల్‌కు కాంస్యం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్-2024 ఫైనల్‌లో భారత్‌కు కాంస్యం లభించింది. ఈ షూటింగ్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్ అఖిల్ శ్యోరనాకు ఈ పతకం దక్కింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేయడంతో అఖిల్ మూడవ స్థానానికి చేరుకుని కాంస్య సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిసిన అతడు తాజాగా ఈ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్ టోర్నీలో కాంస్యంతో సరిపెట్టాడు.

# ఖోఖో ప్రపంచ కప్‌కు తొలి అడుగు

## మహారాష్ట్ర, రెస్టాఫ్ ఇండియా మధ్య జరిగిన మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీకి భారత్ ఆతిధ్యం ఇవ్వబోతోంది. భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. వచ్చే ఏడాది జనవరి 13 నుండి 19 వరకూ ఢిల్లీలో ఖో ఖో ప్రపంచ కప్ జరుగుతుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా మహారాష్ట, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచ కప్ అధికారిక లోగో తో పాటు, ట్యాగ్ లైన్‌ను విడుదల చేశారు. ఈ మెగా టోర్నీలో మొత్తం పురుషుల, మహిళల జట్లు కలిపి 24 బరిలోకి దిగుతున్నాయి.



కాగా దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రేర్పాట్లు చేస్తోంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిన నిర్ధారించుకుంది.

# తొలి టెస్టులో భారత్ చెత్త రికార్డు





**46 పరుగులకే ఆలౌట్**

**134 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఆధిక్యం**

**ఢిల్లీ:** బెంగుళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టుఒ టీమిండియా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 31.2 ఓవర్లలో 46 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తదుపరి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసి 134 పరుగుల తేడాతో భారీ స్కోరు నమోదు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్ల జోరు ముందు భారత్ బ్యాటర్లు చేతులెత్తాశారు. బ్లాక్ క్యాప్స్ బౌలర్ల ధాటికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 46 పరుగులకే ఆల్ ఔట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టగా, రౌర్కే 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్ బ్యాటర్లలో రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్‌లో 5 గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. యశ్వన జైస్వాల్ 63 బంతుల్లో 13 పరుగులు చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ 16 బంతుల్లో కేవలం 2 పరుగులు, కులదీప్ యాదవ్ 17 బంతుల్లో 2 పరుగులు, మహ్మద్ సిరాజ్ 16 బంతుల్లో 4 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 49 బంతుల్లో 20 పరుగులు చేసి అందరి కంటే అత్యధిక స్కోరు చేశారు. కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్, జడేజా, కేఎల్ రాహుల్, అశ్విన్ ఒక్క పరుగుతో కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. కాగా న్యూజిలాండ్ ఇన్నింగ్‌లో దేవాన్ కాన్వే 105 బంతుల్లో 91 పరుగులు అత్యధిక స్కోరు చేయగా, టామ్ లాథమ్ 15 పరుగులు, విల్ యంగ్ 33 పరుగులు, రచిన్ రవీంద్ర 22 పరుగులు, మిచెల్ 14 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్లు తేడాతో 180 పరుగులు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో కుప్పకూలినటీమిండియా పలు చెత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్ జట్టుకు స్వదేశంలో ఇదే అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఇందుకు ముందు 1987లో న్యూజిలాండ్‌పై భారత్ 62 పరుగులు చేసింది. అలాగే ఓవరాల్‌గా టెస్టుల్లో భారత్‌కు ఇది మూడో అత్యల్ప స్కోరు. గతంలో ఆస్ట్రేలియాపై టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ కాగా, లార్డ్స్‌లో ఇంగ్లండ్‌పై 32 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత్‌కు ఇదే లోయస్ట్ టోటల్‌గా రికార్డు క్రియేట్ చేసింది.

# వాణిజ్యం

# లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ భేష్..

**ముంబై, అక్టోబరు 17:** లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ అక్టోబరు 16 నుంచి అక్టోబరు 18 వరకు అందు బాటులో ఉండనుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఐపిఒ 61 సార్ల కంటే ఎక్కువ సబ్ స్క్రైబ్ చేయబడింది. ఐపిఒపై శుక్రవారం వరకు బెట్టింగ్ వేసేందుకు వెసులుబాటు ఉండడంతో, ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపుతున్నారు. వాస్తవ షేర్ గరిష్ట ఇష్యూ ధర కంటే గ్రేమార్కెట్లో ప్రీమియం 95 శాతం కంటే ఎక్కువగా ఉండడం పెద్ద సమచలనంగా మారింది. ఈ గ్రేమార్కెట్ ప్రీమియం లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే మొదటి రోజున స్టాక్ రూ.350 కంటే ఎక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అవుతుంది. ఐపిఒ వివరాలను పరిశీలిస్తే తాజా ఆఫర్ ద్వారా కంపెనీ దేశీయస్టాక్ మార్కెట్ల నుంచి రూ.49.91 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.171-180గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 800 షేర్లుగా నిర్ణయించడంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.44 లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో అక్టోబరు 23న అరంగేట్రం చేయనున్నాయని తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపిఒలో రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.15 డిస్కౌంట్ ధరకు అందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ మొదటి రోజు మొత్తం 61.71 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 100.68 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 64.61 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 1.37 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.



# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహారణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్టానికి చేరాయి. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు గురువారం 13శాతం మేర కుంగాయి. ఉదయం సెన్సెక్స్ 81,758.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచి, చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెల్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో 13.11 శాతం క్షీణించి రూ.1523నష్టంతో రూ.10,093.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1384 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2020 కోట్లతో పోలిస్తే ఇది 31శాతం తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.



# హ్యుండాయ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పూర్తి..

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** హ్యుండాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరి రోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం విశేషం. రూ.27,870 కోట్ల ఐపిఒకు మధ్యాహ్నం నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్ఎస్ఇ డేటా ద్వారా తెలిసింది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. గురువారంతో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది. ఎల్ఐసి కంటే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం విశేషం.



# మెటాలో ఉద్యోగులకు లే ఆఫ్‌లు!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించనప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్, ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతే డాదిలో మరో 10 వేలమందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా, టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబిఐ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇది ఈ యేడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.



# అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** టిక్కెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ, అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధనవర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పులేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టిక్కెట్‌బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, ఇందులోనూ ఎలాంటి మార్పులేదు. ఇదిలాఉండగా, గతంలోనూ రైల్వేముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్లే, తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సిటిసి షేరు విలువ 2 శాతంమేర క్షీణించి రూ.873వద్ద ట్రేడవుతోంది. గడువుకుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సిటిసికి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.



# టాటాకు షోకాజ్ నోటీసులు

**చెన్నై, అక్టోబరు 17:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ అండ్ సేఫ్టీ (డిఐఎస్‌హెచ్) టాటా ఎలక్ట్రానిక్స్‌కు షోకాజ్ నోటీసు అందచేసింది. గత నెల 28న తమిళ నాడులోని టాటా యూనిట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించి వివరణ ఇవ్వాలని డిఐఎస్‌హెచ్ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కంపెనీ ప్రతినిధులు వారంలోపు స్పందించాలని తెలిపింది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ఫ్యాక్టరీ వ్యవహారాలపై అంతిమ అధికారం కలిగి ఉన్న వ్యక్తి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఆ వ్యక్తిని ఆక్యుపైయర్‌గా పరిగణిస్తారు. కంపెనీ డైరెక్టర్లు లేదా సంస్థ ప్రతిపాదించిన వ్యక్తి ఈ హోదాలో ఉండవచ్చు. కార్మికుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆక్యుపైయర్ తెలియచేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గల కారణాలు చెప్పాలి. ఎక్కడ తప్పు జరిగిందో వివరించడానికి కంపెనీకి ఒక అవకాశం కల్పించడం కోసం ఇలా ఈ షోకాజ్ నోటీసు జారీచేసినట్లు తెలిసింది. ఇప్పటికే డిఐఎస్ఎహెచ్ ప్రమాదానికి గల కారణాలను అంచనా వేసిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిదన యానోడైజింగ్ ప్లాంట్‌లో థర్మోస్టాట్ నియంత్రణ వైఫల్యం కారణంగా మంటలు చెలరేగాయని కంపెనీ అధికారులు చెప్పారు. ఈ యూనిట్‌లో ఆపిల్ ఉత్పత్తును తయారు చేస్తున్నారు. ఈప్రమాదం కారణంగా ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.

01ATP17F_01ATP17F.qxd 17-10-2024 PM 10:36 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 18 అక్టోబర్ 2024 పేజీలు : 04


# వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- వాల్మీకి జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి




వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపిలు, జిల్లాస్థాయి అధికారులు, వివిధ వేషధారణల్లో చిన్నారులు

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

రామాయణానిన రచించి సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన గొప్ప మహోనీయుడు వాల్మీకి మహర్షి అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థసారధి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజులు పాల్గొన్నారు. ముందుగా పవర్ ఆఫీస్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుత్తి రోడ్డులోని బల్లా కన్వెషన్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి వేడుకల్ని నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వాల్మీకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితాన్ని స్పృశించే విధంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి రచించారన్నారు. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాదని ఆయన సమాజానికి మార్గదర్శకంగా నిలిచారన్నారు. కొండ ప్రాంతల్లో ఉంటూ నాగరికతను నేర్పిన గొప్ప వ్యక్తి వాల్మీకి అన్నారు. మన జిల్లాలో అత్యధికంగా బోయలు ఉన్నారని, వారు ఎప్పటి నుంచి తమను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని కోరుకుంటున్నారన్నారు. ఆ రోజు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు అసెంబ్లీలో ఈ అంశంపై తీర్మానం చేశారన్నారు. కానీ ఆ తర్వాత పార్లమెంట్‌లో దీనిని సాధించే సమయానికి తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర బిసి వెల్ఫేర్, సెక్రెటరీ పోలా భాస్కర్, ఐఏఎస్, ఏపి బిసి వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తలారి ఆదినారాయణ,తెలుగుదేశం పార్టీ వాల్మీకి సాధికార సమితి నాయకుడు మణిరవి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పల్లెకు పండగొచ్చింది.. రోడ్డుకు మహర్దశ వచ్చింది

- రాప్తాడు నియోజకవర్గంలో సందడిగా పల్లె పండుగ - గ్రామ స్వరాజ్యం అంటే ఇదేనన్న ఎమ్మెల్యే పరిటాల సునీత




పల్లె పండుగ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్న దృశ్యాలు

**రాప్తాడు, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

మీ గ్రామాల్లో ఏ పని చేయాలన్నది మీరే నిర్ణయించుకోండి.. ప్రతి గ్రామానికి రోడ్లు వేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఆమె రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా గొందిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గొందిరెడ్డిపల్లి పంచాయితీ కేంద్రంలో 14.50 లక్షలతో నిర్మిస్తున్న సిసిరోడ్లకు భూమిపూజ చేశారు. అలాగే లక్ష రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను కూడా ప్రారంభించారు. ఆ తర్వాత పుల్లలరేవు గ్రామంలో కూడా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. 20.50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు 6.90 లక్షలతో మూడు గోకులం షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ముందుగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్ని నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి జయంతి రోజున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్న సమయంలో రాప్తాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపించిందన్నారు. కానీ గత ఐదేళ్లలో గ్రామాలు సమస్య వలయంలోకి వెళ్లాయన్నారు. కనీసం చిన్న డ్రైనేజీ సమస్య కూడా తీర్చిన పాపాన పోలేదన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతనే గ్రామాల్లో అభివృద్ధి మొదలైందన్నారు. ముఖ్యంగా ఈ ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, ప్రధాన రహదారి సమస్య లేకుండా నిర్ణయించుకోవాలన్నారు. ప్రస్తుతం రాప్తాడు 25 కోట్ల రూపాయలు వచ్చాయని, ఈ పనులు పూర్తయ్యాక మరిన్ని నిధులు వస్తాయన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, అలాగే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, వంటివి ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా, వాటన్నింటినీ పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని సునీత స్పష్టం చేశారు.

# ఘనంగా వాల్మీకి జయంతోత్సవాలు




వాల్మీకి విగ్రహానికి పూలమాలలు అర్పిస్తున్న మంత్రి సవిత, పార్టీ కార్యాలయంలో మహర్షి వాల్మీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

**పెనుకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

పట్టణంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతోత్సవాలు పలుచోట్ల ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని బోయగిరిలో నెకొన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌలిశాఖ మాత్యులు ఎస్.సవిత పూలమాలలు వేసి నివాళులు అర్పించి సభలో మాట్లాడారు. ప్రపంచానికి పవిత్ర గ్రంథమైన రామాయణంను అందించారని అన్నారు. రామాయణం ప్రాముఖ్యత అందరికి తెలిసిందే అన్నారు. రోజు నిత్య జీవితంలో జరిగే ఎన్నో సంఘటనలను రామాయణంలో ప్రత్యక్షంగా చూడవచ్చు అన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో :**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చూనేత జౌలిశాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొని విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు అశ్వర్థ నారాయాణ, తివేంద్ర శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



వాల్మీకి మహర్షికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని


**కళ్యాణదుర్గం, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

రామాయణ కావ్యాన్ని రచించిన అదికవి వాల్మీకి మహర్షి అశయాలను వాల్మీకి సోదరులందరూ కొనసాగించేలా విద్యావంతులై ఉన్నత స్థితికి వాల్మీకులు చేరుకోవాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే

మిగతా 4లో..

## వాల్మీకుల డిమాండ్‌ను పార్లమెంట్‌లో వినిపించాలి

- జిల్లా ఎంపిలు ఇందులో చొరవ తీసుకోవాలి
- వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- ఆరోజు కాల్వ శ్రీనివాసులతో కలిసి ఎస్టీ జాబితా కోసం కృషచేశాం
- చిరకాల కల నెరవేరాలని ఆశిస్తున్నాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత

**అనంతపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలని ఈ విషయంలో జిల్లా ఎంపీలు చొరవ తీసుకోవాలనిరాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత అన్నారు. అనంతరం నగర శివారులోని బల్లా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వాల్మీకి మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

మిగతా 4లో..

# ఘనంగా వాల్మీకి మహర్షి రాష్ట్రస్థాయి జయంతోత్సవం

- ప్రతి ప్రధాన జిల్లా కేంద్రంలో బిసి భవనాల నిర్మాణాలను చేపడుతాం
- రామాయణం గురించి నేటి తరానికి తెలియజెప్పాలి
- ప్రతి జిల్లాలలో బిసి స్టడీ సర్కిల్‌లను పునరుద్దరిస్తాం: మంత్రి ఎస్.సవిత



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

ప్రతి ప్రధాన జిల్లా కేంద్రంలో బిసి భవనాల నిర్మాణాలను చేడపుతామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌలిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి మంత్రి ఎస్.సవిత, ఎంపి అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థసారధి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంఎస్.రాజు, నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్, రాష్ట్ర బిసి వెల్ఫేర్ సెక్రెటరీ పోలా భాస్కర్, ఏపి బిసి వెల్ఫేర్‌సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, మాజీ మేయర్ స్వరూప, మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు, వెనుకబడిన తరగతులసహకార సంఘాల నాయకులు తదితరులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని గుత్తి రోడ్డులో మార్కెట్‌యార్డు పక్కనున్న బల్లా కన్వెన్షన్ హాల్‌లో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి జయంతి ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. వాల్మీకి భోధనలు స్ఫూర్తిగా తీసుకుని ప్రతి జిల్లాలో వాల్మీకి జయంతి ఉత్సవానలు నిర్వహించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. అలాగే ఈ ఉత్సవాలను ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించుకోవానలి నారాలోకేష్ సూచించారన్నారు. ఒక వాల్మీకి రాసిన రామాయణం భారతదేశంతోపాటు ప్రపంచ దేశాలు కూడా అనుసరించ దగ్గ మహాకావ్యమన్నారు.

**టవర్‌క్లాక్ బ్రిడ్జికి వాల్మీకి వారధిగా నామకరణం చేయాలి : అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ**

అనంతపురం పట్టణంలోని టవర్‌క్లాక్ వద్ద నిర్మించిన బ్రిడ్జికి మహర్షి వాల్మీకి వారధిగా నామకరణం చేయాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ తెలిపారు. వాల్మీకి జయంతోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ.. ప్రపంచానికే దిశ, దశ నిర్దేశించిన మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహాజంచేందుకు అనుమతించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి సమాజానికి బహుత్కృష్ణమైన గ్రంథాన్ని అందించారని తెలిపారు. ఆ గ్రంథంలోని బోధనలు నేటి సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు.

**బిసి వర్గానికి చెందిన వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు కృషి చేస్తాం : హిందూపురం ఎంపి బికె.పార్థసారధి**

హిందూపురంఎంపి బికె.పార్థసారధి మాట్లాడుతూ.. బిసి వర్గానికి చెందిన వాల్మీకులను, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్నది ఆ వర్గాల చిరకాల కోరికని, ఆ కోరికను తీర్చేందుకు ఎంపిలుగా తామందరూ పార్లమెంట్‌లో ప్రస్తావించి ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు తీవ్ర కృషిచేస్తామన్నారు. విద్య అందరికీ అవసరమని విద్య ద్వారానే సామాజికంగా, రాజకీయంగా ఎదగగలరన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు అనంతపురం జిల్లాలో నిర్వహించడం ఎంతో సంతోషించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జంతోత్సవాలను విజయవంతం చేసిన రాష్ట్ర మంత్రి ఎస్.సవిత, ఎంపిలు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ తమ ప్రభుత్వంతోనే సాధ్యం : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ సాధించడం తమ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరి జీవితాన్ని స్పృశించే విధంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి రచించారన్నారు. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాదని ఆయన సమాజానికి మార్గదర్శకంగా నిలిచారన్నారు. కొండ ప్రాంతల్లో ఉంటూ నాగరికతను నేర్పిన గొప్ప వ్యక్తి వాల్మీకి అన్నారు. మన జిల్లాలో అత్యధికంగా బోయలు ఉన్నారని, వారు ఎప్పటి నుంచి తమను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని కోరుకుంటున్నారన్నారు. ఆ రోజు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు అసెంబ్లీలో ఈ అంశంపై తీర్మానం చేశారన్నారు. కానీ ఆ తర్వాత పార్లమెంట్‌లో దీనిని సాధించే సమయానికి తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయిందన్నారు. మాజీ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పండుగగా అనంతపురం నగరంలో వాల్మీకి మహర్షి జయంతి జరుపుకునేందుకు అవకాశం ఇచ్చిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. అలాగే వెనుకబడిన తరగతులు సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం, బిసి వెల్ఫేర్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించడం మంచి పరిణామమన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. పాదయాత్ర సందర్భంలో నారాలోకేష్‌కి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, నారాలోకేస్‌ల కృషితో రాష్ట్ర వ్యాప్తంగా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. గతంలో రాష్ట్ర మంత్రిగా వ్యవహరించిన కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషిచ ఏయడం జరిగిందన్నారు. వాల్మీకులను, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. అధికారికంగా నిర్వహిస్తున్న ఈ పండుగలో మొదటిసారిగా పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎంని కోరామన్నారు. మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. గతంలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎంపిలు లోక్ సభలో చర్చించి వాల్మీకి, బోయలను ఎస్టీలో చేర్చేలా కృషి చేయాలన్నారు. మరొకమారు తీర్మానాన్ని పెట్టి వారిని ఎస్టీలో చేర్చేలా తగుచర్యలు చేపట్టాలన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నారని, పల్లె పల్లెల్లో చైతన్యం వచ్చి వాల్మీకి మహర్షి విగ్రహాలను కూడా గ్రామాల్లో ప్రతిష్టించి ఆయన ఆదర్శాలను పాటించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వాల్మీకులు, బోయలు కలిసి చేసిన కృషి ఫలితంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో పూర్తిస్థాయిలో ఎమ్మెల్యేలు, ఎంపిలను గెలుచుకోవడం జరిగిందన్నారు. జనసేన నాయకులు ఈశ్వర్ మాట్లాఉడతూ.. ఎస్టీలో చేరిస్తేనే వాల్మీకి, బోయలకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా వస్తాయన్నారు. అందుకే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు అందరిని బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అనంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ జెడి ఉమాదేవి, డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజినేయులు, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి, బిసి హాస్టల్ వార్డెన్లు సిబ్బంది, పెద్ద ఎత్తున వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, వాల్మీకులు పాల్గొన్నారు.

# పర్యాటకుల కోసం షెల్టర్ ఫర్ అర్బన్ హౌస్‌లెస్ హోం ఏర్పాటు

**పెనుకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

పట్టణానికి వచ్చే పర్యాటకులకు సౌకర్యార్థం పట్టణంలో షెల్టర్ ఫర్ అర్బన్ హౌస్ లెస్ హోం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. గురువారం పట్టణంలో మడకశిర రోడ్లో షెల్టర్ ఫర్ అర్బన్ హౌస్ లెస్ హోంను ప్రారంభించిన తదనంతరం మాట్లాడారు. పట్టణానికి విచ్చేసే యాత్రికులు రాత్రిపూట హోమ్‌లో నిద్రించి ఉదయమే తిరిగి వారి ప్రాంతాలకు వెళ్లవలసి ఉంటుందన్నారు. హోంను పట్టణంలోని సమతా స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుందన్నారు. సదరు సంస్థ గత కొన్నేళ్లుగా పెనుకొండ ప్రాంతంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. హోంను యాత్రికులు సద్వినియోగం పరుచుకోవాలన్నారు. సభలో సమస్థ సమత సంస్థ అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో హోంను నిర్వహిస్తు న్నామ న్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి సవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంక టేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వెంకటేశులు, బాస్కర్ పాల్గొన్నారు.



షెల్టర్ ఫర్ అర్బన్ హోం లెస్ హోంను ప్రారంభిస్తున్న మంత్రి సవిత

# చంద్రబాబు మానవత్వానికి నిదర్శనం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో పేదలు, కూలీల ఆకలి తీర్చేందుకు కేవలం 5 రూపాయలకే మూడు పూటలా భోజనం పెట్టడం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మానవత్వానికి నిదర్శనమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం కొనియాడారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహం ప్రాంగ ణంలో 34 లక్షలతో ఆధునీకరించిన అన్న క్యాంటీన్‌ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు ఆయన స్వయంగా భోజనాన్ని వడ్డిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధు లను ప్రభుత్వమే భరాయించి నామమాత్ర ధరకు కేవలం 5 రూపా యలకే భోజనం అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ ఓబులేసు, డిఇ హేమచంద్ర, టిడిపి కన్వీనర్లు ఎంకె చౌదరి, బద్రీవలి, నాయకులు కోనేటి గోవిందు, దిల్‌కా శ్రీనివాసులు, శ్రీని వాస్‌యాదవ్, బోర్‌వెల్ నాగరాజు, లక్ష్మణ్‌చౌదరి, త్రాప్, న్యా యవాది సోమశేఖర్, మాజీ పట్టణా ధ్యక్షులు కోనంకి కృష్ణ, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ఎమ్మెల్యే భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## తహశీల్దారు కార్యాలయంలోకి వర్షపు నీరు

- పూర్తిగా శిథిలావస్తలో మండల మెజిస్ట్రేట్ కార్యాలయం
- మరమ్మత్తుల పనులకు నిధులు మంజూరు చేయని ప్రభుత్వాలు

కంబదూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త


తహశీల్దారు కార్యాలయంలోకి చేరిన వర్షపు నీరు

కంబదూరు మండలం తహశీల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్తకు చేరుకోవడంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కార్యాలయం పైకప్పు భాగం నుంచి లోపలికి వర్షపు నీరు చేరింది. దీంతో కార్యాలయం మొత్తం వర్షపు నీరు నిండటంతో చిత్తడి చిత్తడిగా మారింది. దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తహశీల్దార్ ఛాంబర్‌తోపాటు అధికారులకు కేటాయించిన గదులలో కూర్చుని వారు విధులు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. కార్యాలయంపైకప్పు భాగం పెచ్చులు పెచ్చులుగా ఊడి కిందకు పడుతూ ఉండటంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందని అధికారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పలువురికి ఆదర్శంగా ఉండవలసిన మండల మెజిస్ట్రేట్ కార్యాలయం దుస్థితిచాలా అధ్వానంగా తయారైందని అధికారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్యాలయం మరమ్మత్తుల పనులకునిధులు మంజూరుచేయాలని అధికారులు,ప్రజలు కోరుతున్నారు.


తహశీల్దారు కార్యాలయంలో పెచ్చులూడిపోయిన దృశ్యం

## వేపులపర్తిలో మద్యం దుకాణం ప్రారంభం

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 17 ప్రభాతవార్త


మద్యం దుకాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని వేపులపర్తి గ్రామంలో నూతన ప్రైవేట్ మద్యం దుకాణం ప్రారంభం చేయడం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు, గోపి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బుజ్జి, మాజీ ఎంపిపి వన్నూరుస్వామి, సర్పంచు మల్లి, మండల ప్రధాన కార్యదర్శి భీమప్ప, మాజీ సర్పంచు హనుమంతప్ప, గ్రామ కమిటీ అధ్యక్షులు రుద్రప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నగేష్ ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

కుందుర్పి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



కుందుర్పి మండలం పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా నగేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై నగేష్ మాట్లాడుతూ.. ప్రజలతో ప్రతి సోమవారం ఫిర్యాదులు తీసుకుంటామని ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనకు తెలపవచ్చని అదే విధంగా కర్ణాటక మద్యం అక్రమంగా రవాణా, జూదం లాంటి నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## కోనాపురంలో పల్లె పండుగ కార్యక్రమం

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 17 ప్రభాతవార్త


పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో పల్లె పండుగ సందర్భంగా సంతేకొండాపురం పంచాయితీలో కోనాపురం గ్రామంలో సర్పంచు మల్లెల వనిత ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఉపాధి హామీ కింద రూ.28 లక్షలు నిధులతో సిసి రోడ్లు, గోకులం షెడ్లు, కల్వర్టులకు కొత్తగా నిర్మాణం కొరకు సర్పంచు మల్లెల వనిత జడ్పిటిసి సభ్యులు ప్రభావతి, మండల, పంచాయితీ స్థానిక నాయకులు కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అనిత సచివాలయ ఉద్యోగులు ఉపాధిహామీ సిబ్బంది, నాయకులు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అండేపల్లిలో నేలకూలిన ఇల్లు

కంబదూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

కంబదూరు మండలం అండేపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తికి సంబంధించిన ఇల్లు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గురువారం నేల కూలింది. వర్షాల దాటికి ఇల్లు పూర్తిగా దెబ్బతిని ఇల్లు నేల కూలినట్లు బాధితుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వంన్యాయం చేయాలనికోరారు. కాగా ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. డి.చెన్నేపల్లిలో కూడా ఒక ఇల్లు నేలకూలినట్లు అధికారులు తెలిపారు. వర్షాలు కురుస్తున్న సమయంలో పాత గృహంలో వెవరు నివాసం చేయకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు.


కూలిన ఇల్లు

## వాహనాల తనిఖీ

విడపనకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

మండంలోని విడపనకల్లు కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఎస్ఐ ఖాజాహుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. మోటర్‌సైకిళ్లను ఆపి తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళుతున్న వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధృవీకరణపత్రాలు వుండేలా చూసుకోవాలన్నారు. మోటర్‌సైకిల్‌లో త్రిబుల్‌రైడింగ్ చేయరాదన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదన్నారు. పరిమితికి మించి అతివేగంగా వెళ్లరాదన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనం పడరాదని ఒకవేళ మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులపై సానుకూలంగా స్పందించాలి

వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప

రాయదుర్గం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:


వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండి క్రిష్టప్ప

వాల్మీకి/బోయలను ఎస్టీలుగా పునరుద్దరించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి ఎస్టీ పునరుద్దరణ చేయాలని రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షుడు నాయకుల బండి క్రిష్టప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గురువారం రాయదుర్గం పట్టణంలో బండి క్రిష్టప్ప ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటలో ఉన్న వాల్మీకి కళ్యాణమంటపం నందు వాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీగా శాంతినగర్‌కు వెళ్లి భక్తకన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 56సంవత్సరాలుగా మా పెద్దలు ఎస్టీ పునరుద్దరణ కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నాయని ఏ ప్రభుత్వం కూడా న్యాయం చేయలేదన్నారు. ప్రస్తుతం రెండు జిల్లాల్లో కలిపి నలుగురు ఎమ్మెల్యేలు, ఒక్కరు ఎంపిగా ఉన్నారని, వీరంతా వాల్మీకికులను ఎస్టీలో పునరుద్దరణ చేసేదానికి ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి ఎస్టీ పునరుద్దరణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కౌన్సిలర్ పద్మజ మాట్లాడుతూ పక్కా రాష్ట్రంలోని కర్ణాటకలో మా వాల్మీకులంతా ఎస్టీలుగా ఉన్నందున ప్రభుత్వాలు తరుపున వచ్చే అన్ని సౌకర్యాలను అందుకుంటున్నారని, దీంతో పాటు సరిహద్దుల్లో ఉన్న వాల్మీకి కులస్తులందరూ పిల్లలను కర్ణాటకలలో చేర్చి చదివిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కావున ప్రభుత్వ పెద్దలు ఎస్టీ పునరుద్దణపై గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం గౌరవాధ్యక్షులు ఎన్‌టి సిద్దప్ప మాట్లాడుతూ గత 56ఏళ్లుగా వాల్మీకులకు అన్యాయం జరుగుతోందని, ఎన్నో పోరాటాలుచేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఒకే రాష్ట్రంలో ఒకే జాతిని రెండు వర్గాలుగా విభజించడం ఏమిటని ప్రశ్నించారు. ఆంధ్ర, రాయలసీమలో వాల్మీకులుగాను, అదే వాల్మీకులు ఉత్తరాధ్రలో ఎస్టీలుగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ తారతమ్యాలను సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అయన ఆన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వాల్మీకి నాయకులు బండి క్రిష్టప్ప ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి బండి శేఖర్, ప్రధాన సలహాదారుడు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, అజయ్‌టైలర్ రఘు, కావలి రవి, పైతోట ముత్తయ్య, సిద్దప్ప, బోయపాటి ప్రకాష్, రఘు, జోగప్ప, పట్టణ వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సై

డి.హీరేహాళ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:


వాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

రాష్ట్ర ఎపార్టీ ఆదేశాల మేరకు వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నట్లు తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు పేర్కొన్నారు. గురువారం మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వాల్మీకి సోదరులు, తెదేపా నాయకులు మాకాసి వెంకటేశులు, వంద్రయ్య తదితరులతో కలిసి వాల్మీకి జయంతోత్సవాలను జరుపుకున్నారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పూజలు జరిపించి అనంతరం మహిళలు, బాలికల ఆధ్వర్యంలో కలుశాలు, జ్యోతులతో ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి సోదరులు ఎస్టీ పునరుద్దరణ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారి చిరకాల ఆశాలని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పాల్గొని అందరికి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## మహర్షి వాల్మీకి స్ఫూర్తి ఎంపిడిఓ

డి.హీరేహాళ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:


వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపిడిఓ, సిబ్బంది

అనుబంధాలు, ఆత్మీయత అంకుటిత దీక్షిత అన్న అంశాల వల్ల మానవులకు దేవుడయ్యాడని, ఈ అంశాన్ని తెలిపిన మహర్షి వాల్మీకిని మన మందరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిడిఓ దాస్‌నాయక్ తెలిపారు. గురువారం వాల్మీకి జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన పరిపాలనాధికారి బలరాంరావు తదితరులతో కలిసి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆదికవి మహర్షివాల్మీకి రామాయణం ద్వారా మానవుల్లో కొనసాగాల్సిన అనురాగాలు, అప్యాయతలు, అనుబంధాలు లాంటి సంబంధాలను వివరించి శ్రీరాముడు ఎలా దేవుడయ్యాడన్న అంశాన్ని తెలియపరచారని ఆయన కొనియాడారు. వాల్మీకి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం తనకెంతో ఆనందం, సంతోషం కలుగుతతున్నాయని, ప్రతి ఒక్కరూ ఆదికవి అడుగుజాడలోన్ల నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఎస్‌లో మహర్షి వాల్మీకి జయంతి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:


వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డా.శ్రీనివాసులు మాట్లాడుతూ తిథి నక్షత్రాన్ని అనుసరించి వాల్మీకి మహర్షి యొక్క జన్మదిన జరుపుకుంటున్న ఏమని, ఇలాంటి మహనీయుల జయంతిని జరుపుకోవడం స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. వాల్మీకి సంస్కృతంలో శ్లోక ప్రక్రియను ప్రారంభించిన మహాకవి అని ఆయన రామాయణాన్ని రచించిన కారణంగా ఇప్పటిదాకా భారతీయ సమాజం పాశ్చాత్యీకరణ చెందకుండా ఉండడానికి దోహదపడిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం తెలుగు అధ్యాపకులు డా.కే.లక్ష్మీనారాయణ తదితరులు వాల్మీకి మహర్షికి ఆ పేరు వచ్చిన విధానాన్నీ, రామాయణం రచన కారణాన్ని, నేపథ్యాన్ని, వాల్మీకి రామాయణం రాయడంలోని ఔన్నత్యాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. రామాయణం భారతీయ సమాజాన్ని ప్రతిబింబించే ఉత్తమ గ్రంథమని, రామాయణాన్ని చదివితే అధ్యాత్మిక జ్ఞానం వస్తుందన్నారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాల నరసింహులు, ఫరీషా, తెలుగు అధ్యాపకులు డి.నారాయణ, మల్లికార్జున, నాగమణి, లీలావతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

-పాలవెంకటాపురంలో వాల్మీకి విగ్రహావిష్కరణలో తలారి రంగయ్య

కళ్యాణదుర్గం, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి మహర్షి జయంతోత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య

రామాయణ పవిత్ర కావ్యాన్ని రచించి మహర్షిగా మారిన వాల్మీకి అశయాలను కొనసాగించేందుకు వాల్మీకులు ముందుకు నడవాలని వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం సమన్వయ కర్త,మాజీ ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు. వాల్మీకి జయంతోత్సవాల సందర్భంగా స్థానిక వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ఊరేగింపుగా వాల్మీకి సర్కిల్ వెళ్లి అక్కడ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం బ్రహ్మసముద్రంమండలం పాలవెంకటాపురం గ్రామానికివెళ్లి అక్కడ నూతనంగా ఏర్పాటుచేసిన వాల్మీకిమహర్షివిగ్రహాన్ని అవిష్కరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ,మహిళా నాయకురాలు చందనా శివాజీ,రాష్ట్రకార్యదర్శి బోయతిప్పేస్వామి,మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మరుపురాని వ్యక్తి వాల్మీకి

తాడిమర్రి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

వాల్మీకి జయంతిని పురస్కరించుకుని తాడిమర్రిలో వాల్మీకులు ఆయన జయంతిని వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణంలో జరిగిన సమావేశంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగస్వామి, వాల్మీకి ఘనతను వివరించారు. మండల అధ్యక్షులు చింతకాలయ రెడ్డప్ప ఆధ్వర్యంలో వందలాది మంది వాల్మీకులు పాల్గొని బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరువపల్లి లక్ష్మీనారాయణ, చింతకాల కిష్టప్ప, అంకె నారాయణస్వామి, దాసరి హనుమంతు, వసూరప్ప, తలారి గోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. చిల్లకొండాయిపల్లి, పెన్నిదరి, తదితర గ్రామాల నుంచి వందలాది మంది వాల్మీకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో చెన్నేకొత్తపల్లి వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి చేసిన రచనలు సమాజానికి చాలా అవసరం అన్నారు. వాల్మీకి మహర్షి రామాయణం, ద్వారా శ్రీరాములు స్వామి, వారి చరిత్రను తెలియజేయడంతోపాటు పరిపూర్ణమైన మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన ఆదర్శాలను మార్గదర్శకాలుగా తీసుకుని నడుచుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ (కరెంటు) జెబి నరసింహులు, సుబ్బు, అరవింద్,రవి, పవన్, రాజేష్, నాగేంద్ర, అక్కులప్ప, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

కుందుర్పి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గంగమ్మగుడి వీధిలో వాల్మీకి జయంతి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కుందుర్పి మండలానికి సంబంధించిన వాల్మీకి నాయకులు ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు మారుతి ఈశ్వరి రామ్మూర్తి జిన్నా ఓబులేసు తెలుగుదేశం కుందుర్పి టౌన్ కన్వీనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. బోయలను ఎస్టీలో చేర్చాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వాల్మీకి జయంతి ఉత్సవాల్లో భాగంగా కుందుర్పిలో కూడా వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచు మారుతి ఈశ్వరి వాల్మీకి సీనియర్ నాయకుడు జిన్నా ఓబులేసు, వాల్మీకి సీనియర్ నాయకులు బిసి తిమ్మప్ప, తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ రంగనాథ్ తెలుగుదేశం కార్యకర్త బసప్ప ఈ కార్యక్రమంలో గంగయ్య, విజయ్, నాగలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

లేపాక్షి, అక్టోబర్ 17 ప్రభాతవార్త


వాల్మీకి విగ్రహం వద్ద నాయకులు

లేపాక్షిలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగలా గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా లేపాక్షి మండల కేంద్రంలోని కోనేరు సమీపంలో వున్న వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామాయణం సృష్టికర్త వాల్మీకి పుట్టుకతోనే బోయవాడైనప్పటికి అనంతర కాలంలో మహర్షి గా మారి భారతదేశానికి ఆదర్శ పురుషునిగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి అడుగుజాడల్లో నిలిచి సమాజానికి సేవలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, హనుమంతప్ప, మూర్తి, రాము, అనిల్, సూరి, భజరంగ్‌దళ్ మండల అధ్యక్షులు నవీన్‌కుమార్, టిడిపి నాయకులు ఎన్‌బికె మూర్తి, అనిల్‌కుమార్, యువమోర్చా అధ్యక్షులు రాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి


జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న వాల్మీకులు

హిందూపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

హిందూపురం పట్టణ వ్యాప్తంగా గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి వాల్మీకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామాయణం రచించి ప్రపంచానికి తెలియచేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అంటూ ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాల్మీకి మహర్షి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ రమేష్, వాల్మీకులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

హిందూపురం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త


భూమిపూజ చేస్తున్న దృశ్యం

హిందూపురం మండలంలోని కొటిపి గ్రామంలో గురువారం ఎంపిడిఒ సరస్వతి, టిడిపి నాయకులు అరుణాచలరెడ్డి, తదితరులు సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద విడుదలైన 90 లక్షల రూపాయలతో ఫేస్-2 కింద సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.

## వాల్మీకులకు బాలయ్య శుభాకాంక్షలు

హిందూపురం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వాల్మీకి సంఘం నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లింగప్పకు, తదితరులకు ఫోన్ ద్వారా వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియచేశారు. వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు లింగప్ప కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.15 లక్షలతో రహదారి నిర్మాణానికి భూమిపూజ

-ఎన్‌డిఎ ప్రభుత్వంలో గ్రామాభివృద్ధి సాధ్యం


భూమిపూజ చేస్తున్న నాయకులు

లేపాక్షి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చర్చి ప్రాంతంలో 15 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. సర్పంచు ఆదినారాయణతో పాటు మండల కన్వీనర్ జయప్ప, ఈ కార్యక్రమంలో పాల్గొని సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర వేల కోట్లతో గ్రామీణాభివృద్ధి ఈ ఏడాది డిసెంబర్‌లోపు పూర్తి చేసేందుకు కట్టుబడి వుందన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. అయితే ఎన్‌డిఎ ప్రభుత్వం నాలుగున్నర నెలలకు అభివృద్ధి పనులు ప్రారంభించడం హర్షదాయకమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు టిడిపి ప్రభుత్వాన్ని విమర్శించడం సబబుకాదన్నారు. అదేవిధంగా కంచిసముద్రం ఎస్‌సి కాలనీలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యప్రకాష్, డైరీ శ్రీరామప్ప, అంగడి అంజి, హోటల్ బసవరాజు, డిష్ మంజు, గోవిందు, బుల్లెట్ రవి, మూర్తి, మారేష్, నారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉరుసు ఉత్సవాలు


ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ పీర్ భక్తర్ వలి ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా బుధవారం రాత్రి దర్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ముక్తియర్, శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో స్వామివారి గంధోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ బాబయ్యస్వామి వంశస్తులు అబ్దుల్‌రెహమాన్ సమక్షంలో భక్తిశ్రద్ధలతో గంధాన్ని స్వామివారికి సమర్పించారు. కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కమిటీ అధ్యక్షులు తెలిపారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు షరీఫ్, వెంకటరమణప్ప, సమీవుల్లా, నరిసంహా, సందీప్, ఆదిరామారెడ్డి, కిష్టప్ప, బాబాజాన్, ఆహలేసున్నతుల్‌జమాత్, అధ్యక్షులు మహబూబ్‌దౌలత, పట్టణ ప్రముఖులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నిద్రగట్ట చెరువు మరువకు గండి

-ట్రాక్టర్ ద్వారా మన్నుతోలి అరికట్టిన సర్పంచు


ట్రాక్టర్ ద్వారా మట్టి తోలుతున్న దృశ్యం

అమరాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఇరిగేషన్ శాఖ కింద వునన నిద్రగట్ట పెద్దచెరువు మరువ వద్ద గండిపడింది. నీరు బుధవారం రాత్రి నుండి వృధాగా వెళుతున్న సమాచారం తెలుసుకు న్న స్థానిక సర్పంచు లోకేష్, రైతులు మరువవద్దకు వెళ్లి పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించినా కూడా స్పందించలేదని రైతులు పేర్కొన్నారు. స్థానిక సర్పంచు ట్రాక్టర్ ద్వారా మన్నుతోలించి అదేవిధంగా ఇసుక మూటలను వేసి మరువ వద్ద ఏర్పడిన గండిని పూడ్చి నీరు వృధా కాకుండా అరికట్టినట్లు రైతులు పేర్కొన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న జె.సి



వాల్మీకి విగ్రహం వద్ద జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

వాల్మీకి జయంతిని పుర్కరించుకుని పట్టణంలోని యల్లనూరురోడ్డు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహానికి జె.సి ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. సంస్కృత సాహిత్యంలో ఆదికవి, రామాయణ మహాకావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి శ్రీవాల్మీకి మహర్షి అని ఆయన కొనియాడారు. అనంతరం వాల్మీకి నాయకులు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త సూర్యముని, రామాంజి, బార్ బాబు, గరి, హనుమంతు, తదితర వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యల్లనూరురోడ్డు సర్కిల్‌లో వున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. సాంస్కృతి సాహిత్యంలో జ్ఞానకవి, రామాయణ మహా కావ్య రచయిత, ఆదికవి, శ్రీవాల్మీకి మహర్షి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంకాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, నియోజకవర్గం కన్వీనర్ రంగనాథ్, ఒబిసి మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ రామాంజినేయులు, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్‌యాదవ్, చెన్న రంగనాయకులు, శివసంజీవ, సంజీవరెడ్డి, శేషారెడ్డి, నారాయణస్వామి, వేణు, కృష్ణమోహన్, బాలకంబగిరి, మందాల శివ, నవీన్, విజయలక్ష్మి, లక్ష్మీ, రాజారెడ్డి, ఓబుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల విక్రయ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



టపాసుల విక్రయ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**యాడికి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో వ్యాపారులు టపాసులు విక్రయించేందుకు అనువైన స్థలాన్ని తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, అగ్నిమాపకదళ అధికారి మోహన్‌బాబు, సిఐ ఈరన్న, తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 30వతేదీన దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని టపాసులు విక్రయం కొరకు విక్రయదారులు అధికారులకు దరఖాస్తుల చేసుకున్నారు. ఇందులో భాగంగా ఆ స్థలాన్ని అధికారులు పరిశీలించారు.

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన బాణా నాగేశ్వర్‌రెడ్డి



వధూవరులతో బాణా నాగేశ్వర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

పట్టణంలోని పుట్లూరు రోడ్డుని ఎఎన్ఆర్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన టీచర్ శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు మనోజ్‌రెడ్డి, నాట్యరెడ్డిల వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నిఖా వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**



వరునితో రమేష్‌రెడ్డి

పట్టణంలోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఫంక్షన్ హాల్, పట్టణ సమీపం లోని ఎఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురు వారం జరిగిన నిఖా వేడుకలో రాష్ట్ర కార్య దర్శి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**యాడికి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బోయవీధిలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

## అంగరంగవైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠ

**యాడికి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**



వాల్మీకి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

మండలంలోని రాయలచెరువు గ్రామంలో జాతీయ రహదారి పోతులయ్యకట్ట ప్రాంగణంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారంనఅంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా వాల్మీకి విగ్రహాన్ని వాహనంలో వుంచి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం నుండి మేళతాళాలతో బస్టాండ్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, స్టేట్‌బ్యాంకు మీదుగా ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి పోతులయ్యకట్ట ప్రాంగణంలో అర్చకులు మంత్రోచ్చారణలతో వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం అర్చకులు కిట్టుస్వామి హోమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం సభ్యులు తలారి శివయ్య, బాలరాజు, నరసింహులు, విశ్వనాథ్, కృష్ణయ్య, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నాయకుడు నాగరాజు అన్నారు. మండలంలోని చుక్కలూరు గ్రామంలో గురువారం పల్లె పండుగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు లలితకుమారి అధ్యక్షత వహించగా టిడిపి నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పల్లె పండుగలో భాగంగా ఉపాధి నిధులు 40 లక్షలతో చేపట్టనున్న పనులకు అధికారులు, గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. మంజూరైన నిధులతో చుక్కలూరు, వరదాయపల్లి గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవికుమార్‌రెడ్డి, జిసి నూర్‌బాషా, వరదాయపల్లి గ్రామ ఇన్‌చార్జ్ నాయుడు, వార్డు మెంబర్ శివశంకర్, టిడిపి కార్యకర్తలు ఆది, శంకర్, ఆదినారాయణ, నాగార్జున, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసత్యమ్మదేవతకు పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీసత్యమ్మదేవతకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు ఉత్తప్ప, గ్రామస్తులు, వివిధ గ్రామాల భక్తులు శ్రీసత్యమ్మదేవతకు బొబ్బరికాయలు సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశశాంక్, మాలతి, భారతి, తన్విక, వెంకటమ్మ, భక్తులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని కొట్టువారిపల్లి పంచాయతీ కంచరగాళ్లపల్లి గ్రామంలో శ్రీవాల్మీకి జయంతి వేడుకులను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.ఉత్తప్ప, కె.వెంకటస్వామి, కె.ఆది, కె.నాగరాజు, ఇ.సోము, ఇ.రామాంజులు, జి.రమేష్, సురేష్, సుబ్బన్న, నాగేంద్ర, వెంకటరమణ, అంజి, శివన్న, శ్రీరాములు, వెంకటనర్సు, అశోక్, లక్ష్మీనరసమ్మ, శంకర; రమేష్‌బాబు, గౌతమ్, శివన్న, శ్రీరాములు, నరసింహులు, వెంకటరమణ, రామాంజి, రామస్వామి, ఆదినారాయణ, గ్రామస్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయం



భూమిపూజ చేస్తున్న ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా, ప్రజా ప్రతినిధులు, ప్రజలు

**నల్లచెరువు, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల పరిధిలోని కదిరి పూలకుంట గ్రామ పంచాయితీలోని వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చొరవతో పల్లె పండుగ కార్యక్రమాలను ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా, గ్రామ సర్పంచ్ యూసుఫ్ ఈ కార్యక్రమానికి భూమిపూజ చేసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కె.పూలకుంట గ్రామం సమీదు దగ్గర నుండి ఆదెప్పా ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణంకు భూమిపూజ చేశారు. ఈ పనులు ఉపాధి హామీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం నిధులు మరియు అంచనా మొత్తం రూ.10లక్షల పనులు ప్రారంభం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాస్కర్‌రెడ్డి, ఏఓ రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శి నరసింహులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఈసీ బాలునాయక్, టిఏ అనుసూయమ్మ, ఎఫ్ఎలు తాజుద్దీన్, గంగప్ప మరియు సచివాలయం సిబ్బంది, హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి యు.గంగాధర్, విజయ్‌కుమార్, మహమ్మద్, అంజి, గంగులప్ప, నాగభూషణ, ఆదెప్ప, అమర్‌నాథ్, నాగబయప్ప, రామాంజులు, మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు భరత్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

**కదిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**




కూలిన ఇంటిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్

గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మున్సిపాలిటీలో ఇండ్లు నేలమట్టమయ్యాయి. గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ రాజీవ్ గాంధీ కాలనీలోని బిసి హాస్టల్ సమీపంలో వర్షానికి చెట్టుపడి పెంకుటిల్లు నేలమట్టమైంది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఇంటిని పరిశీలించారు. కూలిపోయిన పెంకుటిల్లు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ పరంగా బాధితులకు న్యాయం చేస్తా మన్నారు. కమిషనర్‌తోపాటు సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## రహదారిపై నీరు తొలగింపు

**నంబులపూలకుంట, అక్టోబర్ 17 ప్రభాతవార్త**



రహదారిపై నిలిచిన నీటిని తొలగిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట మండల కేంద్రంలో వర్షాలకు కదిరి- రాయచోటి రహదారిపై స్థానిక తహశీల్దారు కార్యాల యం వద్ద వర్షపు నీరు నిలవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులను గమనించిన నంబుల పూలకుంట గ్రామ సర్పంచు అంజి నమ్మ భర్త శ్రీరాములు తన సొంత నిధులతో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు వెళ్లేందుకు జేసిబి చెత్తను తొలగించారు. దీంతో వాహనదారులు ప్రజలు సర్పంచులు, ఆమె భర్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు



వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గాండ్లపెంట, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

గాండ్లపెంట మండల కేంద్రంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదికవి, రామాయణ సృష్టికర్త, శ్రీశ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దొనికొండ ఆనంద్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ధోన్నికొండ ఆనంద్ మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి యొక్క జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని ఆయన రచించినటువంటి గ్రంథం రామాయణం అందరూ చదువుకొని ఆచరణలో పెట్టుకుంటే కుటుంబ వ్యవస్థ ఎంతో బలపడుతుందని తెలియజేశారు. అలాగే అందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం వాల్మీకి బోయలకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వాల్మీకి బోయలకు న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశ్శారు. ఈ కార్యక్రమంలో గాండ్లపెంట వాల్మీకి కుల బంధువులు వాల్మీకి శివ, నరసింహులు, అంజి, ఉత్తప్ప, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతి వేడుకలు




విద్యార్థులతో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్

**కదిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత ఆధ్వర్యంలో వాల్మీకిమహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రన్సిపాల్ మాట్లాడుతూ.. రామాయణం, శ్రీరాములవారి చరిత్రను తెలియజేయడంతోపాటు పరిపూర్ణమైన మానవ జీవితానికి నిదర్శనమన్నారు. ఆయన ఆదర్శాలను మార్గ దర్శకంగా చేసుకుని జీవిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకీ జయంతి వేడుకలు



వాల్మీకీ చిత్రపఠం వద్ద నివాళులర్పిస్తున్న వాల్మీకులు

**తలుపుల,అక్టోబర్17,ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయం ఎదురుగా వాల్మీకులు వాల్మీకీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా వాల్మీకీ చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకీ గొప్ప కవి,రామాయణాన్ని రచించిన గొప్ప మహర్షి.వాల్మీకులకు ఆరాధ్యదైవమైన కవి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాల్మీకీ సేవాసంఘ గౌరవ అధ్యక్షులు చిన్న నరసింహులు, పార్థసారథి,రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**కదిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంపై విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024 బడ్జెట్‌లో ప్రకటించిన ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే అన్నారు. దేశ వ్యాప్తంగా యువతకు ఉపాధిఅవకాశాలను ప్రోత్సహించేందుకు మోడీ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు నైపుణ్య పరమైన శిక్షణతో కూడిన విద్యను అందించాలన్న సంకల్పంతోనే నిర్మలాసీతారామన్ తన బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించారన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- మండలంలో రూ 3 కోట్ల పనులకు భూమిపూజ**

**- మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి**



సీసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న మాజీ మంత్రి

**నల్లమాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల ప్రగతికోసం కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే గ్రామాల్లో మౌళిక సదుపాయాలు పెద్ద ఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం ఈ నెల 14 నుంచి 20 వరకూ నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు నల్లమాడ మండలంలో అన్ని గ్రామాలకు మంజూరైన రూ 3 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు గురువారం నల్లమాడలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా రూ 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం బాటల వేసిందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం అని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల గ్రామాలకు రూ 4500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని 6 మండలాలకు దాదాపు రూ 20 కోట్లకు పైగా నిధులతో అన్ని గ్రామాల్లో సీసి రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని జగన్ పాలనలో పంచాయితీలకు పూర్తిగా నిర్వీర్యం చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు పోతోందన్నారు. వారిద్దరి చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధికి బీజం పడిందన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో ఎక్కడా నయాపైసా అభివృద్ధి పనులు జరగలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటోందని అందుకు తగిన సహకారం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, ఇన్‌చార్జ్ ఎంపీడిఓ రాబర్ట్ విల్సన్, సర్పంచ్ రమావత్ భారతీబాయి, మండల కన్వీనర్ మైలే శివశంకర, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, సలాంఖాన్, చిట్టిబాల రాజారెడ్డి, రాయుడు, శివారెడ్డి, కేశవరెడ్డి, మైలే రామచంద్ర, మైలే శంకర, బాబావలి, మణిమాల, బజంత్రీ మహేశ్, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌరాపురం గ్రామంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులు, వాల్మీకులు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద రామభజనలు, కీర్తనలు ఆలపించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేపట్టారు.

## బెల్టు షాపులకు అనుమతులు లేవు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎస్సై

గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఎస్సై మల్లికార్జునరెడ్డి స్పష్టం చేశారు. ల్యాటరీలో మద్యం షాపులు దక్కించుకున్నవారు బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలకు ఎస్సై స్పందించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లోవిలేకరుల సమావేశం నిర్వహించారు. బెల్టు షాపుల నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా మద్యం అమ్ముతున్నట్లు తమకు తెలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## గ్రామసభలో రైతులకు రీసర్వేతో పరిష్కారం

**నల్లచెరువు, అక్టోబర్ 17 ప్రభాతవార్త**



తహసీల్దార్ రవికుమార్

నల్లచెరువు మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల రైతులకు తహసీల్దార్ రవికుమార్ గురు వారం పత్రిక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో ఉన్న భూ సమస్యలపై జాయింట్‌గా గల రైతులకు సమస్యలను పరిష్కారం కొరకు 18వ తేదీన యస్.మొలకలపల్లి, 21వ తేదీన ముద్దిమడుగు, 22వ తేదీన పంతుల చెరువు, 23న తవలం మర్రి, 24వ తేదీన ఉబిచెర్ల గ్రామాలల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, కావున సదరు రైతులు, అందరూ గ్రామ సభలలో వారి భూ సమస్యలు పరిష్కారం చేసుకోగలరని ఆయన తెలిపారు.

## సాయినాథుని ఆలయంలో సత్యనారాయణ స్వామివ్రతం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సంజీవ నగర్ 5వ రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని అర్చకులు మారుతిస్వామి ఘనంగా నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT HYDERABAD**
**I.A. No. 1931 of 2024**
**IN**
**O.A. No. 23 of 2023**

Between:
**Union Bank of India** (Erstwhile Corporation Bank) Beluguppa Branch, Beluguppa, Ananthapur District -515741
**...Petitioner/Applicant**
And
**Mr. P. Gopal Reddy and 4 others**
**...Respondents/Defendants No.1 to 5**
To,
**1. Ms. Tammineni Sreedevi,** W/o. Kondaiah, Age Major, R/o. H.No.2-94, Thaggaparthy Village, Belugappa Mandal, Ananthapur District -515741
**...Respondent No. 8 / Proposed Defendant No. 8**

Take notice that Union Bank of India, Belugappa Branch instituted the above O.A. against Defendant No.1 to 5 for Recovery of **Rs.63,37,320.31 ps/-**. We came to know that Mr. T. Ramachandraiah died on 22-08-2023 leaving behind you No.1 to 3 herein above as his Legal Heirs. The Petitioner Bank filed the **I.A.No.1931 of 2024** to bring on record No.1 to 3 of you as the Legal Heirs of deceased T. Ramachandraiah as Defendant No.6 to 8 in the above O.A.
The Hon'ble Tribunal ordered notice to you and I was permitted to take personal notice take you. Hence this notice. The Hon'ble Tribunal vide orders dated 15-10-2024 directed you to appear before Hon'ble Debts Recovery Tribunal-II, situated at Triveni Complex, 1st Floor, Abids, Hyderabad - 500001 in person or by pleader duly instructed and able to answer all material questions on **28-11-2024 at 10.30 AM.** Take notice that in default of your appearance the O.A. will be heard and decided in your absence.

By orders of the Hon'ble Tribunal
**M/s. DYUMANI & Co., Advocate & Solicitors,**
3-5-873/A-407, Mathrusri Apts., Hyderguda, Hyderabad-500029.
**Phone: 23234894, Cell: 9393009284**
**Counsel for the Petitioner / Applicant**

# వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

## - వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న అదృష్టం.. ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి భగవానుడి జయంతి వేడుకల్లో ఇంత మంది వాల్మీకి సోదర సోదరీమణులు మధ్య పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. వాల్మీకి సోదరులతో కలసి వాల్మీకి కూడలిని మరింత అభివృద్ధి చేసి చక్కని ఆహ్లాదకరమైన సర్కిల్‌గా తీర్చి దిద్దుతామని, అలాగే వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం వాల్మీకి సర్కిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మహర్షి వాల్మీకి విగ్రహ్యానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి సీనియర్ నాయకులకు ఎమ్మె ల్యే చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు.

**ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదికలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు :** రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని నిర్వహిస్తుండటంతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కార్యాలయం ప్రజావేదికలో టిడిపి సీనియర్ నాయకులు, వాల్మీకి సోదరులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.



వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యాలు

# హజ్ యాత్రికులు విజయవాడ నుంచి వెళ్లేలా కొనసాగించండి

## -వైసీపీ పాలనలోనే మైనార్టీల సంక్షేమం - మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం సిటీ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలోని మైనార్టీలు హజ్ యాత్రకు విజయవాడ నుంచి వెళ్లేలా ఎంబార్‌కేషన్ పాయింట్ కొనసాగించాలని నగర మేయర్ వసీం సూచించారు. నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో గురువారం మేయర్ వసీం మైనార్టీ విభాగం వైసీపీ జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహుంచారు. ఈ సందర్భంగా మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. గతంలో హజ్ యాత్రకు వ ఎళ్లే మైనార్టీలు బెంగుళూరు హైదరాబాద్ నుంచి వెళ్ళాల్సి ఉండేదని, తద్వారా వయస్సు పై బడిన వారు ప్రయాణం చేసేందుకు ఇబ్బందులు పడేవారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి మైనార్టీలు సమస్యను తీసుకెళ్లగా విజయవాడలో ఎంబార్‌కేషన్ పాయింట్ ఏర్పాటు చేసి రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లే సౌలభ్యం కల్పించారన్నారు. హైదరాబాద్,బెంగుళూరుతో పోల్చుకుంటే రూ.83వేలు అదనపు భారం పడుతుండటంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 17071 మంది హజ్ యాత్రికులకు రూ.83వేలు చెల్లించి వారి ఆర్థిక భారాన్ని లేకుండా చేశారన్నారు. అదే విధంగా 2022-23లో 2873 మంది రూ.19.52 కోట్లు అందించారన్నారు. 2024లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రత్యేకంగా ప్రవేశ పెట్టి రూ.14.4 కోట్లు హజ్ యాత్రకు నిధులు విడుదల చేయగా 1797 మందికి రూ.9.40కోట్లు అందాల్సి ఉన్న ప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయడం లేదన్నారు. అదే విధంగా ఈ ఏడాది 101 మంది మాత్రమే రా ష్ట్రం నుంచి హజ్ యాత్రకు విజ యవాడ నుంచి వెళ్లేందుకు నమో దు చేయించుకున్నారని, అదనపు ఆర్థిక భారం రాష్ట్రం అందిస్తుందన్న భరోసా లేకపోవడం వల్లే ముం దుకు రావడం లేదన్నారు. రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి స్పందించి హజ్ యాత్రికు లకు రావాల్సి న బకాయిలను చెల్లించడంతోపాటు విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్ కొనసాగించేలా చొరవ చూపాలన్నారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ.. కూటమి నేతలు ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వైఎస్.కుటుంబం మైనార్టీలకు అండగానిలిచిన తీరును మైనార్టీలు ఇప్పటికీ మరువలేదన్నారు. వైసీపీ పాలనలోనే మైనార్టీలకు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా గుర్తింపు లభించిందన్నారు. సమావేశంలో కార్పోరేటర్లు ఇషా క్, రహంతుల్లా, నాయకులు హుస్సేన్‌పీరా తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మేయర్ మహ్మద్ వసీం

# మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం

## - వాల్మీకి జయంతోత్సవంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిను పురస్కరించుకొని గురువారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆలయంలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాటాడుతూ పామరుడిగా ఉన్నటువంటి ఒక వ్యక్తి సన్మార్గంలో నడిచి భగవంతుని కృప పొంది సాక్షాత్తు రామాయణ మహా కావ్యాన్ని రచించగలి గేంత ఉన్నత స్థితిని ఎదగడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వాల్మీకులు, బోయలు తమ ఆరాధ్యదైవంగా కొలుచుకునే మహర్షి వాల్మీకి జయంతిను ఘనం గా నిర్వహించు కొంటున్నా రన్నా రు. ప్రతి ఒక్కరూ మహర్షి వాల్మీకి ను స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గం లో నడిచి ఉన్నత స్థితికు ఎద గాల ని ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంచర్ల ఇందిరమ్మ, మాజీ ఎం పీపీ రామ చంద్ర, వైఎస్సా ర్‌సీ పీ నాయకులు లాలెప్ప, రామాంజి నేయులు, వాల్మీకి యువజన నాయకులు చుక్కా రాజు, బోయ రాం బాబు తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

# సజ్జల రామకృష్ణారెడ్డిను వేధిస్తున్న కూటమి ప్రభుత్వం

## - లుక్ అవుట్ నోటీలు జారీ చేయడం హేయమైన చర్య - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు, సీనియర్ జర్నలిస్టు సజ్జల రామకృష్ణారెడ్డిను కూటమి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డికు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడం, మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు జారీ చేయడం హేయమైన చర్యని ఆయన తీవ్రంగా ఖండించారు. సజ్జల రామకృష్ణారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని, జర్నలిస్టుగా, జర్నలిస్టు సంఘం నాయకుడిగా అందరి ఆధరాభిమానులు చురగొన్నారన్నారు. సాక్షి పత్రిక నిర్వాహకుడిగా, ఎడిటర్‌గా పనిచేసి సమర్థ వంతుడని పేరు తెచ్చుకున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నో విలువైన సలహాలు ఇచ్చారన్నారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన అన్ని కార్యక్ర మాలను విజయవంతం చేయడంలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా, రీజినల్ కోఆర్డినేటర్‌గా సమర్థవంతంగా సేవలందించా రన్నారు. రాజకీయాల్లో హుందా గా, అంకితభావంతో పనిచేశారని రా ష్ట్ర ప్రభుత్వ పరిపాలన, ఆర్థిక పరిమితులు, స్థితిగతులు గెర్తెరిగి అత్యంత బాధ్యతాయుతంగా పనిచేశారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన అనుచరులు సజ్జల రామకృష్ణారెడ్డిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతిపక్షం పట్ల రాబంధు రాజకీయాలు చేయడం అధికార పార్టీను ప్రజల్లో అప్రతిష్టపాలు చేస్తుందన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రజా గ్రహానికి గురికాక తప్పదని హితవు పలి కారు. హైకోర్టు ఆదేశాలను కూడా గౌరవించకుండా ప్రభుత్వంలో ఉన్నవారి మెప్పు పొందేందుకు ప్రతిపక్షానికి చెందిన సీనియర్ నాయకులపట్ల పోలీ సులు అమర్యాదగా ప్రవర్తించడం తగదని అధికారులు దీర్ఘకాలం పనిచే యా ల్సి ఉంటుందని గుర్తు పెట్టుకోవాలని వై.విశ్వేశ్వరరెడ్డి హితవు పలికారు.



ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి

# కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఎమ్మెల్యే క ందికుంట వెంకట ప్రసాద్ కోరారు. గురువారం ఢిల్లీ కేంద్ర మంత్రి వర్గ కార్యాలయంలో సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి తిరుమల వెంకటేశ్వ రస్వామి ప్రసాదాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా పుణ్యక్షేత్రమైన నరసింహ స్వామి దేవస్తానానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందేలా పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సానుకూ లంగా స్పందించి నిధులు కేటాయింపుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట



కేంద్ర మంత్రికి తిరుమల ప్రసాదాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# తాగునీటి సమస్య పరిష్కారం కోసం సిపిఎం బస్సు యాత్ర

## - సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

శింగనమల, అక్టోబర్ 17 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా సాగునీటి సమస్య పరిష్కారం కోసం ఈ నెల 15 నుంచి 21వ తేది వరకు సిపిఎం బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం శింగనమల నియోజకవర్గంలో ఆయన మాట్లాడుతూ.. ఎగువనున్న తుంగభద్ర డ్యాం, దిగువున్న శ్రీశైలం డ్యాం పూర్తిగా నీటితో నిండినా జిల్లాకు రావాల్సి నీటిని తెచ్చుకోలేని స్థితిలో ఉన్నామన్నారు. హెచ్ఎల్‌సి ఆధునీకరణ పనులను చేపట్టి 14 సంవత్సరాలైనా ఇంత వరకు పనులు పూర్తి కాలేదని విమర్శించారు. పిఎబిఆర్ కుడికాలువ కింద ఉన్న 49 చెరువులకునీరు అందించాలని, శింగనమల మండలంలోని అన్ని చెరువులకు నీటితో నింపి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేలు నష్ట పరిహారం అందించాలన్నారు. మండల కేంద్రంలో 3 గంటలకు సాగునీటి సాధనకు బస్సు యాత్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ యాత్రకు ప్రజలు మద్దతు తెలపాలన్నారు. అనంతరం ఈ నెల 21న కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాకు ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజ యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్ర కమంలో సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్, కృష్ణ మూర్తి, చంద్ర శేఖర్‌రెడ్డి, కొండారె డ్డి, జయరాము డు, శ్రీనివాసులు, సుం కన్న, ఆంజినే యులు, జన, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు

## - ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 17 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని పవర్ ఆఫీస్ దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి సవిత, ఎంపి అంబికా లక్ష్మినారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ. అనంతరం బల్లా కన్వెషన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి సోదరీ సోదరులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని వారు ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సన్మానిస్తున్న దృశ్యం

# బావితరాలకు వాల్మీకి మహర్షి జీవితం మార్గదర్శకం - నగరమేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి నేటి తరానికే కాక బావితరాలకు వాల్మీకి మహర్షి జీవితం మార్గదర్శకమని నగరమేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను పురస్కరించుకుని నగరంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి గురువారం మేయర్ మహమ్మద్‌వసీం, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటి మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందన్నారు. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి ఆదికవి వాల్మీకి మహర్షి అని పురాణ భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని రచించిన ఘనత పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిన్నా, కుళ్లాయిస్వామి, రవి, కాకర్ల శీనా, తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

# నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

( **మొదటి పేజీ తరువాయి** ) అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి శతజయంతోత్సవాల సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకర్గ వ్యాప్తంగా గ్రామ,గ్రామాన వాల్మీకి మహర్షి విగ్రహాలకు వాల్మీకులు పూలమాలలు వేసి,ఘనంగా పూజలు నిర్వహించి వాల్మీకులు ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం, యాటకల్లు, అడవిగొల్లపల్లి, గోళ్ల, చాపిరి, గరుడాపురం తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతోత్సవాల్లో అయా గ్రామాల వాల్మీకులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని అదేశించిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు టిడిపి ప్రజావేదికలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,వాల్మీకి సంఘ నాయకులతో కలసి వాల్మీకి చిత్రపటా నికి పూజలు నిర్వహించారు.అనంతరం వాల్మీకి సర్కిల్‌లోని వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పిం చారు.అనంతరం అనంత పురం నగరంలో ప్రభుత్వం నిర్వహించిన వాల్మీకి జయంతోత్సవాలలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడు తూ తాను ప్రాతినిద్యం వహిస్తున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలోని వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని, అంతేకాకుండా ప్రజల్లో వాల్మీకి మహర్షి పట్ల భక్తిభా వం వచ్చేలా వాల్మీకి సర్కిల్ ను అధ్యాతి ్మకంగా తీర్చిదిద్దు తామన్నారు. వాల్మీకి జయం తోత్సవాలకు విశేషంగా తరలి వచ్చిన వాల్మీకుల సం ఘ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యక్రమాల్లో తాను పాల్గొన డాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన న్యాయ వాది దేవేంద్రను ఘనంగా సన్మాచించారు. ఈ కార్యక్రమాల్లో కళ్యాణ దుర్గం మున్సిపల్ మాజీ చైర్మన్లు వై.పి రమేష్, బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు,వాల్మీకి సంఘ నాయకులు పాల్గొన్నారు.



వాల్మీకి మహిళలతో ఎమ్మెల్యే సురేంద్రబాబు

# వాల్మీకుల డిమాండ్‌ను పార్లమెంట్‌లో వినిపించాలి

( **మొదటి పేజీ తరువాయి** ) ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎంపిలు, ఎ మ్మెల్యేలు, అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. గతంలో తాను, కాల్వ శ్రీనివాసులు మం త్రులుగా ఉన్నప్పుడు జిల్లాలోని మెజార్టీ జనాభా ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు.

ఆయన కూడా ఆరోజు సానుకూ లంగా స్పందించి, అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. కానీ ఈ అంశాన్ని పార్లమెంట్‌కు తీసుకెళ్లి.. వాల్మీకుల ఆకాంక్ష నెరవేరే సమయానికి ప్రభుత్వం మారిందన్నారు. గత ప్రభుత్వంలో ఈ అంశంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడేలదన్నారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కులాల్లో బోయలు ఉన్నారన్నారు. వారి కోసం ఉమ్మడి జిల్లా ఎంపిలు పార్థసారధి, అంబికా లక్ష్మినారాయణ చొరవ తీసుకుని పార్లమెంట్‌లో ప్రస్తావించాలన్నారు.ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై పార్లమెంట్‌లో వాల్మీకుల గళాన్ని వినిపించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి నుంచి వాల్మీ కులపై ఎంత ప్రేమ చూపుతున్నారని, అందుకే రాష్ట్రస్థాయి కార్యక్రమంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నా రన్నారు. అనంతపురం జిల్లాలో ఈ పండుగను జరుపుకునే అవకాశాన్ని కల్పించేందుకు ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతను సన్మానిస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన నాయకులు, వాల్మీకి సోదరులు

# తరుణ్, శ్రీయా శరణ్ సందడి చేసిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్-2024 పార్ట్-2

## - శనివారం సాయంత్రం 6గంటలకు మీ జీ తెలుగులో..

అనంతపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానల్ జీ తెలుగు, నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికిగానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డులను ఘనంగా నిర్వహించారు. టాలివుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మ ఒదటి భాగం ఇప్పటికే ప్రసారంకాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించే ప్రదర్శనలు హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డులు పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారంకానుంది. తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న జీ తెలుగు కుటుంబం అవార్డులు పార్ట్-2 మరోసారి వారిని అలరించేందుకు సిద్ధమైంది. ఎనర్జీ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రీయశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగింది. మీ ప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్టాత్మక జీ కుటుంబం అవార్డులు 2024 అందుకున్న క్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకండి..





జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ -2023 పార్ట్-2 ఇమేజ్

# ఉపాధ్యాయ శిక్షణ తరగతులు కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించండి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా 1, 2 తరగతులు బోధించు ఉపాధ్యాయులకు ఇచ్చే ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని స్కూల్‌కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రమణారెడ్డి, రామాంజినేయులు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1, 2 తరగతులు బోధించు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలు పెంపొందించే ఆలోచనతో జ్ఞాన ప్రకాష్ 60 రోజుల సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా మొదటి విడత ఎఫ్ఎల్ఎణ్ శిక్షణా తరగతులను అక్టోబర్ 21 నుంచి 26 వరకు అనంతపురం, కర్నూలు జిల్లాల ఉపాధ్యాయులకు విద్యా భారతి డి.ఎడ్ కాలేజ్, బుక్కరాయసముద్రంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు బోధనకు దూరమయ్యే పరిస్థితి ఉన్నది. బోధనేతర కార్యక్రమాలు ఇప్పటికే ఎక్కువగా ఉన్న పరిస్థితిలో ఈ శిక్షణ కార్యక్రమం వలన మరిన్న రోజులు బోధనకు దూరమయ్యే పరిస్థితి ఉన్నదని తెలిపారు. రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ నిర్వహణ వలన ఉపాధ్యాయులు బోధనకు దూరమవ్వడమే కాక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. కావున స్కూల్ కాంప్లెక్ స్ స్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.



రమణరెడ్డి, రామాంజినేయులు

# గ్రామాల అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చి దిద్దటమే ప్రభుత్వ లక్ష్యం

## - ఖాదరపేట పల్లె పండుగలో ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గ్రామాలను అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చి దిద్దటమే ప్రభుత్వ లక్ష్యం అని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని ఖాదర్‌పేటలో జరిగిన గ్రామసభలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూనే రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంపిడిఓ తేజోష్ణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం పల్లె పండుగ పేరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. టిడిపి సమన్వయ కర్త ఆర్.ఆర్.రమేష్ మాట్లాడుతూ.. అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజల సంక్షే మం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందని తెలియ జేస్తూ.. పల్లె పండుగతో గ్రామా ల అభివృద్ధికి మహర్దశ కలుగు తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఈఓఆర్డి కృష్ణకుమార్, ఐసిడిఎస్ సూపర్‌వై జర్ లక్ష్మి నారాయణమ్మ, ఏపిఓఓ మల్లేశ్వరి, టిడిపి నాయకులు మహేష్, సచివాల య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ